సాక్షి 24|7

ప్రకాశం

సోమవారం 21-8-2017

చినుకు విలువ డాలర్ !
- వివరాలు 6లో ▶

గొడ్డుకారం పెడుతున్నారు
- వివరాలు 6లో ▶

లారీని ఢీకొన్న తుఫాన్ వాహనం
- వివరాలు 7లో ▶

ఏకో దంతుడు

మట్టి ముద్దకు రూపమిచ్చి..ఆకులతో అర్చించి
అటుకులు, కొబ్బరి పలుకులు..చేతి నిండుగ ఉండ్రాళ్లు పెట్టి
గుంజిళ్లతో వేడుకుంటే..కోర్కెలు తీర్చే కొండంత దేవుడు
ఊరూ వాడను ఏకం చేసి..చిన్నా పెద్దను ఒక్క చోటకు చేర్చి
విడిపోక ఐక్యంగా ఉంటేనే సంబరమని చాటిన వేలుపు


ఆ బొజ్జ గణపయ్య పండగకు మండపాలు ముస్తాబవుతున్నాయి. ప్రకృతి దేవుడైన వినాయకున్ని.. విషపూరితమైన రసాయనాలతో కాకుండా సహజ సిద్ధమైన రంగులు, బంకమన్నుతో తయారు చేసే పనిలో నిమగ్నమయ్యారు కొందరు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ బొమ్మల వాడకాన్ని తగ్గించేందుకు దేవుని మట్టి ప్రతిమల్ని ఉచితంగా ఇచ్చేందుకు సంకల్పించిన ప్రకృతి ప్రేమికులూ అందుకు తగిన ఏర్పాట్లు చేసుకుంటున్నారు. జిల్లాలో ఏటా వేలాది మట్టి విగ్రహాలను ఉచితంగా ఇస్తూ ఎంతో మంది తమ పర్యావరణ స్పృహను చాటుకుంటున్నారు. కళ్లు చెదిరే రసాయనాలు నిండిన రంగులతో, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను నిమజ్జనం చేయడం వల్ల ఆ నీరు కాలుష్య కాసారమవుతుంది. దాన్ని నివారించేందుకు మట్టి బొమ్మలే వాడి ఏక దంతుడిని..ఏకో గణపతిగా పూజిద్దామని అంటున్నారు.



- వివరాలు సెంటర్‌స్ప్రెడ్‌లో

డెంగీ టెర్రర్

- ఈ ఏడాది డబుల్ సెంచరీకి చేరుకోనున్న డెంగీ కేసులు
- దర్శి మండలంలో అత్యధికంగా జ్వర పీడితులు
- జ్వరాల తీవ్రతతో ప్రజల్లో ఆందోళన
- వ్యాధి నిర్ధారణలో తీవ్ర జాప్యం
- డెంగీ పేరుతో రోగుల్ని దోచుకుంటున్న ప్రైవేటు ఆస్పత్రులు



డెంగీ కేసులు 2013లో	- 15
2014లో	- 0
2015లో	- 74
2016లో	- 194
గడచిన ఏడు నెలల్లో	- 152

చీమకుర్తి రూరల్: గ్రామాల్లో డెంగీ జ్వరాలు భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఈ ఏడాది డెంగీ జ్వరాలు డబుల్ సెంచరీని దాటే అవకాశాలున్నాయి. 2017 జనవరి నుంచి జూలై నెలాఖరు వరకు కేవలం 7 నెలల కాలంలోనే జిల్లాలో నమోదైన డెంగీ కేసులు 152కు చేరుకున్నాయి. అదే గత ఏడాది 2016లో ఏకంగా

- మిగతా 2లో ▶



'ఉపాధి'పై ఆరా

- ఉపాధి హామీ పథకం నిధుల వ్యయంపై కేంద్రం విచారణ
- నెలల తరబడి కూలీలకు నిలిచిన చెల్లింపులు
- నిధుల వ్యయంలో అవకతవకలే కారణం
- నేడు జిల్లాకు కేంద్ర బృందం రాక

2లో ▶

An ISO 9001 - 2000 Certified®

పాజిటివ్ హోమియోపతి



100%

నేచురల్ హోమియోపతి

ASK YOUR DOCTOR

ఎలాంటి అనారోగ్య సమస్యకైన "మా డాక్టర్ తో నేరుగా మాట్లాడండి"

92461 84828

క్లినిక్ టైమింగ్స్ 10:30 AM TO 8:00 PM వారంలో 7 రోజులు

ఉచిత కన్సల్టేషన్ కొరకు : 92461 84818

www.positivehomeopathy.com | Follow us on :

నెల్లూరు • విజయవాడ • రాజమండ్రి • వైజాగ్ • తిరుపతి • కర్నూలు • గుంటూరు | కర్ణాటక

డెంగీ టెర్రర్!

మొదటి పేజీ తరువాయి

194 డెంగీ కేసులు నమోదయ్యాయి. జిల్లా మలేరియా కార్యాలయ గణాంకాల మేరకు.. 2013లో కేవలం 15 కేసులు మాత్రమే జిల్లా మొత్తం మీద నమోదు కాగా ఆ మరుసటి సంవత్సరం ఒక్క కేసు కూడా నమోదు కాలేదు. అలాంటిది 2015లో 74 కేసుల నుంచి గత ఏడాది 194 కేసులు నమోదయ్యాయి.

డెంగీ నమోదులో దర్శి మండలం ఫస్ట్:

స్వాక్షాత్తు జిల్లా మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న దర్శి మండలం డెంగీ కేసుల నమోదులో మొదటి స్థానంలో నిలిచింది. ఈ ఏడాది నమోదైన 152 కేసుల్లో దర్శి మండలంలో అత్యధికంగా 16 మందికి డెంగీ సోకింది. తర్వాత స్థానం మార్కాపురంలో 10 కేసులు, యర్రగొండపాలెంలో 8, కొండపి, ఒంగోలులో తలో 7, తర్లుపాడులో 6, దొనకొండలో 5, తాళ్లూరులో 5, చీమకుర్తిలో 7 కేసులు మిగిలిన మండలాల్లో 80 కేసుల వరకు నమోదయ్యాయి. నెలన్నర క్రితం సంతనూతలపాడు మండలంలోని చిలకపాడు, మద్దులూరులో ఏకంగా 8 మందికి డెంగీ జ్వరాలు వచ్చి ఆస్పత్రి పాలైన సంగతి తెలిసిందే. అదే విధంగా రెండు వారాల క్రితం చీమకుర్తి మండలం పాటిమీదపాలెంలో ఆరుగురికి డెంగీ జ్వరాలు వచ్చి ఒంగోలు రిమ్స్‌లో, ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందిన సంగతి తెలిసిందే. తాజాగా ఇప్పుడు రెండు, మూడు రోజుల నుంచి దేవరపాలెంలో విషజ్వరాలు వచ్చి ఇంటికి ఇద్దరు ముగ్గురు లెక్కన మంచాన పడ్డారు. వారిలో ఒకరిద్దరికి డెంగీ లక్షణాలు ఉన్నాయనే అనుమానంతో ఒంగోలులోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స కోసం తీసుకెళ్లారు. సంతనూతలపాడు నియోజకవర్గంలో పాటిమీదపాలెం, దేవరపాలెం, చిలకపాడు, మద్దులూరు గ్రామాల్లోనే డెంగీ జ్వరాలు విజృంభిస్తున్నాయి.

డెంగీ దోమ మంచినీళ్లలోనే పెరుగుతుందని ఇప్పటికే వైద్యశాఖ సిబ్బంది గ్రామాల్లో పర్యటించి స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. కానీ ఇళ్ల వద్ద నిరుపయోగంగా ఉన్న తొట్లు, డబ్బాలు, టైర్లు, పాడుబడిన బావులు, రామతీర్థంలోని నిరుపయోగంగా ఉన్న గ్రానైట్ గుంతల్లో నిల్వ ఉన్న నీటిలో డెంగీ దోమలు పెరగటానికి అనుకూలంగా ఉండటంతో జ్వరాలు విస్తరించటానికి మార్గం సులువైంది.

డెంగీ నిర్ధారణ రిమ్స్‌లోనే:

డెంగీ జ్వరాన్ని నిర్ధారించే ఎలీసా టెస్ట్ జిల్లాలోని రిమ్స్‌లో మాత్రమే ఉంది. ఎలీసా టెస్ట్‌ను నిర్వహించే కిట్ ఖరీదైంది కావడంతో కనీసం పది మంది డెంగీ అనుమానితులు వస్తే తప్ప నిర్ధారణ పరీక్షలు చేయటం లేదనే ఆరోపణలు రోగుల బంధువుల నుంచి వస్తున్నాయి. ప్రైవేటు ఆస్పత్రుల్లో కిట్ మెథడ్‌లో డెంగీ జ్వరాన్ని నిర్ధారిస్తున్నారని మలేరియా శాఖ అధికారులు అంటున్నారు. కానీ కిట్ మెథడ్ డెంగీ నిర్ధారణకు అంత కచ్చితత్వం లేదంటున్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో రోగుల బలహీనతలను దృష్టిలో ఉంచుకొని డెంగీ నిర్ధారణ కాకపోయినా డెంగీ పేరుతో అనుమానాలను సృష్టించి చికిత్స పేరుతో డబ్బులు వసూలు చేసుకుంటున్నారనే విమర్శలున్నాయి.

ప్లేట్‌లెట్స్ కోసం గుంటూరు పోవాల్సిందే:

ఒక వేళ డెంగీ నిర్ధారణ అయితే రోగికి అకస్మాత్తుగా ప్లేట్‌లెట్స్ సంఖ్య తగ్గి ప్రాణానికి ప్రమాదకరంగా మారితే ప్లేట్‌లెట్స్‌ను ఎక్కించే మిషన్ రిమ్స్‌లో లేకపోవడంతో స్థానిక డాక్టర్లు గుంటూరుకు రిఫర్ చేస్తున్నారు. డెంగీ నిర్ధారణ అయి తీరా గుంటూరుకు పోయే సరికి రోగి ప్రాణాల మీదకు వస్తోంది. రోగి వైద్యానికి దాదాపు రూ.2, రూ.3 లక్షల వరకు ఖర్చు చేయాల్సి వస్తుందని రోగులు ఆవేదన చెందుతున్నారు.

అవగాహన పెంచుకోవడంతోనే డెంగీ దూరం:

మారుతున్న వాతావరణ పరిస్థితుల కారణంగా డెంగీ దోమలు స్థానిక పరిస్థితుల్లో విస్తరించాయి. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడం, నీళ్ల ఎప్పటికప్పుడు నిల్వ లేకుండా చూసుకోవడం, దోమ తెరలు తప్పకుండా వాడటం వంటి జాగ్రత్తలతోనే డెంగీకి దూరంగా ఉండొచ్చని వైద్యాధికారులు చెబుతున్నారు.

ఇప్పటికి 152 కేసులు నమోదయ్యాయి

ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు 152 డెంగీ కేసులు నమోదయ్యాయి. వాటిలో దర్శి మండలంలో అత్యధికంగా 16 మందికి డెంగీ సోకింది. గత సంవత్సరం 194 కేసులు నమోదయ్యాయి. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా ప్రజల్లో అవగాహన పెంచుకోవడం వల్లే డెంగీ జ్వరాన్ని దూరం చేయగలం.

– నాగేంద్రయ్య, డీఎంఒ

సాక్షి ఉద్యోగ అవకాశాలు

PHYSICS LECTURER

Wanted Physics Lecturer to teach Inter+EAMCET (or) Inter + IIT / NEET for a highly reputed Junior College in Nellore

Contact: 9248748101

'ఉపాధి'పై ఆరా

ఒంగోలు సెంట్రల్:

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తీరుతెన్నులపై కేంద్ర ప్రభుత్వ బృందం నేడు జిల్లాలో పర్యటించి, పరిశీలించనుంది. ఇప్పటికే నిధుల విడుదలను నిలిపేసింది. ఈ పథకం కింద కేంద్రం 90 శాతం నిధులు ఇస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా 10 శాతం విడుదల చేస్తూ రాష్ట్రంలో ఉపాధి హామీ పనులను నిర్వహిస్తోంది. అయితే కేంద్ర మార్గదర్శకాలకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం సొంత పథకాలకు నిధులను దారి మళ్లించడం, నిధుల వినియోగానికి సంబంధించి లెక్కలు లేకుండా కనీసం పుస్తక నిర్వహణ కూడా లేకపోవడంతో నిధుల విడుదలను ఆపేసింది. దీంతో ఉపాధి హామీ పనులను ప్రత్యక్షంగా అధ్యయనం చేయడానికి కేంద్ర బృందం సోమవారం జిల్లాకు వస్తున్నట్లు సమాచారం. ఈ బృందం క్షేత్ర స్థాయి పరిశీలన అనంతరం సంతృప్తి చెందితేనే రాష్ట్రానికి, తద్వారా జిల్లాకు ఉపాధి నిధులు మంజూరవుతాయి.

ఇప్పటికే జూన్ నెలలో కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గంలో ఉపాధి పనులను పరిశీలించిన కేంద్ర బృందం నివ్వెరపోయింది. ఈ పరిశీలనలో ఎక్కడా రికార్డులు లేకపోవడం, ఒక వేళ ఉన్నా అసంపూర్తిగా ఉండటంతో ఉపాధి పనుల్లో అవకతవకలు జరుగుతున్నట్లు ప్రాథమికంగా ఒక అంచనాకు వచ్చి నిధుల విడుదలను నిలిపేసింది. నేడు జిల్లాలో కేంద్ర బృందం పర్యటిస్తున్న నేపథ్యంలో క్షేత్ర స్థాయి అధికారులు, సిబ్బంది ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. పాత పనులకు సంబంధించి పాత తేదీలతో సెలవు రోజుల్లో కూడా సిబ్బంది పనిచేసి రికార్డులను నమోదు చేయడంలో నిమగ్నమయ్యారు. నెలన్నరకు పైగా ఉపాధి కూలీని కూడా విడుదల చేయలేదు. కూలీ కంటే మెటీరియల్ చెల్లింపులే ఎక్కువగా ఉన్నట్లు సమాచారం.

రాష్ట్ర పథకాలపై ప్రభావం:

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి నిధులను దారి మళ్లించి తన సొంత పథకాలకు వినియోగిస్తుందనే అంశంపై ముఖ్యంగా కేంద్ర బృందం పరిశీలించనున్నట్లు సమాచారం. చంద్రన్న బాట కింద సీసీ రహదారులు, అంగన్‌వాడీ కేంద్రాలకు మెరుగులు, పంచాయతీ కార్యాలయాల నిర్మాణం, నీటితొట్టెలు, వర్మీ కంపోస్టు తదితర పథకాలకు ఉపాధి నిధులను వెచ్చిస్తున్నారని కొంత వరకూ గుర్తించినట్లు సమాచారం. కేంద్రం తన వాటా కింద 90 శాతం నిధులు ఉపాధి హామీకి విడుదల చేస్తున్న నేపథ్యంలో, రాష్ట్రం తన సొంత పథకాలకు వాటిని ఎలా ఖర్చు చేస్తారనే విషయంపై తీవ్ర స్థాయిలో మండిపడినట్లు సమాచారం. అంతే కాకుండా క్షేత్ర స్థాయిలో నిధులను ఇష్టం వచ్చినట్లు ఖర్చు చేసినట్లు గత పరిశీలనలో కేంద్ర బృందాలు తెలుసుకున్నాయి.

నివేదిక మేరకే నిధులు:

జూన్ 23 నుంచి జిల్లాలో ఉపాధి కూలీలకు వేతనం, మెటీరియల్ కాంపోనెంట్ చెల్లింపులకు సంబంధించిన బకాయిలు దాదాపు రూ.80 కోట్ల వరకూ ఉన్నట్లు సమాచారం. ఇందులో అత్యధికం కూలీల బకాయిలే ఉండటం విశేషం. మెటీరియల్ కాంపోనెంట్‌కు సంబంధించి ఎప్పటికప్పుడు నిధులు చెల్లిస్తున్నారు.

నిలిచిపోయిన ఉపాధి కూలీ

దాదాపు 9 లక్షల పని దినాలకు సంబంధించి బకాయిలు చెల్లించాలి. జిల్లాలో 7.88 లక్షల ఉపాధి కార్డులు ఉండగా వీరిలో పనిచేస్తున్న కుటుంబాలు 3.60 లక్షలు, కూలీలు 6 లక్షల మంది పనిచేస్తున్నారు. ఏ లక్ష్యంతో ఉపాధి హామీని ఏర్పాటు చేశారో ఆ లక్ష్యం ప్రస్తుతం నెరవేరడం లేదు. వర్షాభావంతో ఉపాధి పథకమే ఏకైక దిక్కుగా ఉన్న రోజుల్లో ఉపాధి చేసిన నెలల తరబడి వేతనాలు ఇవ్వకపోవడంతో రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితిలో ఉన్న కూలీల జీవనం ప్రశ్నార్థకంగా మారింది.

కత్తులతో దాడి..ముగ్గురికి గాయాలు

- టీడీపీలోని ఒకే వర్గంలో రగిలిన చిచ్చు
- గ్రామంలో పోలీసు పహారా

లింగసముద్రం (వలేటివారిపాలెం):

టీడీపీలోని ఒకే వర్గానికి చెందిన వారి మధ్య వివాదం చోటు చేసుకుని కత్తులతో దాడి చేసుకున్న సంఘటన మండలంలోని చిన్నపవని గ్రామంలో ఆదివారం రాత్రి జరిగింది. అందిన వివరాల మేరకు ఎంపీపీ పెదనాన్న కొడుకు రామ్మోహన్‌ది గ్రామంలో కిరాణా షాపు. షాపునకు వచ్చే మహిళల నంబర్లు సేకరించి వారికి ఫోన్ చేసి బెదిరిస్తుంటాడని, అసభ్యకరంగా మాట్లాడుతుంటాడని బాధితులు అంటున్నారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన ఓ మహిళకు ఫోన్ చేయడం ఆమె భర్త గమనించాడు. భార్యను నిలదీయడంతో నాకు తెలియదు ఎవరో ఫోన్ చేస్తున్నారని తెలిపింది. దీంతో ఆ ఫోన్ నంబర్ కిరాణా షాపు వ్యక్తిదని గుర్తించాడు. అతని వద్దకు వెళ్లి నా భార్యకు ఎందుకు ఫోన్ చేస్తున్నావని నిలదీశాడు. దీంతో ఎంపీపీ తండ్రి సుబ్బిశెట్టి మోహన్‌రావు తప్పు జరిగిందని.. అతనిని నలుగురిలోకి పిలిచి మహిళలతో చెప్పుతో కొట్టిస్తానని చెప్పాడు. అందరూ సరే అనుకుని వెళ్లారు. ఇంతలో ఎంపీపీ తండ్రి గుడ్లూరు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి మాకు ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాలని ఫిర్యాదు చేశాడు. తరువాత గ్రామంలోకి వచ్చి పెద్దల సమక్షంలో సమావేశం ఏర్పాటు చేయించాడు. ఆ సమయంలో ఎంపీపీ పెదనాన్న కొడుకు రామ్మోహన్‌రావు, ఎంపీపీ భర్త రంగనాథ్, ఆమె తండ్రి మోహన్‌రావులు కత్తితో సమావేశం దగ్గరకు వచ్చి కత్తితో దాడి చేయడంతో నల్లపనేని వెంకట్రావు, పోకూరి రవీంద్ర, పోకూరి నరశింగరావుకు తీవ్రంగా గాయాలయ్యాయి. క్షతగాత్రులను వైద్య నిమిత్తం కందుకూరులోని ఏరియా వైద్యశాలకు తరలించారు. దీంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. గ్రామంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా పోలీసులు పహారా ఏర్పాటు చేశారు. ఘర్షణ పడినవారంతా ఎమ్మెల్యే పోతుల రామారావు వర్గానికి చెందిన వారే.



గాయాలైన నల్లపనేని వెంకట్రావు



ముఖంపై తీవ్ర గాయాలైన పోకూరి నరశింగరావు

గనుల్లో భద్రతపై నిర్లక్ష్యం

డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్ సేఫ్టీ ఎస్‌కే.దత్

ఒంగోలు క్రైం: గనుల్లో భద్రతపై గ్రానైట్ యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఎస్‌కే.దత్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక త్రోవగుంటలోని ఓ కళ్యాణ మండపంలో ఆదివారం రాత్రి మైన్స్ సేఫ్టీ 18వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. నెల్లూరుకు చెందిన మైన్స్ సేఫ్టీ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి దత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రతా ప్రమాణాలు పాటించటంలో నిబంధనల మేరకు యాజమాన్యాలు వ్యవహరించటంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన చీమకుర్తి గెలాక్సీ గ్రానైట్ క్వారీల్లో గతంలో ఎన్నో ప్రమాదాలు సంభవించి అనేకమంది కార్మికులు మృత్యువాత పడ్డారని, అయినా యాజమాన్యాలు మాత్రం నిర్లక్ష్యాన్ని వీడటంలేదని, ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని హెచ్చరించారు. ఇప్పటికైనా సేఫ్టీ ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని హితవుపలికారు. కోట్లాది రూపాయల వ్యాపారం చేసేటప్పుడు లక్షల్లో వెచ్చించి ప్రమాణాలను ఎందుకు సమకూర్చుకోరో అర్థం కావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాణాలు పాటిస్తే ఎలాంటి ప్రాణనష్టం జరగదని, కార్మికుల శ్రేయస్సే ప్రధాన లక్ష్యంగా యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ మీరజ్ కుమార్ మాట్లాడుతూ క్వారీల్లో యజమానులు నిర్లక్ష్యాన్ని వీడాలన్నారు. ఇకనుంచి భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటిస్తేనే క్వారీ యజమానులపై చర్యలకు ఉపక్రమించం అన్నారు. వారోత్సవాలంటే అధికారులను కొనియాడటం కాదని, సేఫ్టీ ప్రమాణాలను పాటిస్తే సరిపోతుందని సున్నితంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రానైట్ యజమానులు మీరజ్ కుమార్, టీవీ.అనిల్ కుమార్‌రెడ్డి, కె.సుబ్బారెడ్డి, అజీమ్, మైన్స్ ఏడీ రామచంద్రరావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

NAGARA PANCHAYAT. ADDANKI

E-Procurement Tender Notice

S. No.	Tender Notice No	Name of the Work	Estimate Amount (Rs.in Lakhs)
1	08/NIT/17-18 to 29/NIT/17-18	Addanki Nagara Panchayat Providing CC Roads in various wards under Plan Grants - State Finance Commission Grants	500.00

Download Start Date & Time : 21/08/2017 11.00 AM
Download End Date & Time : 04/09/2017 5.00 PM
Receipts of Bids end Date &. time : 05/09/2017 5.00 PM
Price Bid Opening Time : 06/09/2017 11.00 AM

For further details visit" www.eprocurement.gov.in"
Contact Phone No: 8008559293 & 7331143658

Commissioner,
Nagara Panchayat, Addanki.

ఇదీ..లోగుట్టు!

దేశంలో ప్రతి పౌరుడూ బ్యాంకు ఖాతా కలిగి ఉండాలి..రాయితీలు నేరుగా ఖాతాకే జమ అవుతాయి.. సేవలు సులభంగా అందుకోవాలంటే అందుకు ప్రతి పౌరుడు సహకరించాలి.. ఇలాంటి పాలకుల మాటలకు పేదలు పొంగిపోయారు. సున్నా బ్యాలెన్స్‌కే ఖాతాలు ఓపెనింగ్ అనగానే పరుగు..పరుగున బ్యాంకు వద్దకు వెళ్లి అకౌంట్లు ఓపెన్ చేశారు. పాలకులు ఆ మాటలు చెప్పి ఏడాది దాటింది.. ఇప్పుడు వారి విశ్వరూపం బయట పడింది. ఖాతా పేరుతో బ్యాంకులు వేస్తున్న అదనపు బాదుడుకు సామాన్యుడు బెంబేలెత్తిపోతున్నాడు. ఖాతాదారులు బ్యాంకు వైపు కన్నెత్తి చూడటం క్రమేపీ తగ్గుతూ వస్తోంది. అందులో భాగంగానే రెండు నెలల్లోనే దాదాపు 10 నుంచి 15శాతం డిపాజిట్లు తగ్గుతూ వస్తున్నాయంటూ పలువురు బ్యాంకు మేనేజర్లు చెబుతుండటం గమనార్హం. ఈ నేపథ్యంలో ప్రభుత్వ రంగ బ్యాంకులను కాపాడుకునేందుకు తాము చేస్తున్న పోరాటానికి ఖాతాదారులు సంఘీభావం పలకాలని బ్యాంకు ఉద్యోగ సంఘాలు పిలుపునిస్తున్నాయి.

- ఒంగోలు

- బ్యాంకుల్లో డిపాజిట్లకు తగ్గుతున్న వడ్డీలు
- సేవల పేరుతో ఇష్టానుసారం చార్జీలు
- మినిమం పేరిట భారీ బాదుడు
- బ్యాంకు ఉద్యోగుల్లోనూ అసంతృప్తి
- నేడు ధర్నా
- రేపు జాతీయస్థాయి సమ్మెకు పిలుపు

పెద్ద నోట్ల రద్దుకు ముందు అకౌంట్లో మినిమం బ్యాలెన్స్ ఉంచాల్సిన అవసరం లేదంటూ ఎస్‌బీఐ ప్రకటించింది. మిగిలిన బ్యాంకులు అందుకు సరే అన్నాయి. ప్రజానీకం పెద్ద ఎత్తున బ్యాంకుల్లో ఖాతాలు ప్రారంభించారు. కొంతమంది ఒకటికి రెండు బ్యాంకుల్లో ఖాతాలు ప్రారంభించారు. కొద్ది నెలల్లోనే బ్యాంకర్లు ఒత్తిడి మొదలు పెట్టారు. ఖాతాలో కొంత మొత్తమైనా ఉండాలంటూ తేల్చి చెప్పారు. ఇటీవల ఎస్‌బీఐ మినిమం బ్యాలెన్స్ పేరిట చేసిన ప్రకటనతో బెంబేలెత్తడం ఖాతాదారుని వంతైంది. కనీసం రూ.3 వేలు ఉంచాలని చెప్పింది. ఎస్‌బీఐ ఏప్రిల్, మే, జూన్ నెల మాసాంతానికి కనీస నిల్వ లేని 3 కోట్ల 88 లక్షల 74 వేల ఖాతాదారుల నుంచి ఏకంగా రూ.235 కోట్లు జరిమానా రూపంలో వసూలు చేసింది. ఇది ఇతర బ్యాంకులను ఆకర్షించింది. అవి కూడా ఇదే బాట పట్టాయి. మినిమం బ్యాలెన్స్ ఎంత అనేది ఆ బ్యాంకు యాజమాన్యం నిర్ణయం తీసుకోవాలని రిజర్వుబ్యాంకు సూచించడంతో ఏ బ్యాంకు ఎంత మినిమం బ్యాలెన్స్ మెయింటైన్ చేస్తోందో కూడా సామాన్యుడికి తెలియని పరిస్థితి.

అప్పుడు అలా.. ఇప్పుడిలా

పెద్ద నోట్ల రద్దుకు ముందు ఏటీఎంలో నగదు ఎన్నిసార్లనా విత్‌డ్రా చేసుకోవచ్చు. క్యాష్ కూడా డిపాజిట్ల మెషీన్ ద్వారా జమచేసుకోవచ్చు. ప్రస్తుతం అదే బ్యాంకుకు చెందిన ఏటీఎం అయినా మూడుసార్లు మాత్రమే డబ్బులు తీసుకోవాలి. అంతకు మించితే సర్వీస్ చార్జీ అదనం అని బ్యాంకర్లు పేర్కొంటున్నారు. ఇటీవల కార్పొరేషన్ బ్యాంకులో పనిచేసి పదవీ విరమణ పొందిన ఒక బ్యాంకు ఉద్యోగి అదే బ్యాంకు ఏటీఎంలో రూ.2 వేలు తీసుకున్నాడు. ఆయన ఏటీఎం కార్డు వినియోగించడం ఆ నెలలో మూడోసారి. రూ.11లు అదనంగా మినహాయించడం గమనించి మరుసటి రోజు బ్యాంకుకు వెళ్లి విచారించారు. ఆన్‌లైన్‌లో జరుగుతున్న తంతు కనుక దానికి తాము ఏమీ సమాధానం ఇవ్వలేమని అధికారులు చెప్పడంతో ఆయన సైతం మౌనంగా వెనుదిరిగక తప్పని పరిస్థితి.

రేపు బ్యాంకు ఉద్యోగుల సమ్మె



వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న రాజేశ్వరరావు, ఏఐబీఈఏ నాయకులు

పేదలకు అండగా ఉంటుంది.. ప్రభుత్వ పథకాలను పటిష్టంగా పేదల వద్దకు తీసుకెళ్తోంది ప్రభుత్వ రంగ బ్యాంకులేనని ఆంధ్రా బ్యాంకు ఆఫీసర్ల సంఘం రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ పీకే రాజేశ్వరరావు అన్నారు. ఈ నెల 22న నిర్వహించనున్న దేశవ్యాప్త బ్యాంకు ఉద్యోగుల సమ్మె వాల్‌పోస్టర్‌ను ఆదివారం స్థానిక మల్లయ్య లింగం భవనంలో ఏఐబీఈఏ ఆధ్వర్యంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ బ్యాంకులను విలీనం చేస్తే బ్యాంకు శాఖల సంఖ్య తగ్గిపోయి చివరకు నిరుద్యోగం పెరిగిపోతుందని, తద్వారా బ్యాంకు సేవలు తగ్గుముఖం పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా రూ.15 లక్షల కోట్ల మొండి బకాయిలు బ్యాంకుల్లో పేరుకుపోయాయని, వాటిలో 12 కంపెనీలకు చెందిన మొండి బకాయిలు రూ.4లక్షల కోట్లు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చైర్మన్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు ఇచ్చిన పెద్ద పెద్ద రుణాల వసూళ్లలో జాప్యం వల్లే మొండి బకాయిలు పేరుకుపోయాయని ఆరోపించారు. ఎన్‌పీఏల భారం బ్యాంకులపై ఎంత ఉందో గుర్తించి వాటి వసూలుకు తక్షణమే ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపాలని రాజేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ నెల 22వ తేదీన చేపట్టనున్న సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. విలేకరుల సమావేశంలో ఏఐబీఈఏ జిల్లా కోఆర్డినేషన్ కమిటీ కార్యదర్శి వేణుగోపాలరావు, నగర కోఆర్డినేషన్ కమిటీ అధ్యక్షుడు వేణుగోపాల్, నాయకులు రాకేష్, రాజీవ్, బీవీ కృష్ణారెడ్డి, పి.నరసింహారావు పాల్గొన్నారు.


ప్రజలు ఉద్యమిస్తేనే నిర్ణయాలు వెనక్కు :



ప్రజలపై భారం పడుతుండటం వాస్తవం. దీన్ని మేము కూడా వ్యతిరేకిస్తున్నాం. ఈ నెల 22న చేపడుతున్న ధర్నా మా జీతాల పెంపు కోసం కాదు. ప్రభుత్వ రంగ బ్యాంకులను బతికించుకునేందుకు. అందుకే ఖాతాదారులు కూడా మాతో కలిసి వచ్చి ఉద్యమించాలి. అలా చేస్తేనే ప్రభుత్వాలకు కనువిప్పు కలుగుతుంది. అందుకే ఈ నెల 21న ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచి వద్ద లంచ్ అవర్‌లో జరిగే ధర్నాకు, 22న నిర్వహించే సమ్మెకు ఖాతాదారులు కదలివచ్చి మమేకం కావాలి.

వెలిది రామచంద్రరావు, ఏఐబీఈఏ నగర కో ఆర్డినేషన్ కమిటీ కార్యదర్శి

కార్పొరేటర్లపై కనికరం ఎందుకు :



అధికార దర్పంతో రూ.లక్షల కోట్ల రుణాలు తీసుకొని ఎగ్గొట్టిన వారి నుంచి రుణాల వసూళ్లకు ప్రభుత్వం వెనుకడుగు వేయడం సరికాదు. తక్షణమే వారిపై కఠిన చర్యలు చేపట్టాలి. లేకుంటే ఖాతాదారుల విశ్వాసాన్ని బ్యాంకులు కోల్పోయే ప్రమాదం ఉంది. రూ.లక్షల కోట్లు ఎగ్గొట్టిన సంస్థల వివరాలను బహిరంగంగా ప్రకటించి పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు ద్వారా వడ్డీతో సహా వారి నుంచి మొత్తం రాబట్టాలనేదే మా డిమాండ్.

చిడితోటి శోభన్‌బాబు, బెఫీ రాష్ట్ర అధ్యక్షుడు

ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

మద్దిపాడు : సహజీవనం చేస్తున్న మహిళ వెళ్లిపోతానని బెదిరించడంతో ఓ యువకుడు మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన ఆదివారం గ్రోత్ సెంటర్‌లో జరిగింది. ఖమ్మం జిల్లా కుసుమంచి మండలం ఎర్రగడ్డ తండాకు చెందిన ధరావత్ శైలజకు ఐదేళ్ల క్రితం వివాహం జరిగింది. భర్తతో విభేదాలు రావడంతో ఆమె ఒంటరిగా జీవితం సాగిస్తోంది. ఈ నేపథ్యంలో ఆదే మండలానికి చెంది పక్క తండాలో ఉంటున్న భూక్యా నాగేందర్ (25) ఆమెను ప్రేమించాడు. ఇద్దరూ ఏడాది నుంచి సహజీవనం చేస్తున్నారు. 20 రోజుల క్రితం గుండ్లాపల్లి గ్రోత్ సెంటర్‌కు వచ్చి ఓ గది అద్దెకు తీసుకుని నివాసం ఉంటున్నారు. నాగేంద్ర స్థానికంగా ఓ కంపెనీలో పనికి కుదిరాడు. యువకుడి తల్లిదండ్రులు తరుచూ ఫోన్లు చేస్తూ శైలజను వదిలేయాలని కుమారుడికి నచ్చజెబుతున్నారు. శైలజ మనస్తాపం చెందింది. చెప్పింది. నీవు లేకుంటే తాను బతకలేనని, తనతోనే ఉండాలని అతడు ఆమెను బుజ్జగిస్తున్నాడు. ఇందుకు ఆమె ససేమిరా అనడంతో బెదిరించేందుకు ఉరేసుకున్నాడు.

ఎల్లమ్మ జాతరలో మాతంగి చిందులు

యర్రగొండపాలెం :



ఎల్లమ్మ దేవతకు పూజలు చేస్తున్న మాతంగి

జాతరలో నిర్వాహకులు మాతంగితో చిందులు వేయించారు. పోలీసులు వెళ్లి అడ్డుకున్నారు. మాతంగిని పోలీసుస్టేషన్‌కు తీసుకెళ్తుండగా నిర్వాహకులు పోలీసుల మధ్య పెనుగులాట జరిగింది. ఈ సంఘటన స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగింది. ఓ సామాజిక వర్గానికి చెందిన వారు ఎల్లమ్మ దేవత జాతర చేసుకుంటున్నారు. పట్టణంలో పెద్ద ఎత్తున ఊరేగింపు జరిపారు. పాఠశాల మైదానంలో పూజలు చేశారు. మాతంగితో మద్యం తాపించి చిందులు వేయించారు. ఆమె చిందులు వేస్తూ నిర్వాహకులతో అసభ్యంగా ప్రవర్తించడం మొదలు పెట్టింది. పోలీసులు వెళ్లి మాతంగిని అదుపులోకి తీసుకున్నారు. రెచ్చిపోయిన నిర్వాహకులు ఆమెను వదిలి వెళ్లాలంటూ పోలీసులతో పెనుగులాటకు దిగారు. ఆ దృశ్యాలు చిత్రీకరించేందుకు వెళ్లిన ఓ దినపత్రిక విలేకరి (సాక్షి కాదు)పై దాడికి దిగారు. ఈ మొత్తం వ్యవహారంలో టీడీపీ పట్టణ నాయకుడు ప్రధాన భూమిక పోషించినట్లు తెలిసింది. నెల్లూరు జిల్లా నాయుడుపేట నుంచి మాతంగిని తీసుకొచ్చినట్లు సమాచారం. ఆమె వృత్తి మానుకున్నా ఎక్కువ డబ్బులు (రూ.2 లక్షలు) ఇస్తామని ఆశచూపి తీసుకొచ్చారు. ఈ విషయాన్ని ఆమె స్వయంగా పోలీసులకు తెలిపినట్లు సమాచారం. సీఐ డి.మల్లికార్జునరావు ఆదేశాల మేరకు మాతంగితో పాటు కొందరు నిర్వాహకులను పోలీసుస్టేషన్‌కు తీసుకెళ్లి విచారించినట్లు పోలీసులు తెలిపారు.

- అడ్డుకున్న పోలీసులతో నిర్వాహకుల పెనుగులాట
- ఫొటోలు చిత్రీకరిస్తున్న విలేకరిపై దాడి
- సూత్రధారి టీడీపీ నేత

నేడు ఎస్పీ గ్రీవెన్స్ రద్దు

ఒంగోలు : బాధితుల సౌకర్యార్థం ప్రతి సోమవారం ఎస్పీ కార్యాలయంలో నిర్వహించే గ్రీవెన్స్‌ను ఈ సోమవారం అంటే ఈ నెల 21వ తేదీన రద్దు చేసినట్లు ఎస్పీ బి.సత్య ఏసుబాబు తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అనివార్య కారణాలతో ఆయన తన కార్యాలయంలో అందుబాటులో ఉండరు. బాధితులు ఈ విషయాన్ని గమనించి తన కార్యాలయానికి ఎవరూ రావొద్దని ఎస్పీ సత్య ఏసుబాబు విజ్ఞప్తి చేశారు.

నేడు కేంద్ర మంత్రి సుజనాచౌదరి రాక

ఒంగోలు టౌన్ : కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి వై. సుజనాచౌదరి సోమవారం ఒంగోలు వస్తున్నారు. ఉదయం 8.30 గంటలకు విజయవాడ నుంచి రోడ్డు మార్గంలో బయల్దేరి 10.20 గంటలకు ఒంగోలు చేరుకుంటారు. ఉదయం 10.30 గంటలకు స్థానిక గుంటూరు రోడ్డులోని ఏ–1 ఫంక్షన్ హాలులో జరగనున్న సంకల్ప్ సే సిద్ధి కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటలకు ఇక్కడి నుంచి రోడ్డు మార్గంలో గుంటూరు వెళ్తారు.

'సాక్షి' ఏజెంట్‌గా చేరండి... ఆర్థికంగా ఎదగండి...
భాగస్వామ్యమునకు ఇదే మా ఆహ్వానం
పత్రికలో... వార్తల సేకరణ మరియు ప్రచురణ ఒక ఎత్తయితే..
ఆ పత్రికను జనం చెంతకు చేర్చడము మరో యత్నం...
నియమ నిబంధనలు :
1) డిపాజిట్ రుసుము చెల్లించగల స్తోమత కలిగి ఉండాలి.
2) స్థానికులు అయి ఉండాలి. 3) ప్రతి నెలా బిల్ సక్రమంగా చెల్లించగలగాలి.
4) పేపర్ ఆలస్యము లేకుండా చందా దారులకు అందజేయగలగాలి.
ఫోన్ : 1800 270 1083 (ఉ. 7.00 గం.ల నుండి రా॥ 8.00 గం.ల వరకు)
వివరాల కొరకు పైన ఇవ్వబడిన ఫోన్ నెంబర్ ద్వారా మమ్మల్ని నేరుగా సంప్రదించండి.
థర్డ్ పార్టీల ద్వారా పంపబడిన అప్లికేషన్స్ స్వీకరించబడవు.
ఈ ప్రకటన ! ఏజెన్సీ ప్రాతినిధ్యం లేని ప్రాంతాలకు మాత్రమే...
SAKSHI

భవిష్యం

మేషం: కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. బంధువర్గంతో తగాదాలు. అనారోగ్యం. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళంగా ఉంటుంది. దేవాలయదర్శనాలు.

వృషభం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. నూతన పరిచయాలు. అందరిలోనూ గుర్తింపు. యత్నకార్యసిద్ధి. పరపతి పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.

మిథునం: ఆదాయానికి మించి ఖర్చులు. కొత్త బాధ్యతలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్య సూచనలు. ఆస్తి వివాదాలు నెలకొంటాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.



కర్కాటకం: నూతన ఉద్యోగ ప్రాప్తి. చిన్ననాటి స్నేహితులతో ఆనందంగా గడుపుతారు. మీ సేవలకు గుర్తింపు లభిస్తుంది. ప్రముఖులతో పరిచయాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

సింహం: ప్రయాణాలలో ఆటంకాలు. కార్యక్రమాలు వాయిదా వేస్తారు. సోదరులతో భూవివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఇబ్బందులు. అప్పులు చేయాల్సివస్తుంది.

కన్య: నూతన కార్యక్రమాలు ప్రారంభిస్తారు. ఆలోచనలు అమలు చేస్తారు. గత సంఘటనలు గుర్తుకొస్తాయి. వ్యాపార, ఉద్యోగాల్లో ఉత్సాహవంతంగా ఉంటుంది. దేవాలయ దర్శనాలు.

తుల: ఇంటిలో శుభకార్యాలు. ఆకస్మిక ధనలాభం. యత్నకార్యసిద్ధి. హోదాలలో ఉన్న వారితో పరిచయాలు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యాపార, ఉద్యోగాలలో ముందుకు సాగుతారు.

వృశ్చికం: దూరప్రయాణాలు. కార్యక్రమాలలో అవాంతరాలు. విలువైన వస్తువులు జాగ్రత్త. కష్టానికి తగ్గ ఫలితం ఉండదు. వ్యాపారాలు, ఉద్యోగాలలో మార్పులు ఉండవచ్చు.

ధనుస్సు: కొన్ని కార్యక్రమాలు వాయిదా వేస్తారు. బంధువులతో అకారణ వైరం. ఆరోగ్య, కుటుంబసమస్యలు. భూవివాదాలు నెలకొంటాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు.

మకరం: కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆత్మీయుల నుంచి శుభవర్తమానాలు. అదనపు రాబడి ఉంటుంది. సన్నిహితులు, స్నేహితులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చిక్కులు తొలగుతాయి.

కుంభం: కార్యజయం. శుభకార్యాలలో పాల్గొంటారు. పాత స్నేహితులను కలుసుకుంటారు. కాంట్రాక్టులు దక్కించుకుంటారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల వాతావరణం.

మీనం: కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. బంధువులు, స్నేహితులతో తగాదాలు. కాంట్రాక్టులు చేజారతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో చిక్కులు తప్పవు.

– సింహంభట్ల సుబ్బారావు

ఒంగోలు నుంచి వివిధ ప్రాంతాలకు ఆర్టీసీ సర్వీసుల వివరాలు...

సర్వీస్ నంబర్	డిపో	బస్సు	నుంచి	వరకు	సమయం
తిరుపతికి...					
5121	గుంటూరు1	సూపర్‌లగ్జరి	గుంటూరు1	తిరుపతి	0.00
5127	పొన్నూరు	సూపర్‌లగ్జరి	పొన్నూరు	తిరుపతి	0.25
3876	విజయవాడ	గరుడ	విజయవాడ	తిరుపతి	1.00
2645	కాకినాడ	సూపర్‌లగ్జరి	కాకినాడ	తిరుపతి	1.05
3659	విజయవాడ	సూపర్‌లగ్జరి	విజయవాడ	తిరుపతి	1.15
3710	ఆటోనగర్	డీలక్స్	ఆటోనగర్	తిరుపతి	1.15
5407	తిరుపతి	సూపర్‌లగ్జరి	విజయవాడ	తిరుపతి	1.30
3999	ఆటోనగర్	సూపర్‌లగ్జరి	ఆటోనగర్	తిరుపతి	20.05
3481	మధువాడ	సూపర్‌లగ్జరి	విశాఖపట్నం	తిరుపతి	2.15
2621	కాకినాడ	సూపర్‌లగ్జరి	కాకినాడ	తిరుపతి	4.00
	కుప్పం	సూపర్‌లగ్జరి	విజయవాడ	కుప్పం	7.45
3676	విజయవాడ	సూపర్‌లగ్జరి	విజయవాడ	తిరుపతి	8.45
9232	మార్కాపురం	డీలక్స్	మార్కాపురం	తిరుపతి	9.15
3661	ఆటోనగర్	సూపర్‌లగ్జరి	ఆటోనగర్	తిరుపతి	10.10
3675	ఆటోనగర్	సూపర్‌లగ్జరి	ఆటోనగర్	తిరుపతి	10.50
3663	గవర్నర్‌పేట 2	ఎక్స్‌ప్రెస్	విజయవాడ	తిరుపతి	10.55
3868	విద్యాధరపురం	సూపర్‌లగ్జరి	విజయవాడ	తిరుపతి	12.00
3708	మచిలీపట్నం	సూపర్‌లగ్జరి	మచిలీపట్నం	తిరుపతి	12.45
3725	ఆటోనగర్	సూపర్‌లగ్జరి	ఆటోనగర్	తిరుపతి	12.50
3924	విద్యాధరపురం	సూపర్‌లగ్జరి	విజయవాడ	తిరుపతి	13.15
3898	విద్యాధరపురం	సూపర్‌లగ్జరి	విజయవాడ	తిరుపతి	14.45
3980	అవనిగడ్డ	సూపర్‌లగ్జరి	అవనిగడ్డ	తిరుపతి	15.45
5363	కుప్పం	సూపర్‌లగ్జరి	విజయవాడ	కుప్పం	18.00
3867	గవర్నర్‌పేట 2	ఎక్స్‌ప్రెస్	విజయవాడ	తిరుపతి	18.00
3706	ఆటోనగర్	డీలక్స్	ఆటోనగర్	తిరుపతి	20.10
4607	వినుకొండ	సూపర్‌లగ్జరి	వినుకొండ	తిరుపతి	20.30
3669	ఆటోనగర్	సూపర్‌లగ్జరి	ఆటోనగర్	తిరుపతి	21.05
3587	మచిలీపట్నం	సూపర్‌లగ్జరి	మచిలీపట్నం	తిరుపతి	21.30
4124	గుంటూరు 1	సూపర్‌లగ్జరి	గుంటూరు 1	తిరుపతి	22.00
9234	మార్కాపురం	డీలక్స్	మార్కాపురం	తిరుపతి	22.00
3671	ఆటోనగర్	సూపర్‌లగ్జరి	ఆటోనగర్	తిరుపతి	23.05
3955	గుడివాడ	సూపర్‌లగ్జరి	గుడివాడ	తిరుపతి	23.10
3655	విద్యాధరపురం	సూపర్‌లగ్జరి	విజయవాడ	తిరుపతి	23.20
శ్రీశైలంకు...					
45000	అద్దంకి	ఎక్స్‌ప్రెస్	అద్దంకి	శ్రీశైలం	6.15
5853	చీరాల	ఎక్స్‌ప్రెస్	చీరాల	శ్రీశైలం	7.15
5852	చీరాల	ఎక్స్‌ప్రెస్	చీరాల	శ్రీశైలం	7.45
5931	అద్దంకి	ఎక్స్‌ప్రెస్	అద్దంకి	శ్రీశైలం	8.30
48001	అద్దంకి	ఎక్స్‌ప్రెస్	అద్దంకి	శ్రీశైలం	9.00
9225	అద్దంకి	ఎక్స్‌ప్రెస్	అద్దంకి	శ్రీశైలం	13.45
46676	వెంకటగిరి	డీలక్స్	వెంకటగిరి	శ్రీశైలం	15.15
5142	వెంకటగిరి	ఎక్స్‌ప్రెస్	వెంకటగిరి	శ్రీశైలం	01.15
5124	వెంకటగిరి	సూపర్‌లగ్జరి	వెంకటగిరి	శ్రీశైలం	01.30
5152	వెంకటగిరి	సూపర్‌లగ్జరి	వెంకటగిరి	శ్రీశైలం	02.15
	వెంకటగిరి	ఎక్స్‌ప్రెస్	వెంకటగిరి	శ్రీశైలం	18.25
పులివెందులకు...					
6141	పులివెందుల	సూపర్‌లగ్జరి	విజయవాడ	కదిరి	22.30
6146	పులివెందుల	డీలక్స్	ఒంగోలు	పులివెందుల	21.30
పుట్టపర్తి, అనంతపురంకు...					
6927	పుటపర్తి	సూపర్‌లగ్జరి	ఒంగోలు	పుటపర్తి	15.00
6684	అనంతపురం	సూపర్‌లగ్జరి	ఒంగోలు	అనంతపురం	16.00
6901	పుటపర్తి	ఎక్స్‌ప్రెస్	ఒంగోలు	పుటపర్తి	16.30
6688	అనంతపురం	సూపర్‌లగ్జరి	ఒంగోలు	అనంతపురం	18.00
	జమ్మలమడుగు	సూపర్‌లగ్జరి	ఒంగోలు	జమ్మలమడుగు	09.30

కళా సంస్థలు

ఎన్‌టీఆర్ కళాపరిషత్	–	98489 10111
శ్రీ కళా ప్రకాశం	–	94412 92291
ఎన్‌టీఆర్ కల్చరల్ అసోసియేషన్	–	90004 25811
ఆంధ్రనాటక కళాసమితి	–	93475 05277
అభినయ	–	94402 42244
స్పందన థియేటర్స్	–	98498 98800
అభ్యుదయ కళాసమితి	–	81432 67539
జనచైతన్య	–	96034 49600
నాట్యావధాన కళాపీఠం	–	99089 56555
కాత్యాయనీ నాట్య మండలి	–	99121 17372
యవనిక	–	95022 52901
పండు క్రియేషన్స్	–	95737 36675
సావిత్రి నాటక కళాపరిషత్	–	98662 03795
చైతన్య కళాభారతి	–	93904 22024

నృత్య శిక్షణ సంస్థలు

శ్రీ నళినీప్రియ కూచిపూడి నృత్యనికేతన్	–	99892 44417
త్యాగరాజ దత్తసాయి లలిత కళా క్షేత్రం	–	86886 65025
విజయ్ డాన్స్ అకాడమీ	–	98483 92979

ఈ వారం కార్యక్రమాలు

- 21వ తేదీ సోమవారం ఒంగోలులో ఉదయం గం.10.30లకు సంకల్ప యాత్ర, హాజరు కానున్న కేంద్ర మంత్రి వైఎస్ చౌదరి.
- సాయంత్రం 6.30లకు సంతపేట కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో సప్తర్షి పూజ
- 22వ తేదీ కారంచేడు మండలం నుంచి దివ్య దర్శన యాత్ర ప్రారంభం
- సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 21 నుంచి 31 వరకు మోడీ, చంద్రబాబుల విధానాలపై ప్రచారోద్యమం
- 25వ తేదీ శ్రీగిరి వెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారాభిషేకం
- వినాయక చవితి వేడుకలకు శ్రీకారం.

–ఒంగోలు కల్చరల్

ధ్యాన లేదా యోగా కేంద్రాలు

1. యూనియన్‌బ్యాంక్ పక్కన, గాంధీరోడ్డు, ఒంగోలు(భారత్ స్వాభిమాన్ పతంజలి యోగా పీఠం ట్రస్టు)
2. హఠయోగా శిక్షణా కేంద్రం, నెల్లూరు బస్టాండు, ఒంగోలు
3. భీమయ్య గురూజీ యోగసెంటర్, ఒంగోలు, (ఆదివారం మినహా అన్ని రోజులు), ఉదయం 9.30 నుంచి సాయంత్రం 6.30గంటలకు, కాంటాక్ట్ నెంబర్– 9394777647
4. యోగా మిత్ర మండలి, బైపాస్‌రోడ్డు, ఒంగోలు. ప్రతిరోజు ఉదయం 6గంటలనుంచి 9గంటలవరకు– కాంటాక్ట్ నెంబర్ 9951136984.
5. శ్రీసత్యసాయియోగా ట్రెనింగ్ సెంటర్, ఒంగోలు
6. క్రియాయోగా శిక్షణా కేంద్రం.కాంటాక్ట్ నెంబర్– రాంబాబు– 09849107872

బుల్లితెర

W

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

- ఉ.06.45 నిరీక్షణ
- ఉ.07.00 న్యూస్ 360
- ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
- ఉ.09.00 రీజనల్ న్యూస్
- ఉ.09.30 బతుకు చిత్రం
- ఉ.10.00 సాక్షి న్యూస్
- ఉ.10.30 జనపథం
- మ.12.00 ఫస్ట్ హాఫ్ ప్రైమ్
- మ.02.30 డాక్టర్స్ టైమ్
- సా.04.30 మార్గం
- సా.05.00 స్పీడ్ న్యూస్
- సా.05.30 ఉర్దూ న్యూస్
- సా.06.30 క్రైమ్ స్టోరీ
- రా.07.30 పొలిటికల్ కారిడార్
- రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
- రా.09.00 న్యూస్ 360
- రా.09.30 మ్యాగజైన్ స్టోరీ


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
- ఉ.07.00 సాగరసంగమం
- ఉ.09.30 నాగ ప్రతిష్ఠ
- మ.12.00 చిరునవ్వుతో
- సా.06.00 వాసు
- రా.09.00 మృగరాజు



మూవీస్ నౌ
- ఉ.09.00 డెమాలిషన్ మ్యాన్
- ఉ.11.15 సిటీ లైట్స్
- మ.01.00 యాంట్-మ్యాన్
- సా.06.20 మ్యాన్ ఆఫ్ స్టీల్
- రా.11.50 సూపర్‌మ్యాన్ 2



హెచ్‌బీవో
- ఉ.07.21 10.000 బి.సి.
- ఉ.09.20 ద గాడ్‌ఫాదర్
- మ.12.29 ద హ్యాంగోవర్-2
- సా.04.15 ద డార్క్ నైట్ రైజెస్
- రా.07.16 ఫైనల్ డెస్టినేషన్ 5



స్టార్ మూవీస్
- ఉ.06.45 గాడ్జిల్లా
- మ.01.17 లైఫ్ ఆఫ్ పై
- సా.06.18 స్పైడర్ మ్యాన్ 2
- రా.09.00 టామ్ యమ్ గూంగ్
- రా.11.18 ఇండిపెండెన్స్‌డే



మా మూవీస్
- ఉ.07.00 తీన్‌మార్
- ఉ.09.00 మొదటి సినిమా
- మ.12.00 అసాధ్యుడు
- మ.03.00 కాయ్ రాజా కాయ్
- సా.05.00 ఒక లైలాకోసం



జీ సినిమా
- ఉ.04.45 బిన్ బులాయే బరాతి
- ఉ.09.57 మైనే ప్యార్ కియా
- మ.02.13 లింగా
- సా.05.29 వీర్
- రా.09.00 బిజినెస్‌మ్యాన్ 2

ప్రకాశం వాతావరణం

గరిష్టం : 31.4° కనిష్టం : 25.8°

నేడు : స్వల్పంగా గాలులు వీయవచ్చు. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. ఉదయం కాస్త వేడిగా ఉంటుంది.
గరిష్టం 33 డిగ్రీలు, కనిష్టం 26 డిగ్రీలు.

రేపు : జల్లులు పడవచ్చు. స్వల్పంగా చలిగాలులు వీస్తాయి. ఆకాశం మేఘావృతమై ఉంటుంది.
గరిష్టం 33 డిగ్రీలు, కనిష్టం 25 డిగ్రీలు.

బుధవారం : స్వల్పంగా చలిగాలులు వీయవచ్చు. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది.
గరిష్టం 32 డిగ్రీలు, కనిష్టం 25 డిగ్రీలు.

తిరుమల సమాచారం



తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :


గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు

సోమవారం ప్రత్యేక సేవ : విశేష పూజ



మాటల్లో కాదు..
చేతల్లో చూపండి

లక్షల మంది జనాభా నివాసముండే నగరంలో నీటి సరఫరాపై ఓ ప్రణాళికుండాలి. ముందుచూపు ఎంతో ముఖ్యం. కానీ నగరంలో నీటి సరఫరాపై అటు ప్రజాప్రతినిధులు, అధికారులు ముంపుచూపు కొరవడింది. వారి ప్రకటనలు మాటల్లో తప్ప చేతల్లో కనిపించడం లేదు. ప్రతిరోజు తాగునీటి సరఫరా పక్కనపెడితే ఇప్పుడు వారానికి ఒక రోజు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. కనుచూపు మేరలో నీటి సమస్యకు పరిష్కారం కనిపించకపోవడంతో నగరపాలక సంస్థ అధికారులు సైతం ఏం చేయాలో తెలియక తలలుపట్టుకుంటున్నారు.



అడుగంటిన సమ్మర్ స్టోరేజీ ట్యాంకు

- నగరంలో తీవ్రరూపం దాల్చిన తాగునీటి సరఫరా
- ప్రకటనకే పరిమితమైన నగరంలో ప్రతిరోజూ తాగునీటి సరఫరా
- మూడేళ్ల క్రితం వరకు రోజు మార్చి రోజు నీటి సరఫరా
- ప్రస్తుతం వారానికి ఒక రోజు సరఫరా
- డెడ్ స్టోరేజీకి చేరుకున్న సమ్మర్‌స్టోరేజీ ట్యాంకులు
- సాగర్ జలాలు రాకుంటే సమస్య మరింత తీవ్రతరం

ఒంగోలు అర్బన్:

నగరంలో ప్రతిరోజూ తాగునీటిని సరఫరా చేస్తామని ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే ఇచ్చిన హామీ ప్రకటనకే పరిమితమైంది. ప్రతిరోజూ తాగునీటి సరఫరా అటుంచితే గతంలో ఉన్న మాదిరి మూడు రోజులకు ఒకసారి కూడా నీటిని సరఫరా చేసే పరిస్థితి ప్రస్తుతం లేదు. ఎమ్మెల్యే, అధికారులకు ముందుచూపు లేకపోవడంతో ప్రస్తుతం నగరవాసులు నీటి కోసం నరకయాతన అనుభవిస్తున్నారు.


డెడ్ స్టోర్‌జీ దశకు సమ్మర్‌స్టోరేజీ ట్యాంకులు..

మూడేళ్ల క్రితం వరకు నగరంలో రోజు మార్చి రోజు తాగునీటి సరఫరా ఉండేది. అయితే ఎన్నికల అనంతరం మూడు రోజులకు పోయి ఎక్కువ రోజులు ఐదు రోజులకు ఒకసారి నీటిని సరఫరా చేస్తూ వచ్చారు. ఇప్పుడు నీటి కొరత మరింత ఎక్కువై వారంరోజులకు ఒకసారి ఇస్తున్నారు. గత ఏడాది కూడా నీటి ఎద్దడి తలెత్తి తీవ్ర ఇబ్బందులు పడిన సంగతి మరువకముందే ఈ ఏడాది నీటి ఎద్దడి తలెత్తడం ఆందోళనకు గురిచేస్తోందని నగరవాసులు అంటున్నారు.

ఒక్కసారైనా పూర్తిగా నింపారా..?

టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ మూడేళ్లలో నగరంలో ఉన్న 1950 ఎంఎల్ సమ్మర్ స్టోరేజ్‌ట్యాంకు గానీ, 3850 ఎంఎల్ కెపాసిటీ ఉన్న రెండవ సమ్మర్ స్టోరేజీ ట్యాంకును గానీ పూర్తిగా నింపిన దాఖలాలు లేవు. గత ఏడాది సాగర్ జలాలు వచ్చే సమయంలో అధికారుల తప్పిదంతో కొంత నీరు మట్టిపాలైన సంగతి తెలిసిందే. సాగర్ జలాలు వచ్చే సమయంలో కొంతమంది అధికార పార్టీ నేతలు తమ రొయ్యల చెరువులకు నీటిని మళ్లించారనే ఆరోపణలు లేకపోలేదు. అధికారుల నిర్లక్ష్యంతో నగరంలో కొన్ని ప్రాంతాల్లో పైపులైన్ లీకులతో నీరు వృథా అయిన సంఘటనలు ఉన్నాయి. అధికార పార్టీ నేతల, అధికారులు నిర్లక్ష్యమే అప్రమత్తంగా నగరంలో నీటి ఎద్దడికి కారణమని ప్రజలు వాపోతున్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందాన ముందస్తు జాగ్రత్తలు లేకుండా నీటి ఎద్దడి మొదలైన తర్వాత ఎమ్మెలు, మంత్రులు, అధికారులు నీటిని పొదుపుగా వాడాలంటూ నగరవాసులకు సూచించడం విడ్డూరంగా ఉందంటూ ప్రజలు విమర్శిస్తున్నారు.

మూడేళ్ల నుంచి ఏం చేస్తున్నారు:
శింగరాజు వెంకట్రావు, వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు



బాలినేని హయాంలో నగరంలో రోజు మార్చి రోజు తాగునీటి సరఫరా జరిగింది. కేవలం ఎన్నికల్లో గెలుపుకోసం ప్రతిరోజు నీరిస్తామన్న నేతలు ఇప్పుడు ఉన్న నీటి ఎద్దడికి ఏం సమాధానం చెప్తారు. గడిచిన మూడేళ్లలో ప్రతి ఏడాది నీటి ఎద్దడి వచ్చింది. అయినా అధికార పార్టీ నేతలు నిర్లక్ష్యం వీడి జాగ్రత్తలు వహించలేదు. సాగర్ జలాలు విడుదలైన సమయంలో కూడా సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను పూర్తిగా నింపుకోలేకపోవడం దారుణం.

విస్తరణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

ఒంగోలు టౌన్: నగరంలోని కర్నూలురోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సీపీఎం నగర నాయకుడు జి. రమేష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రెండు నెలల క్రితం ఆర్టీసీ గేట్ నుంచి చేపట్టిన పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. వర్షాలు పడితే రోడ్లమీద నీరు నిలిచిపోతోందన్నారు. ఒంగోలు స్మార్ట్ సిటీ అని ప్రచారం చేసుకుంటున్న ప్రజాప్రతినిధులు, అధికారులు నగర నడిమధ్యలోని కర్నూలురోడ్డు విస్తరణ పనులు నిలిచిపోతే ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. మూడేళ్ల నుంచి కర్నూలురోడ్డులోని దుకాణదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. అందమైన నగరం, పచ్చని నగరం పేరుతో చేస్తున్న ప్రచారం మానుకుని అందరూ నడిచేందుకు అనుకూలమైన రోడ్లు, కాలువలు అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.

మహబూబ్‌జాన్ సాహిత్య సేవ అభినందనీయం

–జై జవాన్, అమ్మకు వందనం పుస్తకాల ఆవిష్కరణ

ఒంగోలు కల్చరల్:

జిల్లా ముస్లిం రచయితల సంఘం అధ్యక్షుడు షేక్ మహబూబ్ జాన్ చేస్తున్న సాహిత్య సేవ అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్థానిక మల్లయ్య లింగం భవనంలో సంఘం ఆధ్వర్యంలో జై జవాన్, అమ్మకు వందనం పుస్తకాలను ఆదివారం ఆవిష్కరించారు. దేశరక్షణలో జవాన్లు చూపుతున్న సాహసాన్ని, త్యాగాన్ని, మాతృమూర్తుల ఔన్నత్యాన్ని చాటిచెప్పడం కోసం జై జవాన్, అమ్మకు వందనం పుస్తకాలను వెలువరించినట్లు మహబూబ్ జాన్ వివరించారు. కవితలను అందచేసిన కవులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జై జవాన్ పుస్తక సమీక్షను నెమ్మాని సీతారామమూర్తి నిర్వహించారు. న్యాయవాది ఎస్‌వీ మల్లికార్జునరావు, కొల్లిబోయిన చినవెంకయ్య, కుర్రా ప్రసాద్, భువనగిరి పురుషోత్తం, ఎండీ ఫజులుల్లా , బ్రహ్మయ్య, పిన్ని వెంకటేశ్వర్లు, హుమయూన్ బాషా పాల్గొని అభినందనలు తెలిపారు. పెద్దసంఖ్యలో సాహిత్యాభిమానులు హాజరయ్యారు. కవితల పోటీలో విజేతలైన శనగపల్లి సుబ్బారావు, ఎడ్వర్డ్, చింతలపాటి సుబ్రహ్మణ్య శర్మలకు నగదు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో భాగంగా నిర్వాహకులు అతిథులను సత్కరించారు. ఫాతిమా నస్రీ ఆలపించిన ఉర్దూ గేయాలు ఆకట్టుకున్నాయి.



పుస్తకాలను ఆవిష్కరిస్తున్న సాహిత్యరంగ ప్రతినిధులు

మీలోని ప్రతిభకు చక్కటి అవకాశం

ప్రకాశం జిల్లాలోని పలు ఏరియాలలో
సేల్స్ ప్రమోటర్స్‌గా పనిచేయుటకు యువకులు కావలెను.

- అర్హతలు : కనీసం 10వ తరగతి పాసై ఉండవలెను
- వయస్సు : 19 నుండి 30 సం॥లోపు వారై ఉండాలి
- జీతభత్యాలు : రూ. 13,120/- + ట్రావెలింగ్ అలవెన్సు మరియు వసతి సదుపాయం
- అనుభవం : ఇతర దినపత్రిక సేల్స్ విభాగంలో పనిచేసిన వారు వివిధ కంపెనీలలో మార్కెటింగ్ రంగాలలో పనిచేసిన వారు మరియు కొత్తవారు కూడా దరఖాస్తు చేయవచ్చును

మార్కెటింగ్ రంగంపై ఆసక్తి ఉన్నవారు బయోడేటా 2పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు జిరాక్స్ సర్టిఫికెట్లతో ఈ క్రింది చిరునామాను సంప్రదించండి.

- ఇంటర్వ్యూ తేది: 22-08-2017 మంగళవారం, ఉ॥11గం. నుండి మ॥2గం.వరకు
- ఇంటర్వ్యూ జరుగు స్థలం : సాక్షి ప్రాంతీయ కార్యాలయము, మెట్ల వెంకట సుబ్బయ్య బిల్డింగ్, దేవుడు చెరువు పార్క్ దగ్గర, ఒంగోలు. సెల్:97054 88188

సంప్రదించవలసిన నెంబర్లు :
90106 43337, ప్రశాంత్ (ఎ.సి.ఎం), ఒంగోలు
90100 35086, కె.కార్తీక్‌రెడ్డి (ఎ.సి.ఒ), ఒంగోలు
99124 40383, జి.లక్ష్మీరెడ్డి (ఎ.సి.ఒ), మార్కాపురం
90304 40373, జి.ఉమా (ఎ.సి.ఒ), చీరాల

SAKSHI MEDIA GROUP
www.sakshi.com

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలుచుకుంటే సంప్రదించండి.
99122 25431

ప్రతి పాఠశాలకు గ్యాస్ కనెక్షన్ అందాలి

- డీఈఓ ఆదేశం
- ఇప్పటికి 1204 పాఠశాలలకు చేరిక
- స్పందించని ఇద్దరు ఎంఈఓలకు హెచ్చరిక



మార్టూరులో గ్యాస్ కనెక్షన్లు పంపిణీ డీఈఓ, తదితరులు

ఒంగోలు: జిల్లా వ్యాప్తంగా ఆదివారం 1204 పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్లు, సిలిండర్లు మంజూరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి బి.విజయభాస్కర్ తెలిపారు. స్కూలు గ్రాంటు లేదా సొంత నిధులు అడ్వాన్స్ చేసి అయినా పాఠశాలల హెచ్ఎంలు కనెక్షన్లు పొందాలని ఇప్పటికే కలెక్టర్ హెచ్చరించారు. మధ్యాహ్న భోజన పథకం వండే ప్రతి పాఠశాలకు ఒక గ్యాస్ కనెక్షన్, రెండు నిండు సిలిండర్లు, రెగ్యులరేటరు, గ్యాస్ స్టౌ తప్పనిసరి. వీటన్నింటిని సమకూర్చేబాధ్యతను పాఠశాల ప్రధానోపాధ్యాయులు చూసుకోవాలి. అవసరమైన వారు డిపాజిట్ చెల్లించగానే యుద్ధప్రాతిపదికన గ్యాస్ కనెక్షన్లు, నిండు సిలిండర్లు పంపిణీ చేసే బాధ్యత జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారికి అప్పగించారు. ఆది, సోమవారాల్లో పంపిణీ ప్రక్రియ మొత్తం పూర్తి చేయాల్సి ఉంది. ఇందుకుగాను ప్రతి మండల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారితోపాటు ఉపాధ్యాయులు అందుబాటులో ఉండాలి. ఈ ప్రక్రియ పర్యవేక్షణలో భాగంగా ఉలవపాడు మండలానికి చేరుకున్న జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి టి.వెంకటేశ్వర్లు ఫోన్ చేసినా ఎంఈఓ స్పందించకపోవడం, అందుబాటులో ఉపాధ్యాయులు లేకపోవడంతో ఆయన వెంటనే డీఈఓకు ఫిర్యాదు చేశారు. అదే విధంగా పుల్లలచెరువు మండలంలో కూడా ఎంఈఓ రాంసింగ్ నుంచి సరైన స్పందన కనిపించలేదని భావించి ఇద్దరినీ హెచ్చరించారు. రెండు రోజుల్లోగా రాతపూర్వకంగా సమాధానం పంపాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి బి.విజయభాస్కర్ మీడియాకు వివరాలు వెల్లడిస్తూ సోమవారంలోగా అన్ని పాఠశాలల్లో గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేయాల్సి ఉందని, ఆదివారం 1204 పాఠశాలలకు మంజూరు చేశామన్నారు. మంగళవారం నుంచి ప్రతి పాఠశాలలోను గ్యాస్ కనెక్షన్ మీదే మిడ్ డే మీల్స్ వండాల్సి ఉంటుందన్నారు. హెచ్ఎంలు అడ్వాన్స్‌గా చెల్లించే మొత్తాన్ని త్వరలోనే తిరిగి పొందే సౌకర్యం కల్పించామన్నారు.

చినుకు విలువ డాలర్!



డాలర్ పంటగా పిలుచుకొనే రొయ్యల రైతులు ఇప్పుడు గాబరా పడుతున్నారు. సాగుకు ఎంతో కీలకమైన వర్షం ఉంటే రైతులు ఆనందంగా నాట్యం చేస్తాయి. చెరువుల్లో ఉప్పు శాతం తగ్గి పంటలో ఎదుగుదల ఉంటుంది. అంటే చినుకు పడితే ఇంట్లో డాలర్లు వచ్చినట్లేనని రైతులు ఆనంద పడతారు. వర్షానికి చెరువులో ఉష్ణోగ్రత ఒక్కసారిగా తగ్గి చల్లబడుతుంది. ఎలాంటి రోగాలు కూడా రావు. పిల్లలు కూడా ఆహారం ఎక్కువగా తీసుకొని బలంగా పెరుగుతాయి. కానీ కొత్తపట్నం మండలంలోని రొయ్యల చెరువుల్లో ఇప్పటికీ వర్షపు నీరు నిలవలేదు. దీంతో రైతుల్లో నిస్తేజం అలముకుంది. –కొత్తపట్నం

- రొయ్యల రైతులు ఎదురు చూపులు
- సకాలంలో వర్షాలు పడితేనే దిగుబడికి అనుకూలం
- రొయ్య పిల్లలు స్టాక్ చేసిన రైతులు



రొయ్యల సాగులో ఉన్న చెరువులు



వర్షం పడక బీడుగా మారిన చెరువులు

ఈ ఏడాది సీజన్‌లో వర్షం ముఖం చాటేసింది. వర్షం పడితే నేచురల్ ఫీడ్ అయిన ఫ్లెటైటోప్లాంటీన, జూప్లాంటీ నాలు చెరువుల్లో ఉత్పత్తి అవుతాయి. దీంతో రొయ్యలు ఈ సహజమైన ఆహారాన్ని ఎక్కువగా తీసుకుని ఉత్పత్తి చేసే మేత తక్కువ తీసుంటాయి. దీనివల్ల రైతులకు ఖర్చు తగ్గుతుంది.

వరుణుడి కోసం ప్రార్థనలు

మండలంలో 2200 ఎకరాల్లో రొయ్యల సాగు ఉంది. కాగా 1700 ఎకరాల్లో రైతులు రొయ్య పిల్లలు వదిలి వర్షం కోసం పడిగాపులు కాస్తున్నారు. వారి ఆశలు ఫలిస్తే 500 ఎకరాల్లో నీరు నింపాలని ఎదురు చూస్తున్నారు. ఆయా ప్రాంత నీటి తీరును బట్టి సంవత్సరానికి రెండు సార్లు పిల్లలు వదిలి సాగుబడి చేస్తారు. ప్రధానంగా సముద్రపు నీరు, బోరు నీరు, వర్షం నీరు ఉంటే రొయ్యల సాగు లాభదాయంగా ఉంటుందని రైతులంటున్నారు.

ఎకరాకు 2 లక్షల పిల్లలు

జూన్ నుంచి అక్టోబర్ వరకు.. డిసెంబర్ నుంచి ఏప్రిల్ వరకు సాగుకు అనుకూలంగా ఉంటుంది. ఎకరా చెరువుకు 1,50 లక్షల నుంచి 2 లక్షల వరకు రొయ్య పిల్లలు వదులుతారు. ఒక్కొక్క రొయ్య పిల్లను హేచరీల్లో 30 నుంచి 33 పైసలకు విక్రయిస్తారు. 4 నెలల 15 రోజుల వరకు పిల్లల్ని పెంచుతారు. ఒక్కో పిల్ల 20 నుంచి 30 గ్రాముల దాకా పెరుగుతుంది. 30 గ్రాములు పెరిగితే మాత్రం రైతుకు లాభం చేకూరుతుంది. అయితే వైరస్‌లు, డీఓ, చెరువులో పిల్లలు లేకపోవడం, ఇతర వ్యాధులు సోకడం వంటివి సంభవిస్తే భారీ నష్టం తప్పదు.

బీడు భూముల్లో కోట్ల సిరులు

వ్యవసాయ పంటలకు పనికరాని చౌడు భూముల్లో డాలర్ల పంట పండటం అదృష్టమే. సుమారు 30 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో రొయ్యలు ఉత్పత్తి చేస్తూ ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. ఏటా సాగుబడి పెరుగుతోంది. ప్రభుత్వానికి ఆదాయం కూడా వస్తోంది. వేల మందికి ఉపాధి కల్పిస్తున్నారు. చిన్న సన్నకారు రైతులకు కొన్ని వసతులు లేకపోవంతో నష్ట పోయారు. ఇలాంటి రైతులను ఆదుకోవాలని, సంక్షేమ పథకాల్లో అవకాశం కల్పించాలని అంతా కోరుకుంటున్నారు.

వర్షం పడితే పంట బాగా వస్తుంది

నేను నాలుగు ఎకరాల్లో సాగు చేస్తున్నా. చెరువులకు నీరు నింపి వారం రోజులైంది. జూన్‌లో పిల్లలు వేయాల్సింది. రెండు నెలలు ఆలస్యం అయింది. నెలకు ఒక్కో పదును వర్షం పడితే పంట చేతికొచ్చి లాభం వస్తుంది.

– పురిణి బ్రహ్మారెడ్డి, మోటుమాల

భారీగా నష్టపోతా...

పది ఎకరాల్లో నీరు నింపా. వారం రోజుల్లో రొయ్య పిల్లలు స్టాక్ చేస్తా. వర్షం పడుతుందని నమ్మకంతో పిల్లలు ఒదులుతున్నాను. వర్షం పడకపోతే భారీగా నష్టపోతాను. పోయిన సారి కూడా వర్షం పడక భారీగా నష్టపోయా.

– మూగ వెంకటేశ్వర్లు, కొత్తపట్నం

గొడ్డుకారం పెడుతున్నారు!



వంట మనిషిని హెచ్చరిస్తున్న డీడీ

- డీడీ ముందు వాపోయిన బాలికలు
- ప్రశ్నించిన చిన్నారులను చితకబాదుతున్న నిర్వాహకులు
- కాస్మెటిక్స్‌కు దిక్కేలేదు
- కష్టాల్లో కంభం ఎస్సీ బాలికల వసతి గృహం విద్యార్థినులు

కంభం(అర్ధవీడు):

'అమ్మా..ఆకలితో అలమటిస్తున్నాం చర్యలు తీసుకోండి. ఇక్కడ గొడ్డుకారం, తక్కువ అన్నం పెడుతున్నారు. ఎందుకని అడిగితే చితకబాదుతున్నారు. అని స్థానిక ఎస్సీ బాలికల వసతి గృహంలోని చిన్నారులు సాంఘిక సంక్షేమశాఖ జిల్లా సహాయ సంచాలకురాలు లక్ష్మీసుధ ముందు కన్నీటి పర్యంతమయ్యారు. కంభానికి చెందిన కాటమాల చెన్నకేశవరావు ఫిర్యాదు మేరకు ఆదివారం ఆమె హాస్టల్‌లో ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు మాట్లాడుతూ తమకు ఆహారం సరిగా పెట్టడంలేదని, పచ్చడి మెతుకులు, పలుచటి చారుతో చాలీచాలని అన్నం పెడుతున్నారని చెప్పారు. తాము ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే గుర్తు పెట్టుకొని సరిగా అన్నం పెట్టకుండా కొడుతున్నారని ఫిర్యాదు చేశారు. సబ్బులు, నూనె అడిగితే ఇళ్ల దగ్గర కూడా అవి వాడుతున్నారా అని అనుమానిస్తున్నారని చెప్పారు. వార్డెన్ సక్రమంగా ఉండకుండా పక్కన పాఠశాలలోని ఓ ఉపాధ్యాయురాలికి తాళాలు ఇస్తోందని.. వంట మనిషి అన్నం అదనంగా అడిగితే తమను కొడుతోందని చెప్పారు. ఒప్పంద పద్ధతిపై పని చేస్తున్న వార్డ్‌ఉమెన్, స్వీపర్లు తమపై ఫిర్యాదులు చేస్తున్నారని, పౌష్టికాహారం అందజేయడంలేదని తెలిపారు. 150 మంది ఉండగా అంతా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

నీ మనుమరాళ్లనీ ఇలాగే చేస్తావా?

విద్యార్థుల కష్టాలు విన్న డీడీ లక్ష్మీసుధ.. వంట మనిషి బీబీజాన్‌ను పిలిచి మందలించారు. మీ మనుమరాళ్లెతై కొడతావా? సక్రమంగా భోజనం పెట్టకుండా ఏమీ చేస్తున్నావ్? అని మండిపడ్డారు. నా ముందే పిల్లలతో దురుసుగా మాట్లాడుతున్నావని.. ఇక పిల్లలు ఒంటరిగా ఉంటే ఎలా ఉంటావో అర్థం అవుతోందన్నారు. ఉద్యోగం చేయాలని లేదా అని హెచ్చరించారు. హాస్టల్లో విద్యార్థులుంటేనే నీకైనా నాకైనా జీతం వస్తుందని చెప్పారు. ఎలాంటి సమస్యలున్నా తనకు ఫోన్ చేయాలని విద్యార్థినులకు ఆమె నంబర్ ఇచ్చారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ విద్యార్థినులకు న్యాయం జరిగేలా చూస్తానని, చిన్నారులు తమ తల్లిదండ్రులతో మాట్లాడేందుకు రూపాయి కాయిన్‌బాక్స్ ఏర్పాటు చేస్తానని తెలిపారు. వార్డెన్ సుజాతాకు మారి, వంట మాస్టర్లపై చర్యలు తీసుకుంటానని తెలిపారు. కాగా వార్డెన్ సెలవులో ఉన్నారు.

జ్వరాల వల్లాపల్లి



కాలువల్లో పేరుకుపోయిన వ్యర్థాలు, గడ్డి



మంచంపట్టిన అవిశెన రామతులశమ్మ

- 100 మందిపైగా అస్వస్థత
- వైద్యానికి వేలకు వేలు ఖర్చు
- పట్టించుకోని వైద్యారోగ్య శాఖ
- పారిశుద్ధ్యం అధ్వానం

బల్లికురవ: మండలంలోని వల్లాపల్లి గ్రామాన్ని సీజనల్ జ్వరాలు చుట్టుముట్టాయి. బీసీ, ఎస్టీ, ఎస్సీ కాలనీల్లో సైడు కాలువలు, అంతర్గత రహదారిపై బురద నిలిచింది. కాలువల్లో మురుగు పేరుకుపోయింది. దీంతో దోమకాటు ఎక్కువై ప్రతి ఇంట్లో ఒకరిద్దరు మంచం పట్టారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కేవలం 3 కిలో మీర్ల దూరంలో ఉన్నా వైద్యారోగ్యశాఖ పట్టించుకోవటంలేదని గ్రామస్తులు వాపోయారు. వరపర్ల, మేదరమెట్ల, అద్దంకి చికలూరిపేటలోని ప్రైవేటు వైద్యశాలలకు వెళ్లి వేలాది రూపాయలు ఖర్చు చేసుకుంటున్నారు. అవిశెన బాలనాగిరెడ్డి, సీతారావమ్మ, బాదం రామచంద్రరెడ్డి, అవిశెన రామతులశమ్మ, అవిశెన సూర్య ప్రకాష్‌రెడ్డి ఇంజక్షన్‌లు వాడుతున్నారు. కాలువల్లో మురుగు పేరుకుపోయినా పంచాయతీ సిబ్బంది కనీసం బ్లీచింగ్ చల్లడంలేదు. దోమల దెబ్బకు గ్రామస్తులకు నిద్ర కరువైంది. ఫాగింగ్ కూడా చేయలేదు.

పట్టించుకోవటంలేదు



వల్లాపల్లి గ్రామాన్ని జ్వరాలు పట్టి పీడిస్తున్నా వైద్యారోగ్య శాఖ, పంచాయతీ అధికారులు పట్టించుకోవటంలేదు. డబ్బు ఖర్చు చేస్తున్నా జ్వరాలు అదుపులోకి రావటంలేదన్నారు.

– బాదం రామచంద్రారెడ్డి

కాలువలు బాగు చేయండి



గ్రామంలోని అంతర్గత రోడ్డు, సైడు కాల్వల్లో మురుగు నిల్వలు, వ్యర్థాలతో దోమలు దాడి చేస్తున్నాయి. వ్యాధులు ఎక్కువై బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నాం.

– అవిశెన సీతారావమ్మ

నగదు దోపిడీకి ఎక్సైజ్ కానిస్టేబుల్ యత్నం

- గిద్దలూరు రైల్వేస్టేషన్‌లో ఇద్దరితో కలిసి వ్యాపారిపై దాడి
- ముగ్గురిపై కేసు నమోదు చేసిన నంద్యాల జీఆర్‌పీ పోలీసులు

గిద్దలూరు : ఎక్సైజ్ కానిస్టేబుళ్లమంటూ ముగ్గురు యువకులు ఓ కూరగాయల వ్యాపారిని బెదిరించి దోపిడీ చేసేందుకు విఫలయత్నం చేశారు. ఈ సంఘటన స్థానిక రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫాంపై శనివారం రాత్రి జరిగింది. ఎక్సైజ్ కానిస్టేబుల్, అతని ఇద్దరు స్నేహితులపై జీఆర్‌పీ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు.. మండలంలోని పొదలకుంటపల్లెకు చెందిన ఖాశిం కూరగాయల వ్యాపారి. అనంతపురంలో టమోటా రైతులకు నగదు ఇచ్చేందుకు రూ.3 లక్షలతో ఇంటి నుంచి బయల్దేరి స్థానిక రైల్వేస్టేషన్‌కు వచ్చాడు. అక్కడ ఆయన అనంతపురం వెళ్లేందుకు ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ ఎక్కాల్సి ఉంది. రైలు వచ్చేందుకు ఇంకా సమయం ఉండటంతో ఒకటో నంబర్ ప్లాట్‌ఫాంపై ఖాశిం పడుకున్నాడు. పట్టణానికి చెందిన ఆటో డ్రైవర్ బి.రంగస్వామి తొలుత ఖాశిం వద్దకు వెళ్లి ప్లాట్‌ఫాంపై ఎందుకు పడుకున్నావురా.. అంటూ నిద్ర లేపాడు. రైలు కోసం ఉన్నానని చెప్పినా వినిపించుకోకుండా నీ సంచిలో నల్ల కవర్లలో గంజాయి ఉన్నట్లు సమాచారం వచ్చింది.. చూపించురా..అంటూ దురుసుగా మాట్లాడాడు. ఖాశిం తీవ్ర ఆగ్రహంతో నీకేం సంబంధం.. అంటూ నిలదీశాడు. ఇంతలో మురళి అనే వ్యక్తి వచ్చి ఇద్దరూ కలిసి ఖాశింను కొట్టారు. ఆ తర్వాత ఎక్సైజ్ కానిస్టేబుల్ మద్దిరాల వెంకటేశ్వర్లు అక్కడకు వచ్చి ఇంతసేపు ఏంటిరా నీతో మాట్లాడేదంటూ ముగ్గురూ కలిసి దాడి చేశారు. తప్పించుకున్న ఖాశిం.. నేరుగా వెళ్లి ఆర్‌పీఎఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వారి సాయంతో ఎక్సైజ్ కానిస్టేబుల్, అతని ఇద్దరు స్నేహితులను పట్టుకున్నారు. స్థానిక పోలీసులకు సమాచారం అందించగా బీట్ డ్యూటీలో ఉన్న కొమరోలు ఎస్ఐ తన సిబ్బందితో వచ్చి ముగ్గురిని అదుపులోకి తీసుకుని స్థానిక పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఆదివారం ఉదయం స్టేషన్‌కు వచ్చిన స్థానిక ఎస్ఐ కొమర మల్లికార్జున.. రైల్వే స్టేషన్‌లో జరిగిన సంఘటనపై తమకు సంబంధం లేదంటూ ముగ్గురునీ వదిలేశారు. నంద్యాలకు వెళ్లి జీఆర్‌పీ పోలీసులకు ఫిర్యాదు చేసుకోవాలంటూ బాధితుడికి ఆయన ఉచిత సలహా కూడా ఇచ్చారు. బాధితుడు నంద్యాల వెళ్లి జీఆర్‌పీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆ విభాగం ఎస్ఐ నారాయణయాదవ్ తెలిపారు. ఖాశాన్ని వైద్య పరీక్షల కోసం ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లారు.



ఆర్‌పీఎఫ్ పోలీసుల అదుపులో ఉన్న ఎక్సైజ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు



ఖాశింపై దాడికి పాల్పడిన రంగస్వామి, మురళి



బాధితుడు ఖాశిం

ఏడాదిగా గంజాయి ఊసేలేదు..

ఎక్సైజ్ పోలీసులు ఏడాది నుంచి ఒక్క గంజాయి కేసు కూడా నమోదు చేయలేదు. ఇటీవల పోలీసులు రెండు పర్యాయాలు, రైల్వే పోలీసులు ఒక పర్యాయం గంజాయి పట్టుకుని నిందితులను అరెస్టు చేశారు. గంజాయి ఉందంటూ పట్టణంలో వ్యాపారులపై దాడికి దిగి వారిని బెదిరించి నగదు వసూళ్లకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు ఎక్సైజ్ పోలీసులపై పెద్ద ఎత్తున వినవస్తున్నాయి. వారం క్రితం రాచర్ల మండలం అనుములపల్లెలో బెల్ట్ దుకాణంపై దాడి చేసిన ఎక్సైజ్ పోలీసులు నిర్వాహకుల వద్ద రూ.20 వేలు వసూలు చేసినట్లు సమాచారం. మద్యం బాటిళ్లు మీరు తీసుకురాకుండా, తాగే వారినే ఒక్కొక్కటిగా తెచ్చుకుని తాగమని చెప్పుకోండంటూ బెల్ట్‌షాపుల నిర్వాహకులకు సలహాలు ఇస్తున్నట్లు సమాచారం.

కూలీ ఉసురు తీసిన విద్యుదాఘాతం

ఉలవపాడు : రొయ్యల చెరువుల వద్ద పని చేసే యువకుడిని మృత్యువు విద్యుదాఘాతం రూపంలో కబళించింది. ఈ సంఘటన మండల పరిధిలోని పెదపట్టపుపాలెంలో ఆదివారం జరిగింది. వివరాలు.. గ్రామానికి చెందిన పోలంగారి పోలయ్య (38) రొయ్యల చెరువుల వద్ద కూలీగా పనిచేస్తుంటాడు. చెరువు వద్ద మోటార్ వేసేందుకు నడిచి వెళ్తున్న సమయంలో కింద ఉన్న వైరుకు విద్యుత్ సరఫరా అయింది. అది కాలుకు తగలడంతో విద్యుదాఘాతానికి గురై పోలయ్య కిందపడిపోయి అక్కడికక్కడే మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

మనస్తాపంతో దళిత యువకుడి ఆత్మహత్య

– అతడిని చెట్టుకు కట్టేసి కొట్టిన వారిపై అట్రాసిటీ కేసు

మేదరమెట్ల : బాలికను వేధించాడని చెట్టుకు కట్టేసి కొట్టడంతో ఓ దళిత యువకుడు తీవ్ర మనస్తాపం చెంది ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన మండల కేంద్రమైన కొరిశపాడులో ఆదివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. కొరిశపాడు అంబేడ్కర్ నగర్‌కు చెందిన యర్రమోతు సుబ్బారావు కుమారుడు వేణు (18) ఈ నెల 16వ తేదీన తన స్నేహితునితో కలిసి మేదరమెట్ల మిద్దెల డొంక రోడ్డులో వెళ్తున్న బాలికను ఈవ్‌టీజింగ్ చేశాడు. ఇంటికి వెళ్లిన బాలిక.. జరిగిన విషయాన్ని తల్లిదండ్రులతో చెప్పుకుని బాధపడింది. వేణుతో పాటు మరో యువకుడిని బాలిక బంధువులు వెంబడించి పట్టుకున్నారు. స్నేహితుడు పారిపోగా వేణు వారికి చిక్కాడు. బాలిక బంధువులు వేణును చెట్టుకు కట్టేసి కొట్టారు. సమాచారం తెలుసుకున్న తండ్రి సుబ్బారావు వెళ్లి కొడుకును విడిపించుకొచ్చాడు. గడిచిన మూడు రోజులుగా అవమానంతో కుంగిపోయిన వేణు.. తీవ్ర మనస్తాపం చెందాడు. ఇంట్లో నవ్వారుతో దూలానికి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న అద్దంకి సీఐ హైమారావు, ఇన్‌చార్జి ఎస్ఐ సుబ్బరావు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహానికి పంచనామా నిర్వహించారు. అనంతరం పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని అద్దంకి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు వేణును హింసించిన నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.



వేణు మృతదేహం

లారీని ఢీకొన్న తుఫాన్ వాహనం



ధ్వంసమైన తుఫాన్ వాహనం



108లో క్షతగాత్రులు



వాహనం నుంచి క్షతగాత్రులను బయటకు తెస్తున్న స్థానికులు

- ఇద్దరికి తీవ్ర, 11 మందికి స్వల్ప గాయాలు
- క్షతగాత్రుల్లో పెళ్లి కుమారుడు, పెళ్లి కుమార్తె
- వీరిది దర్శి మండలం బొట్లపాలెం
- తిరుమలలో పెళ్లి అనంతరం తుఫాన్ వాహనంలో బయల్దేరిన బంధువులు
- డ్రైవర్ నిద్రమత్తే ప్రమాదానికి కారణం

ఉలవపాడు : ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి వచ్చిన తుఫాన్ వాహనం ఢీకొట్టడంతో అందులో ప్రయాణిస్తున్న ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా 11 మందికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ సంఘటన జాతీయ రహదారిపై ఉలవపాడు దక్షిణ బైపాస్ ధరణి వే బ్రిడ్జి ఎదురుగా ఆదివారం తెల్లవారు జామున జరిగింది. వివరాలు.. దర్శి మండలం బొట్లపాలేనికి చెందిన మక్కెన నాగరాజు, లక్ష్మీతిరుపతమ్మలకు తిరుమలలో వివాహమైంది. ఆ కార్యక్రమానికి బంధువులంతా హాజరయ్యారు. పెళ్లి అనంతరం శనివారం రాత్రి 10 గంటలకు తుఫాన్ వాహనంలో తిరుమల నుంచి బొట్లపాలేనికి బయల్దేరారు. ఉలవపాడు వద్దకు వచ్చే సరికి డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకున్నాడు. ముందు వెళ్తున్న లారీని ఢీకొట్టాడు. తూఫాన్‌లో ప్రయాణిస్తున్న పెళ్లి కుమారుడు, పెళ్లి కుమార్తెకు స్వల్ప గాయాలయ్యాయి. వారితో పాటు వాహనంలో ఉన్న మక్కెన సుబ్బారావు, పోతవరానికి చెందిన నాగరాజులకు తీవ్ర గాయాలయ్యాయి, మక్కెన రమణమ్మ, అంజలి, తేజ, శ్రీనివాసులు, నాగమణి, విజయలక్ష్మి, నవీన్, లక్ష్మితో పాటు డ్రైవర్ రమణారెడ్డిలకు స్వల్ప గాయాలయ్యాయి. వీరిని టంగుటూరు, సింగరాయకొండ 108 వాహనాల్లో రిమ్స్‌కు తరలించారు. మరో ఇద్దరు ఎటువంటి గాయాలు లేకుండా క్షేమంగా బయటపడ్డారు. ముందు వెళ్తున్న లారీ ఆగకుండా వెళ్లిపోయింది. వెనుక బంపర్ పడిపోవడంతో వాహనం కోసం వెతుకుతున్నారు. తుఫాన్ వాహనం డ్రైవర్ నిద్రమత్తు వల్లే ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు. సంఘటన స్థలాన్ని హైవే పోలీసులు, ఉలవపాడు ఏఎస్ఐ మాలకొండయ్య పరిశీలించారు.

నదిలో మునిగి పాలిటెక్నిక్ విద్యార్థి మృతి

అవనిగడ్డ (కృష్ణా జిల్లా) : సరదాగా స్నానానికి వెళ్లిన పాలిటెక్నిక్ విద్యార్థి నీటమునిగి మృతి చెందాడు. ఈ ఘటన స్థానిక పులిగడ్డలో ఆదివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ప్రకాశం జిల్లా పెద్దారవీడు మండలం కర్రోకు గ్రామానికి చెందిన తోపాటి హరిప్రసాద్ (16) దివిసీమ పాలిటెక్నిక్ కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతున్నాడు. అవనిగడ్డలోని కొత్తపేట రోడ్డులో ఉన్న బీసీ కళాశాల విద్యార్థుల వసతి గృహంలో ఉంటున్నాడు. తన స్నేహితులు విజయవాడకు చెందిన దిగమర్రు సాయి, అమరావతికి చెందిన గాలం వెంకటేశ్వరరావు, గుంటూరు జిల్లా వెల్లటూరు మండలం చంపాడుకు చెందిన చర్ల యుగంధర్‌తో కలిసి ఆదివారం మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయానికి వెళ్లారు. తిరిగి వస్తుండగా పులిగడ్డ వార్పు వద్ద ఓఎన్‌జీసీ వేసిన కాజ్‌వే పక్కన కృష్ణానదిలో స్నానం చేయాలనుకున్నారు.



మృతదేహాన్ని బయటకు తీసుకొస్తున్న గజ ఈతగాడు, విద్యార్థులు

రెండుసార్లు లోతుకెళ్లి..

మిత్రులతో కలిసి స్నానానికి వెళ్లిన హరిప్రసాద్.. రెండుసార్లు లోతులోకి వెళ్లి ఒడ్డుకు వచ్చాడు. మిగిలిన వారిని కూడా లోపలకు రమ్మన్నాడు. వారు భయపడటంతో హరిప్రసాద్ ఒక్కడే మరోసారి లోతుకు వెళ్లి స్నానం చేస్తూ అదృశ్యమయ్యాడు. మిగిలినవారు కంగారుపడి రక్షించమని కేకలు వేస్తూ రోడ్డుపైకి వచ్చారు. విషయం తెలుసుకున్న వెంటనే డీఎస్పీ ఖాదర్‌బాషా ఘటన స్థలానికి చేరుకుని గజ ఈతగాళ్లతో గాలించారు. కొద్దిసేపటికి హరిప్రసాద్ మృతదేహం దొరకడంతో ఒడ్డుకు తీసుకొచ్చారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం అవనిగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు ఎస్ఐ మణికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ముగ్గురు వసతి గృహంలో చెప్పకుండానే బయటకు వచ్చినట్లు తెలిసింది.

గుర్తుతెలియని వృద్ధుడి మృతి



వృద్ధుడి మృతదేహం

ఒంగోలు : గుర్తుతెలియని వృద్ధుడు మృతి చెందాడు. ఈ సంఘటన స్థానిక కర్నూల్ రోడ్డు ఫ్లయి ఓవర్ బ్రిడ్జి కింద ఆదివారం తాలూకా పోలీసులు గుర్తించారు. పోలీసుల కథనం ప్రకారం.. సుమారు 60 ఏళ్ల గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహం చామన ఛాయలో ఉంది. గోధుమ రంగు నిండు చేతుల చొక్కా, అదే రంగు లుంగీ ధరించి ఉన్నాడు. తల వెంట్రుకలు, గడ్డం తెల్లగా మాసి ఉన్నాయి. అతడి మరణానికి కారణం తెలియరాలేదని పోలీసులు చెబుతున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, ఎవరైనా మృతుడిని గుర్తుపడితే తాలూకా పోలీసుస్టేషన్ 08592–232407, లేదా తన నంబర్ 9440627122కు సమాచారం ఇవ్వాలని తాలూకా సీఐ గంగా వెంకటేశ్వర్లు తెలిపారు.

మనస్తాపంతో వివాహిత ఆత్మహత్య



యువతి మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ మురళీకృష్ణ

నాగులుప్పలపాడు : కుటుంబంలో ఏర్పడిన కలహాలతో మనస్తాపం చెందిన వివాహిత ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన మండలంలోని అమ్మనబ్రోలులో ఆదివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామంలోని వడ్డెరపాలేనికి చెందిన దుప్పట్ల రమ్యకృష్ణ (24) ఐదేళ్ల క్రితం అదే గ్రామానికి చెందిన శ్రీనును వివాహం చేసుకుంది. ఇంట్లో అత్తాకోడళ్ల మధ్య వివాదం జరిగింది. తీవ్ర మనస్తాపానికి గురైన ఆమె ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఒంగోలు రూరల్ సీఐ మురళీకృష్ణ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం రిమ్స్‌కు తరలించారు.

ఏటా ఉచితంగా ఐదు వేల ప్రతిమలు



దర్శి రూరల్ : పర్యావరణ రక్షణలో భాగంగా దర్శిలోని రోటరీ క్లబ్, లయన్స్ క్లబ్‌లు మట్టి వినాయక ప్రతిమల పంపిణీకి శ్రీకారం చుట్టాయి. ఈ రెండు క్లబ్‌ల ఆధ్వర్యంలో ఏటా ఉచితంగా 5 వేలకు పైగా మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ చేస్తున్నారు. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడం కోసం నాలుగేళ్లుగా రోటరీ, లయన్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్నామని రోటరీ క్లబ్ అధ్యక్షుడు ఎస్.తిరుపతిరెడ్డి పేర్కొన్నారు.

విగ్రహాలు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు(ఫైల్)



రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ(ఫైల్)

క్లబ్ ఉన్నంత కాలం పంపిణీ



వాతావరణ పరిస్థితులు విపరీతంగా మారిపోతున్నాయి. పర్యావరణాన్ని కొంత వరకైనా రక్షించాలనే ఉద్దేశంతో ఏటా 3 వేల మట్టి గణపతి ప్రతిమలు ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. క్లబ్ ఉన్నంతకాలం మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేస్తాం.

– ఎస్.తిరుపతి రెడ్డి, రోటరీ క్లబ్ అధ్యక్షుడు, దర్శి

పర్యావరణ రక్షణకే..



ప్రస్తుతం పర్యావరణం పూర్తిగా దెబ్బతిని, వర్షాలు సరిగా కురవక, పంటలు పండక కరువు ఏర్పడుతోంది. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను వాడడం వల్లే ఇటువంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయి. పర్యావరణాన్ని రక్షించేందుకు మట్టి విగ్రహాలను(2500) ఉచిత పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

– కె.విద్యాసాగర్‌రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు, దర్శి

అనర్థమే..

కళ్లు జిగేల్‌మనే రంగులతో అందంగా కనిపించే వినాయక విగ్రహ...
వెనుక పెను ప్రమాదం పొంచి ఉంది. వినాయక విగ్రహాల తయారీలో ఉప...
ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనాలతో కూడిన రంగుల వల్ల నీరు కలుషితమవు...
రసాయనాలతో తక్షణమే కాకుండా దీర్ఘకాలికంగా దుష్పరిణామాలు ఎదుర...
ఉంటుంది. ప్రస్తుతం గణేశ్ విగ్రహాల తయారీకి వాడుతున్న రంగులు పరిశ్రమల్లో...
ద్వారా తయారు చేసినవి. ఈ రంగుల్లో భార లోహాలైన లెడ్, క్యాడ్మియం, మెరు...
కాల్షియం అధిక మోతాదులో...
నీటిని కలుషితం చేయడం ...
పాటు మానవుల ఆరోగ్యం ...
కాబట్టి రసాయనాలతో రు...
గణేశ్ విగ్రహాలను భక్తులు ...
ద్దని పర్యావరణ ప్రేమికు...
స్వచ్ఛంద సంస్థల నిర్వాహకు...
చేస్తున్నారు. మట్టి గణపతి ...
లను వినియోగించేలా ప్రచ...
రాన్ని ముమ్మరం చేశారు.



మట్టి గణపతులే ముద్దు



పాఠశాలలో ఉచితంగా పంపిణీ చేస్తున్న మట్టి విగ్రహాలు (ఫైల్)

గిద్దలూరు : మట్టి గణపతి విగ్రహాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ.. పర్యావరణ పరిరక్షణలో వారిని భాగస్వాములను చేస్తున్నారు గిద్దలూరు సూర్య స్కూల్ కరస్పాండెంట్ డీజే బ్రహ్మానంద రెడ్డి. 'గత రెండు సంవత్సరాలుగా విద్యార్థులతో మట్టి విగ్రహాలు తయారు చేయించి ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. పర్యావరణాన్ని కాపాడాలన్న ఉద్దేశంతో చిరు ప్రయత్నం చేస్తున్నాం. విద్యార్థులకు మట్టి వినాయక విగ్రహాల తయారీపై అవగాహన కల్పించి, మట్టి ప్రతిమలనే పూజించేలా చేస్తున్నాం.



మట్టి గణపయ్యను తయారు చేస్తున్న విద్యార్థులు

ఖర్చు సొంతం.. ప్రతిమలు ఉచితం



మట్టి గణపతి ప్రతిమలు తయారు చేస్తున్న సుబ్బారావు

అద్దంకి రూరల్ : పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంచడం తన బాధ్యతగా భావించాడు అద్దంకి పట్టణానికి చెందిన యువకుడు గొనుగుండ్ల సుబ్బారావు. సొంత ఖర్చులతో మట్టిని సేకరించి ఏటా 3 వేల వినాయక ప్రతిమలు తయారు చేస్తున్నాడు. ప్రతిమల తయారీని ఆదివారం ప్రాంభించాడు. కొన్నేళ్లుగా పలు స్వచ్ఛంద సంస్థలకు విగ్రహాలు తయారు చేసి ఇచ్చేవాడు. ఈ ఏడాది నుంచి తానే ఉచితంగా పంచాలని సంకల్పించాడు. ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని సుబ్బారావు ఆకాంక్షిస్తున్నాడు.

అవగాహనతోనే ముందడుగు



ఎం. వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యాయుడు



మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలు చూ...

చీమకుర్తి రూరల్ : సహజసిద్ధమైన ప్రకృతిని, పర్యావరణాన్ని కాపాడితే.. అవి మనకు రక్షణగా ఉంటాయంటున్నారు నాయుడుపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు మంచికంటి వెంకటేశ్వరరెడ్డి. వినాయక చవితి సందర్భంగా రసాయనాలతో రూపొందించిన విగ్రహాలతో పర్యావరణం దెబ్బతింటూ.. ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపడం మనం చూస్...
మార్పు రావాలంటే ప్రతి ఒక్కరూ సహజంగా దొరికే బంక మట్టితో వినాయక ...
చేసుకునేలా ప్రోత్సహించాలని వెంకటేశ్వరరెడ్డి చెబుతున్నారు. తన వంత...
గత నాలుగేళ్లుగా నాయుడుపాలెం మండల పరిషత్ ప్రాథమిక పా...
ర్థులకు మట్టితో విగ్రహాలు తయారు చేయడంపై శిక్షణ ఇస్...
విద్యార్థి దశ నుంచే పర్యావరణంపై అవగాహన కల్పి...
పర్యావరణానికి మేలు చేసినవారమవుతామని వెంకటేశ్వరరెడ్డి పేర్కొన్నారు.

ప్రకృతి నేస్తం మట్టి వినాయకులే..



మట్టితో తయారు చేసిన వినాయకుని విగ్రహాలు

మార్కాపురం : మైత్రి రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో గత 8 ఏళ్లుగా మట్టి విగ్రహాలు తయారు చేయించి ప్రజలకు అందిస్తున్నారు. మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తే ప్రకృతికి, ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని సొసైటీ సభ్యులు ఆలోచించి ఆచరణలో పెట్టారు. ఏటా వినాయక చవితికి 500కు పైగా మట్టి ప్రతిమలు తయారు చేయించి ప్రజలకు ఉచితంగా అందిస్తున్నారు.

ప్రకృతికి వరం.. మట్టి వినాయకులు



ప్రకృతికి హాని కలిగించే రసాయనాలను పక్కన పెట్టి మట్టితో వినాయక విగ్రహాలను అందంగా తయారు చేయించి పంపిణీ చేస్తున్నాం. ప్రస్తుతం చాలా మంది వివిధ రంగులతో, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నారు. ఇవి చూసేందుకు బాగానే ఉన్నా, భూమిలో కలిసిపోయేందుకు చాలా ఏళ్లు పడుతుంది. మట్టి విగ్రహాలైతే వెంటనే భూమిలో కలిసిపోయి కాలుష్యం ఏర్పడకుండా ఉంటుంది. **– తడికమళ్ల శివకేశవ, మైత్రి రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ కార్యదర్శి**

సెల్ఫీ విత్ గణేశ

వినాయక చవితి వచ్చేస్తోంది. బొజ్జ గణపయ్య పండుగంటే ఎలా ఉండాలి. ఇక ఊరు వాడా వేడుకలతో అదిరిపోవాలి. ఇప్పుడు సెల్ఫీల ట్రెండ్ నడుస్తోంది కదా.. అలాంటి వారి కోసమే 'సెల్ఫీ విత్ గణేశ'. మీకు నచ్చిన విధంగా మీ ఇంట్లో కానీ, మీ కాలనీ గణేశ్ మండపంలోనో కొలువైన గణేశుడితో సెల్ఫీ దిగి వాట్స్ యాప్ ద్వారా 9010203645 నంబర్‌కు పంపండి. ప్రతి రోజూ మీరు పంపే వాటిలో బెస్ట్ సెల్ఫీలను 'సాక్షి' దినపత్రికలో చూసుకోండి. పర్యావరణ హిత, ప్రకృతి మిత్ర, రసాయన అవశేషాలు లేని విగ్రహాలై ఉండాలి సుమా.. వాటికే ప్రాధాన్యం. సహజ రంగులు, బంకమట్టితో తయారు చేసిన విగ్రహాలతో దిగిన సెల్ఫీలను మాత్రమే పంపండి.



ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల...

ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వినాయక విగ్రహాలకు డిమాండ్ తగ్గుతోంది. కేంద్రం నూతనంగా అమల్లోకి తెచ్చిన జీఎస్‌టీ వల్ల ఒక్కో వినాయక విగ్రహంపై వెయ్యి రూపాయల అదనపు భారాన్ని కొనుగోలుదారులు భరించవలసి వస్తున్నది. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల సైజును బట్టి రూ.5 వేల నుంచి రూ.30 వేల దాకా విక్రయిస్తున్నారు. గత ఏడాది ఇదే సమయానికి 100 విగ్రహాలు విక్రయించిన నెల్లూరు కళాకారులు ప్రస్తుతం 75 మాత్రమే విక్రయించగలిగారు.





సేవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెళ్లూరు వద్ద తయారు చేసిన మట్టి గణపతి విగ్రహాలు



గం గం గణపతి

ప్రజల్లో పర్యావరణ పరిరక్షణ స్పృహ రోజురోజుకూ పెరుగుతుండటం శుభపరిణామం. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో, కృత్రిమ రంగుల రసాయనాలతో తయారయ్యే వినాయక విగ్రహాలు చూడటానికి ఆకర్షణీయంగానే ఉన్నా వాటిలో వాడే పదార్థాలు.. జలచరాలు, జలవనరులకు, పర్యావరణానికి, అంతిమంగా మనుషులకు హానికరంగా పరిణమిస్తుండడంతో బంకమట్టి వినాయక విగ్రహాలకు డిమాండ్ ఊపందుకుంది. – ఒంగోలు కల్చరల్

- పెరుగుతున్న పర్యావరణ పరిరక్షణ స్పృహ
- బంకమట్టి వినాయక విగ్రహాలకు డిమాండ్
- తక్కువ ధరలో అందిస్తున్న సేవ్ ఫౌండేషన్
- వినాయక ప్రతిమల ఉచిత పంపిణీకి ఫ్రెండ్స్ క్లబ్ సన్నాహాలు



...పుతున్న విద్యార్థులు(ఫైల్)

...పై జీఎస్టీ పిడుగు



మట్టి గణపతిపై మనసు

పర్యావరణ సంస్థల చేయూత

ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలకు ప్రత్యామ్నాయంగా బంకమట్టి వినాయక విగ్రహాలు వాడాలని సేవ్ ఫౌండేషన్ లాంటి సంస్థలు ప్రచారం చేస్తున్నాయి. అయితే వాటిని ఎవరు తయారు చేసి అందిస్తారనే ప్రశ్న ఉదయించడంతో సదరు ఫౌండేషన్ నిర్వాహకులే పూనుకుని గత రెండేళ్లుగా 5 అడుగుల బంకమట్టి వినాయక విగ్రహాలను విజయవాడలో తయారు చేసి తెప్పించి కాస్త తక్కువ ధరకే అందజేస్తున్నారు. ఒక్కో విగ్రహాన్ని 6 వేల రూపాయల చొప్పున విక్రయిస్తున్నారు. విగ్రహంతోపాటు ఆరు గజాల ఖాదీ పంచె, కండువా ఉచితంగా ఇస్తున్నారు. జిల్లాలో గత ఏడాది 35 విగ్రహాలను ఈ విధంగా ఏర్పాటు చేశారు. ఈ ఏడాది మాత్రం జిల్లాలోనే బంకమట్టి వినాయక విగ్రహాలను తయారు చేయించే పనికి సేవ్ ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ ఎం.రచన పూనుకుని పెళ్లూరు వద్ద 100 బంకమట్టి విగ్రహాలను కోల్‌కతాకు చెందిన కళాకారులతో తయారు చేయించారు. వీటిని వివిధ కల్యాణ మండపాలు, అపార్ట్‌మెంట్లు, కూడళ్లలో ఏర్పాటు చేయనున్నారు. లయన్స్ క్లబ్, ఒంగోలు ఫ్రెండ్స్ క్లబ్ లాంటి స్వచ్ఛంద సంస్థలు ఈ కృషిలో తమ తోడ్పాటును అందజేస్తున్నాయి. పాఠశాలల విద్యార్థులు కూడా బంకమట్టి వినాయక విగ్రహాలను తయారు చేయాలని ఉత్సాహం చూపుతున్నారు.

ఉచితంగా వినాయక ప్రతిమల పంపిణీ



ఒంగోలు ఫ్రెండ్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా బంకమట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేస్తున్న తాతా బదరీ

లయన్స్ క్లబ్, ఒంగోలు ఫ్రెండ్స్ క్లబ్, శాంతివనం తదితర సేవా సంస్థలు ఏటా చిన్న సైజు బంకమట్టి వినాయక ప్రతిమలను తయారు చేసి ఒంగోలు నగరంలోని ప్రధాన కూడళ్లలో ప్రజలకు ఉచితంగా అందజేస్తున్నాయి. ఈ ఏడాది కూడా ఆ విధంగా అందించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

ఒంగోలులో సైకత గణపతి ఏర్పాటుకు ఏర్పాట్లు

వాలంటరీ ఆర్గజేషన్ నిర్వాహకులు జి.వీరభద్రాచారి స్థానిక అంజయ్య రోడ్డులో 15 అడుగుల ఎత్తు, 4 అడుగుల వెడల్పుతో సైకత గణపతి విగ్రహం ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా సైకత గణపతి ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు వీరభద్రాచారి చెప్పారు.

బంకమట్టి విగ్రహాలకు డిమాండ్



ప్రజల్లో పర్యావరణ పరిరక్షణ స్పృహను పెంపొందించేందుకు కొన్నేళ్లుగా కృషి చేస్తున్నాం. గత ఏడాది 35 విగ్రహాలను తయారు చేయించాం. ఈ ఏడాది ఆ సంఖ్య 100కు పెరిగింది. జిల్లాలోని పలు ప్రాంతాల్లో 5 అడుగుల ఎత్తైన బంకమట్టి వినాయక విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నాం.

– ఎం రచన, సేవ్ ఫౌండేషన్ జిల్లా కన్వీనర్

వినాయక ప్రతిమల ఉచిత పంపిణీకి శ్రీకారం



నగరంలో బంకమట్టి వినాయక ప్రతిమలను ఈ ఏడాది కూడా ఉచితంగా అందించేందుకు శ్రీకారం చుట్టాం. ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది. ప్రజల్లో పర్యావరణ పరిరక్షణ స్పృహ పెంచేందుకు ఫ్రెండ్స్ క్లబ్ తరపున చర్యం చేపడుతున్నాం.

– తాతా బదరీ,
ఒంగోలు ఫ్రెండ్స్‌క్లబ్ అధ్యక్షుడు

ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ బొమ్మలకు ఆదరణ తగ్గింది



రెండుమూడేళ్లుగా వినాయక విగ్రహాలకు డిమాండ్ తగ్గుముఖం పట్టింది. ఆర్డర్లు తగ్గాయి. జీఎస్టీ వల్ల విగ్రహంపై వెయ్యి రూపాయలదాకా భారం పడుతోంది. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు పర్యావరణానికి హాని అనే ప్రచారం కూడా డిమాండ్ తగ్గడానికి ఒక కారణం కావచ్చు. పెద్ద సైజు బంకమట్టి విగ్రహాలను తయారు చేయడం చాలా కష్టం.

– మన్నేపల్లి రామయ్య, విగ్రహాల తయారీదారు

నంద్యాల ఎన్నికల బందోబస్తుకు జిల్లా పోలీసులు

● ఎస్పీతో పాటు 250 మంది పయనం

ఒంగోలు క్రైం : కర్నూలు జిల్లా నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నికకు జిల్లా నుంచి పోలీసులను భారీగా తరలించారు. ఈ నెల 23న జరగనున్న ఎన్నికల కోసం శనివారమే పోలీసు బలగాలను పంపారు. ఎస్పీ భూసారపు సత్య ఏసుబాబు ఆదివారం ఇక్కడి నుంచి బయల్దేరి వెళ్లారు. అటు సీఎం చంద్రబాబు, ఇటు ప్రధాన ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిలు నంద్యాల ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి పోలీసు బలగాలను నంద్యాలకు భారీగా తరలించారు. జిల్లా నుంచి ఎస్పీ బి.సత్య ఏసుబాబుతో పాటు ఆర్మ్‌డ్ రిజర్వ్‌డ్ డీఎస్పీ లక్ష్మీనారాయణరెడ్డి, 11 మంది సీఐలు నంద్యాల వెళ్లారు. సీఐల్లో ఒంగోలు ఒన్‌టౌన్, టూటౌన్ సీఐలు ఎండ్లూరి రామారావు, పి.దేవప్రభాకర్, సింగరాయకొండ సీఐ భీమానాయక్‌తో పాటు మరో ఎనిమిది మంది సీఐలు ఉన్నారు. వీరితో పాటు ఎస్‌ఐలు 20 మంది కూడా ఉన్నారు. ఏఎస్‌ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, మహిళా కానిస్టేబుళ్లు, హోంగార్డులు కలుపుకొని 218 మంది ఉన్నారు. ప్రత్యేక పోలీసు ఆర్మ్‌డ్ రిజర్వు(ఏఆర్)స్పెషల్ పార్టీ బృందాలు కూడా నంద్యాల ఎన్నికల కోసం ఇక్కడ నుంచి తరలి వెళ్లాయి.

సాక్షి క్లాసిఫైడ్స్

Automobiles

DRIVING SCHOOL

■ మహిళ స్కూటీ డ్రైవింగ్ స్కూల్- ఒంగోలు. ట్రాఫిక్‌లో పూర్తి కాన్ఫిడెన్స్‌తో నడిపే వరకు శిక్షణ ఇవ్వబడును. స్వంతగా డ్రైవ్ చేసుకొనుటకు స్కూటీలు అద్దెకివ్వబడును ✆ 86865 07888 [O-595276]

Education

■ డైరెక్ట్:10th, ఇంటర్, డిగ్రీ, PG, M.Phill, Phd, డిప్లొమా, B.Tech, D,B,M.ఫార్మశీ, అడ్మిషన్స్-2017 TTC,B.Ed,UGP.Ed,B.P.Ed,HPT,TPT. 9133510357,9441579357,95333 32611 [G-597388]

దూరవిద్య ద్వారా 10th /ఇంటర్/డిగ్రీ

■ డైరెక్ట్,10th/ఇంటర్‌వన్‌సిట్టింగ్ నాగార్జునయూని॥ ద్వారా B.A, B.Com, B.Sc., M.A.(All), M.Sc (All), B.LiSc, M.LiSc, ఎగ్జామ్స్ Dec-2017 లాస్ట్ డేట్ 31-8-17. ప్రకాశం అకాడమి. Opp: మున్సిపల్ ఆఫీసు, ఒంగోలు. ✆ 70936 21555. [O-595444]

FREE BANK COACHING

■ Uma's Talent Sprint - Ongole వారి వినాయక చవితి మెగా ఆఫర్. ఫ్రీ కోచింగ్ & ఫ్రీ ఆన్‌లైన్ టెస్ట్స్ ఫర్ బ్యాంక్స్ లాస్ట్‌డేట్ 25-8-17 ✆ 96521 71317, 91821 73177 [O-595274]

ఉచిత శిక్షణ

■ AP.Govtద్వారాట్యాలీ,DTP,టైలరింగ్ (స్త్రీలకు) నేర్పించి జాబ్‌కల్పించబడును. టైలరింగ్ నేర్పించబడును. నేర్చుకున్న వారికి కుట్టుమిషన్ ఫ్రీగా ఇవ్వబడును. ఫ్రీ హాస్టల్ + ఫ్రీ భోజనం కలదు. K.K. కంప్యూటర్స్, ఒంగోలు ✆ 99081 54462 [O-595280]

HOME TUTIONS

■ Home Tutions available JEE - Main / Neet by Experienced Faculty For Inter I[st] & II[nd] yr - Phy, Maths, Chem,✆ 81858 52681, 81796 82039 [O-595267]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Real Estate

PLOT FOR SALE

■ చిలకలూరిపేటకు 8 Km, మార్టూరుకు 3 Km, NH-16 (Old NH-5) దగ్గరగా DTCP వారి అప్రూవుడ్ ప్లాట్లు తక్కువ ధరకు అమ్మబడును. లోను/వాయిదాల సౌకర్యం కలదు. Ph: 99499 11691 [G-597394]

BUILDING FOR SALE

■ ఒంగోలు M.M. డొంక మర్రిచెట్టు దగ్గర అక్షర టవర్స్ అపార్ట్‌మెంట్ ప్రక్కన, కార్ పార్కింగ్, 100% వాస్తు (G+1) ఇండిపెండెంట్ హౌసెస్ అమ్మబడును. రెడీటూ ఆక్యూపై. S.S.S. హోమ్స్ ఒంగోలు ✆ 97039 98899, 82470 36376 [O-595271]

TO-LET

■ ఒంగోలులో K.B.రెస్టారెంట్(ఈస్ట్)వెనుక సంతపేట, సాయిబాబా మందిరం దగ్గరగల శ్రీనిధి అపార్ట్‌మెంట్‌లో 4th ఫ్లోర్, రూమ్ నెం.401 ప్లాట్ (3బెడ్‌రూమ్స్) అద్దెకివ్వబడును.✆9949112401 [O-595273]

అద్దెకు కావలెను

■ Looking For 8,000Sft Commercial Space Training Center at Chirala & Narasaraopet ✆ 94934 05931, 98662 76544, 040-40320320 [O-595281]

Services

BUSINESS OFFER

■ శ్రీఅమూల్యమల్టీగ్రెయిన్‌పౌడర్-పౌష్టికాహారంతో మీఆరోగ్యాన్ని,తక్కువపెట్టుబడితోఅధికఆదాయాన్నిసంపాదించుకోవచ్చు. జిల్లాలోని నిరుద్యోగులు M/Fస్వయంగా పరిశీలించుకొని మీ ప్రాంతంలోనే స్వయం ఉపాధి పొందండి ✆ 93473 25700 [O-595278]

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 70366 81069. [B-609466]

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 79933 17340 [B-6190]

■ (Govt.Regd.) బంగారం బ్యాంకులలో మరియు ఏ ఇతర ప్రైవేటు కంపెనీలలో ఉన్నవి విడిపించి కొనబడును. క్యారెట్లును బట్టి రేటు. ఈరోజు ధర చెల్లించబడును. ✆ 96039 41444 [O-595268]

■ Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595421]

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 81421 30517 [B-6185]

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 95739 44799 [B-0059]

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 99088 18688 [B-513]

ASTROLOGY

■ జరిగింది, జరగబోయేది, జరగబోతుంది, ప్రేమ, కోర్టు, కుటుంబ ఏ సమస్యలు ఉన్న ముఖం చూసి జ్యోతిష్యం చెప్పబడును. సంప్ర : రాజు కోయ దొర, ట్రంక్‌రోడ్డు, ఒంగోలు ✆ 97048 34306 [B-0049]

AYURVEDIC

■ దాంపత్య సమస్యా?వివిధ రకమైన మందులు వాడి ఫలితం లేక నిరాశ పడుతున్నారా! మా ఆ యుర్వేద మందులు వాడి చక్కని ఫలితాన్ని పొందగలరు. డయాబెటిక్ పేషెంట్స్‌కి ప్రత్యేకం. 8885808066. [H-693384]

Wanted

■ భైరవ యాడ్స్ నందు ఏజెంట్‌గా పనిచేస్తూ అధిక ఆదాయం పొందండి. మార్కాపురం ఆఫీసు నందు స్టాఫ్ కావలెను. ఏజెన్సీ కావల్సినవారు మరియు పూర్తిసమాచారం కొరకు సంప్ర ✆ 90303 06129 [O-595443]

■ హరిస్క్రీన్స్: స్క్రీన్ ప్రింటింగ్ నేర్పబడును. మరియు నేర్చుకున్న వారికి జీతం యివ్వబడును. ఆసక్తి గల యువతి యువకులు. సంప్ర॥ ✆ 98494 21032, 94918 52432, ఒంగోలు. [O-595440]

■ కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలలో మార్కెటింగ్ చేయుటకు లేడీ సేల్స్ మేనేజర్స్ కావలెను. Age : 18-35 yrs, (P/F Time) మంచి జీతం, వాహన సదుపాయం కలదు. Espionage Technologies ✆ 0866-6624959, 92462 92679 [B-451]

■ నిరుద్యోగ యువతి యువకులకు బ్యాంకింగ్ & ఫైనాన్స్ నందు ట్రైనింగ్ ఇచ్చి, ఉపాధి కల్పించబడును. Q:డిగ్రీ,A:21to28.సంప్ర॥రాజు కాంప్లెక్స్ నెం.16 దిబ్బలరోడ్, ఒంగోలు.✆ 79810 74969 [O-595439]

■ ప్రముఖ E/M స్కూల్ నందు పనిచేయుటకు ప్రైమరీ టీచర్లు, హైస్కూల్ నందు PS, N.S, కంప్యూటర్ తెలుగు టీచర్లు, డ్రైవర్లు, ఆయాలు, వాచ్‌మెన్లు కావలెను. ✆ 77807 79680 [O-595270]

■ మా సంస్థ నందు పనిచేయుటకు ఫుల్‌టైమ్ వర్కర్స్, డ్రైవర్లు, స్టాల్ బాయ్స్, మార్కెటింగ్ స్టాఫ్ కావలెను. ఫ్రీరూమ్ + ఫ్రీభోజనం కలదు. ✆ 93473 25700, 81064 66677 [O-595279]

RAJASTHAN VIDYAPEETH UNIVERSITY
DISTANCE EDUCATION
B.TECH / DIPLOMA
(Civil, Mech, Elect, Comp. Sc, Chem, Automobile, etc.)
MBA/MCA/MSc/BBA/BCA
AUTHORISED STUDY CUM EXAM CENTRE
DEEPTHI ACADEMY
KAKINADA.0884-2369677
98487 37777

■ క్రిష్ రాయల్ గ్రాండ్ హోటల్ ఒంగోలు నందు పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ వెజ్ & నాన్ వెజ్ వంట మాస్టర్స్ కావలెను. సంప్ర॥ ✆ 86396 10304, 91820 32963, 88971 75381 [O-595432]

■ సిస్టమ్స్ గ్రూప్ కం॥ నందు పనిచేయుటకు 37మంది కావలెను. వ: (18-30), అ: (10th - P.G.) సంపా: 9000 - 20,000/-. Cont: రజని. 90323 23256, 73962 73787 [V- 353]

■ OMS కంపెనీలో పనిచేయుటకు 9th, 10th, ఇంటర్ చదివిన యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం. ఫీజులు లేవు. ఉచిత వసతి. ✆ 70138 15169 [G-945]

■ ఉద్యోగాలు: మీ సొంత జిల్లా మండలాల్లో D.O ఉద్యోగాలకై 10th to డిగ్రీ గల స్త్రీ/పు॥ కావలెను. జీతం 8500వేలు వెంటనే ఫోన్/ మీ పూర్తి అడ్రస్ SMS చేయండి. శ్రీనివాస గ్రూప్స్ వరంగల్ సెల్: 7893866238 [WA-545]

■ NMR రిసార్ట్స్ & డెవలపర్స్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ స్టాఫ్ M/F కావలెను. అ:8thఆపైనా, మంచి జీతం సంప్ర✆8977334757, 9640015088 [G-597422]

■ ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు చదువుతో నిమిత్తం లేకుండా మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ M/F కావలెను. ఆకర్షణీయమైన జీతం + కమీషన్ ఇవ్వబడును. సంప్ర:94907 89174, 91332 95777 [G-597421]

■ 7th to డిగ్రిపాస్/ఫెయిల్ అయిన 18 మంది స్త్రీ/పురుషులకు మా కంపెనీలో ఉద్యోగాలు కలవు. జీతం 9000/- బోనస్ 3500/- + ఫ్రీరూమ్. 29 సం॥లోపు వారు సం॥ సింధు ప్రమోషన్స్ జిల్లా కోర్టు ఎదురుగా ఒంగోలు. 90006 86861 [R-840479]

■ గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు శుభవార్త. మా కంపెనీ నందు పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను. అ: 10thఆపైన, వ:18 నుండి. సంప్ర॥ 95811 27014, 75697 12197 [G-611918]

■ మీ ఇంటి దగ్గరే ఉండి LIC మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయడానికి 10 మంది కావలెను. www.myoffertunity.in ✆ 73301 38793 [B-0060]

■ Wanted Teachers to 1[st] to 7[th] Classes Hindi, P.E.T & Kerala Teachners for E/M. Sri Ram School, Sri Nagar, 2nd Line, Ongole. ✆ 98491 07773, 282205. [O-595269]

వివరాలకు సంప్రదించండి :
క్లాసిఫైడ్స్ :
ఒంగోలు
90102 02856
90102 02762

రిమ్స్ సర్జన్ వెంకయ్యకు సత్కారం

● గౌరవించిన రాష్ట్ర శస్త్రచికిత్స సంఘం



సంఘ సభ్యుల నుంచి జ్ఞాపిక అందుకుంటున్న రిమ్స్ డాక్టర్ వెంకయ్య

ఒంగోలు సెంట్రల్: ఒంగోలు రిమ్స్ శస్త్రచికిత్సల వైద్య నిపుణుడు డాక్టర్ ఎం. వెంకయ్యను రాష్ట్ర శస్త్రచికిత్స సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గుంటూరులో సన్మానించారు. గుంటూరులో గత రెండేళ్లుగా శస్త్ర చికిత్సలపై రాష్ట్ర సదస్సును నిర్వహిస్తున్నారు. కాగా డాక్టర్ వెంకయ్య ఏపీ, తెలంగాణ, అస్సోం రాష్ట్రాల్లో కుటుంబ సంక్షేమ శస్త్రచికిత్సలు, సాధారణ శస్త్రచికిత్సలు, గైనిక్ శస్త్రచికిత్సలను గ్రామీణ గిరిజనలు, హెచ్‌ఐవీ రోగులకు విజయవంతంగా నిర్వహించారు. దాదాపు లక్షకు పైగా శస్త్ర చికిత్సలను నిర్వహించడం విశేషం. ఈ సేవలకు గాను గుంటూరు వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. సుబ్బారావు, వెంకయ్యను షీల్డుతో సన్మానించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు డాక్టర్ భాస్కరరావు, కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసరావు, శస్త్రచికిత్సల వైద్య నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

'ఆహారం-ఆరోగ్యం' పుస్తకావిష్కరణ



ఆవిష్కరిస్తున్న పాల్గొన్న సాహిత్యరంగ ప్రతినిధులు

ఒంగోలు కల్చరల్: తీసుకునే ఆహారానికి ఆరోగ్యానికి సన్నిహిత సంబంధం ఉందని ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా పరిరక్షించుకునేందుకు కృషి చేయాలని డాక్టర్ జి.వి పూర్ణచంద్ పేర్కొన్నారు. స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జిల్లా రచయితల సమాఖ్య ఆధ్వర్యంలో డాక్టర్ జి.వి పూర్ణచంద్ రచించిన 'ఆహారం-ఆరోగ్యం' పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. నవ్యాంధ్ర రాష్ట్ర రచయితల సంఘం అధ్యక్షురాలు సీహెచ్ కళావతి, కృష్ణా జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు తదితరులు ప్రసంగించారు. నిర్వాహకులను అభినందించారు. జిల్లా రచయిత్రుల వేదిక నిర్వాహకురాలు టి. అరుణ పుస్తకాన్ని ఆవిష్కరించగా డాక్టర్ గుమ్మా సాంబశివరావు సమీక్ష నిర్వహించారు. ప్రముఖ సాహిత్యవేత్త విహారికి పుస్తకాన్ని అంకితం చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సజ్జా మధుసూదనరావు, సమాఖ్య అధ్యక్షుడు నూనె అంకమ్మరావు, ప్రధాన కార్యదర్శి కుర్రా ప్రసాదబాబు, మిడసల మల్లికార్జునరావు, డాక్టర్ సంతవేలూరి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. నిర్వాహకులు అతిథులను ఘనంగా సన్మానించారు.

అమల్లోకి సెమిస్టర్ విధానం

● అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ శర్మ కాలేజీ సెంటర్ కోఆర్డినేటర్



మాట్లాడుతున్న కోఆర్డినేటర్

ఒంగోలు: విజ్ఞానంతో పాటు ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా తమ విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండే సెమిస్టర్ విధానాన్ని ఈ ఏడాది నుంచి అమలు చేస్తున్నామని అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ శర్మ కాలేజీ స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ కె.గంగాధరరావు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక శర్మ కాలేజీ స్టడీ సెంటర్ ఆవరణలో జిల్లాలోని అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ల అకడమిక్ కౌన్సిలర్లకు చాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టం గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రభుత్వం, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఈ ఏడాది డిగ్రీలో చేరే విద్యార్థులు చాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టం ద్వారానే సబ్జెక్టుల్ని ఎంపిక చేసుకోవాల్సి ఉంటుందన్నారు. గతానికి భిన్నంగా డిగ్రీ మొదటి సంవత్సరంలోనే బీఏ, బీకాం, బీఎస్సీ సబ్జెక్టుల్ని ఎంచుకోవాలన్నారు. సబ్జెక్టుల ఎంపికలో విద్యార్థులకు సంపూర్ణ స్వేచ్ఛ ఉంటుందని, సెమిస్టర్ విధానం వల్ల విద్యార్థికి సిలబస్ భారం తగ్గుతుందన్నారు. ఏడాదికి బదులు ఆరునెలలకు ఒకసారి పరీక్షలకు హాజరయ్యేందుకు అవకాశం ఉన్నందున సిలబస్ ఎప్పటికప్పుడు పూర్తిచేసుకునే సౌలభ్యం ఉంటుందని తెలిపారు.

డిగ్రీ, పిజీ అడ్మిషన్ల గడువు 24 వరకే..

డిగ్రీ , పిజీ అడ్మిషన్ల గడువు ఈనెల 24వ తేదీ వరకు మాత్రమే అని కోఆర్డినేటర్ గంగాధరరావు తెలిపారు. బీఏ, బీకాం, బీఎస్సీ , ఎంఏ, ఎంకాం, ఎంఎస్సీ, ఎంబీఏ, పలు డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సులకు అడ్మిషన్లు జరుగుతున్నాయని, యూనివర్సిటీలో ఉన్న కోర్సుల గురించి కూడా అన్ని వర్గాల్లో అవగాహన కల్పించాల్సిన నైతిక బాధ్యత కౌన్సెలర్లపైనే ఉందన్నారు. ఈనెల 24వ తేదీలోపు ఎటువంటి అపరాధరుసుము చెల్లించకుండా అడ్మిషన్ పొందవచ్చన్నారు.

ఆశాజనకంగా కంది సాగు..!

ఒంగోలు టూటౌన్ :

- వ్యవసాయ పనుల్లో రైతులు నిమగ్నం
- 90 వేల హెక్టార్లకు పెరిగిన ఖరీఫ్ సాగు

జిల్లాలో ఖరీఫ్ సందడి ఊపందుకుంది. ఇటీవల కురిసిన వర్షాలతో భూములు పదునెక్కాయి. సాగుకు అనుకూలంగా ఉండటంతో విత్తనాల కొనుగోలు ముమ్మరమయింది. ఇప్పటి వరకు అంతంత మాత్రంగా ఉన్న ఖరీఫ్ సాగు ఒక్కసారిగా ఊపందుకుంది. కేవలం 19 శాతం మాత్రమే సాగయిన పంటలు ప్రస్తుతం వర్షాలు పడటంతో 40 శాతానికి సాగు పెరిగింది. ముఖ్యంగా రైతులు కంది సాగుపై ఆసక్తి చూపిస్తున్నారు. ఈ సీజన్‌లో 64,500 హెక్టార్లలో సాగు లక్ష్యంగా కాగా ఇప్పటికే 44,000 వేలహెక్టార్ల వరకు కంది సాగయినట్లు వ్యవసాయశాఖ గణాంకాలు చెబుతున్నాయి. లక్ష్యం కంటే అదనంగా సాగయ్యే అవకాశం ఉందని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం కంది విత్తనాలు వ్యవసాయ శాఖ వద్ద 4, 200 క్వింటాళ్లు ఉన్నాయి. వాటిని రెండు నెలలుగా రైతులకు మండల కేంద్రాల్లో సరఫరా చేస్తున్నారు. ఇంకా బయట మార్కెట్‌లో కూడా రైతులు కొనుగోలు చేస్తున్నారు. కందితోపాటు పత్తి సాగు పెరిగే అవకాశం ఉంది. మొత్తం ఖరీఫ్‌లో 57,000 హెక్టార్ల సాగు లక్ష్యం అయితే ఇప్పటి వరకు 18వేల హెక్టార్లకు పైగానే సాగయింది. వర్షాలు పడటంతో పత్తిసాగుపై రైతులు ఆసక్తి చూపిస్తున్నారు. మొత్తం జిల్లాలో 2.35 లక్షల హెక్టార్ల సాగు లక్ష్యంగా వ్యవసాయ శాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది. అందుకు అనుగుణంగానే రాయితీ విత్తనాలు.. ఎరువులను సిద్ధం చేశారు. రెండు నెలలుగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నా కొన్ని మండలాల్లో రైతులకు వ్యవసాయశాఖ అధికారులు విత్తనాలు సరఫరా చేస్తూనే ఉన్నారు. ప్రస్తుతం అన్ని మండలాల్లో రాయితీ విత్తనాలు సరఫరా చేస్తున్నామని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు.

అందుబాటులో ఉన్న సూక్ష్మ పోషకాలు

4, 500 టన్నుల సూక్ష్మపోషకాలను అందుబాటులో ఉంచారు. జింక్ 818 టన్నులు, బోరాన్ 42 టన్నులు, జిప్సం 3, 900 టన్నులు ఈ ఏడాది ఖరీఫ్‌లో రైతులకు సరఫరా చేయనున్నారు. కొత్తగా మెగ్నీషియం, ఇనుము సూక్ష్మధాతు లోపాల ఎరువులు కూడా అందజేయనున్నారు. ఈ సారి వీటిని బయోమెట్రిక్ విధానం ద్వారా విత్తనాలను సరఫరా చేస్తున్నారు. ఆధార్ సంఖ్య ఆధారంగా విత్తన పంపిణి చేస్తున్నారు.

విత్తనాలు

జనుము 3,500 క్వింటాళ్లు, దహించు విత్తనాలు 2, 500 క్వింటాళ్లు, పిల్లిపెసర 3 వేల క్వింటాళ్లు, వేరుశనగ 4 వేలు, నువ్వులు 500, కందులు 4, 200 క్వింటాళ్లు, మినుములు 3, 800, పచ్చ పెసర 2,100 క్వింటాళ్లు, జొన్నలు 150 క్వింటాళ్లు, సజ్జలు 500 క్వింటాళ్లు, మొక్క జొన్న 300 క్వింటాళ్లు అందుబాటులో ఉన్నాయి. జీలుగ విత్తనాలు కిలో రూ.40 కాగా రైతులు రూ.10 చెల్లిస్తే సరిపోతుంది. జనుము విత్తనాలు కిలో రూ.55.90 కాగా రైతులు రూ.13.95 చెల్లించాల్సి ఉంది. పిల్లిపెసర కిలో రూ.114 కాగా రైతులు రూ.28.50 చెల్లిస్తే సరిపోతుంది. భూసార పరీక్షల ఆధారంగా ప్రతి రైతుకి 50 శాతం రాయితీపై గరిష్ఠంగా ఐదు ఎకరాల వరకు సూక్ష్మ పోషకాలను అందజేస్తారు. ఇప్పటి వరకు కొన్ని విత్తనాలు, ఎరువుల సరఫరా చేశారు. జిప్సం కూడా ఉచితంగా రైతులకు ఇస్తున్నారు.


కంది పంట

రెండంకెల వృద్ధి సాధించేందుకు చర్యలు

ఈ ఏడాది రెండంకెల వృద్ధిలో భాగంగా 15.7 శాతం వృద్ధి రేటు పంటలలో సాధించాలనే లక్ష్యంగా ప్రణాళిక రూపొందించారు. భూమిలోపాలను తెలుసుకునేందుకు 47, 645 మట్టినమూనాలను వ్యవసాయశాఖ సేకరించింది. వాటిని పరీక్షించి వాటి ఫలితాల ఆధారంగా భూసార కార్డులు అందజేస్తున్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా రైతులకు పంటలపై అవగహన కల్పిస్తున్నట్లు వ్యవసాయశాఖ జేడీ తెలిపారు. రెండెంకెల వృద్ధి సాధించే దిశగా చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు.

సమ్మె నేపథ్యంలో ప్రత్యామ్నాయ చర్యలు

ఒంగోలు : దేశవ్యాప్తంగా గ్రామీణ డాక్ సేవక్(జీడీఎస్)లు సమ్మెలో ఉన్నందువల్ల గ్రామీణ ప్రాంతాల్లోని వినియోగదారులకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఒంగోలు తపాలాశాఖ సీనియర్ సూపరింటెండెంట్ టి.ఏ.వి శర్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 16 నుంచి జీడీఎస్‌లు సమ్మె చేస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లోని వినియోగదారులు సేవింగ్స్, రికరింగ్ డిపాజిట్ ఖాతాదారులు, తపాలా జీవిత బీమా పాలసీదారులు తమకు దగ్గరలో ఉన్న సబ్‌పోస్టు ఆఫీసుల్లో ఆన్‌లైన్ సీబీఎస్ ఫినాకిల్ సిస్టం ద్వారా లావాదేవీలు జరుపుకోవచ్చన్నారు. రిజిస్టర్ ఆర్టికల్స్, మనీ ఆర్డర్లు మొదలైన ముఖ్యమైన సేవలను గ్రామీణ తపాలా ఆఫీసులకు సంబంధించి సబ్ పోస్టాఫీసుల్లో తగిన గుర్తింపు పత్రాలను చూపించి తీసుకోవాలని సూచించారు.

రాజీవ్‌గాంధీకి ఘన నివాళి


రాజీవ్ గాంధీకి నివాళులర్పిస్తున్న నాయకులు

ఒంగోలు టూటౌన్ : మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని స్థానిక కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజీవ్‌గాంధీ దేశ ప్రధానిగా ఉండి బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఎనలేని సేవలు అందించారని వక్తలు కొనియాడారు. 73, 74వ రాజ్యాంగ సవరణననుసరించి పంచాయతీ సర్పంచ్‌లకు చెక్ పవర్ కల్పించిన ఘనత రాజీవ్ గాంధీదేనని గుర్తు చేశారు. కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి యాదాల రాజశేఖర్, గాదె లక్ష్మారెడ్డి, పీసీసీ కార్యదర్శి ఐఎన్‌టీయూసీ నేత రామస్వామి, సుదర్శి రవి, పాలడుగు శ్రీను, చిన్నారావు, గోనే అంకయ్య, ఏసుపోగు దావీదు, శ్రీహరి, రఫీ, ఖాన్ పాల్గొన్నారు.

హామీలు అమలు చేయడంలో విఫలం

రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఝాన్సీ


మాట్లాడుతున్న విజయకుమార్

ఒంగోలు టౌన్ : కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని టీడీపీ ఎన్నికల సమయంలో రైతులు, రైతు కూలీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారని రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సింహాద్రి ఝాన్సీ ధ్వజమెత్తారు. రైతు కూలీల సమస్యలపై ఉద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక ఈమనిపాలెంలో నిర్మించిన జిల్లా రైతు కూలీ సంఘం (తరిమెల నాగిరెడ్డి) భవనాన్ని ఆదివారం ఆమె ప్రారంభించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ఏఐఎఫ్‌టీయూ(న్యూ) నాయకుడు డీవీఎన్ స్వామి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చట్టసభలను, ఎన్నికలను కూడా పోరాట వేదికలుగా ఉపయోగించుకున్న మార్క్సిస్టు, లెనినిస్టు మేధావిగా నాగిరెడ్డి చరిత్రలో నిలిచిపోయారన్నారు. తరిమెల నాగిరెడ్డి పేరుతో ఏర్పాటు చేసిన రైతు కూలీ సంఘం కేంద్రాలు ప్రతి పట్టణంలో ఏర్పాటు కావాలని ఏఐఎఫ్‌టీయూ(న్యూ) జాతీయ అధ్యక్షుడు గుర్రం విజయకుమార్ పిలుపునిచ్చారు. ప్రజాతంత్ర, హేతువాద భావజాలాలను పెంపొందించే కేంద్రంగా విరజిల్లాలన్నారు. రాష్ట్రంలోని టీడీపీ పోలవరం ప్రాజెక్టు పరిధిలో అర్హులైన పేదలకు నష్టపరిహారం ఇవ్వకుండా భూస్వాములకు ఇస్తుందని విమర్శించారు. రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ లలితకుమారి మాట్లాడుతూ జిల్లాలోని రైతులు, రైతు కూలీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఈదర హరిబాబు, చిన్నతరహా గ్రానైట్ పరిశ్రమల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యర్రంనేని కోటేశ్వరరావు, భవన నిర్మాణ కమిటీ నాయకుడు పంగులూరి గోవిందయ్య, జిల్లా అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు చుండూరి రంగారావు, సుపరిపాలన వేదిక నాయకులు టీ గోపాల్‌రెడ్డి, షంషీర్‌అహ్మద్, సీపీఎం జిల్లా కార్యదర్శి జాలా అంజయ్య, సీపీఐ నాయకుడు ఉప్పుటూరి ప్రకాశరావు, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎంఎల్) నాయకుడు కొంగర నరసింహం తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు మేనేజర్లు సెలవులు తీసుకోవద్దు

లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వరరావు

ఒంగోలు : జిల్లాలోని అన్ని బ్యాంకుల బ్రాంచి మేనేజర్లు రానున్న పది రోజులు సెలవులు తీసుకోవద్దని లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రుణమేళాకు సంబంధించిన ఈనెల 18న జరిగిన సమావేశంలో ఈమేరకు జిల్లా కలెక్టర్ సూచించారని, ఒక వేళ అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు కూడా తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారన్నారు. ఎంపీడీఓలు, నగరపాలక సంస్థ కమిషనర్లు ఈనెల 21న సెలక్షన్ కమిటీ సభ్యులతో ముందస్తు సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. 23న ఎస్టీ, మైనార్టీ, 24న బీసీ, కాపు, 28న ఎస్సీ అభ్యర్థులు ఎవరైతే ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారో వారందరితో సమావేశం నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. ఎంపిక జరిగిన 72గంటల్లోగా బ్రాంచి మేనేజర్ సంతకంతో జాబితాను ఆన్‌లైన్‌లో ఉంచాలన్నారు. ఈనెల 31న లబ్ధిదారుల రుణ, పొదుపు ఖాతాలను బ్యాంకుల ద్వారా తెరిచి సెప్టెంబర్ 15వ తేదీతో సబ్సిడీ విడుదల చేయించాలని ఆదేశించారు. సెప్టెంబర్ ఆఖరి నాటికి గ్రౌండింగ్ పూర్తి చేయించాలన్నారు. అక్టోబరు 10వ తేదీ నుంచి జియోట్యాగింగ్, థర్డ్‌పార్టీ వెరిఫికేషన్ చేయాల్సి ఉంటుందన్నారు. బ్యాంకు ఏరియా రెండు మూడు మండలాల్లో ఉన్నట్లయితే మేనేజర్లు ముందుగా ఉన్నతాధికారులతో మాట్లాడుకొని డిప్యుటేషన్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. 2014-15, 2015-16, 2016-17 ఆర్థిక సంవత్సరాల్లో సబ్సిడీ విడుదలైన లబ్ధిదారులకు ఈనెల 31వ తేదీలోగా గ్రౌండింగ్ పూర్తిచేసి యుటిలైజేషన్ సర్టిఫికేట్‌లను సంబంధిత కార్పొరేషన్ ఈడీలకు అందించాలన్నారు.

సామాన్య ప్రజల జీవన ప్రమాణాలు దిగజార్చారు

– సీపీఎం జిల్లా కార్యదర్శి పూనాటి ధ్వజం


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

ఒంగోలు టౌన్ : కేంద్రంలో నరేంద్రమోదీ, రాష్ట్రంలో చంద్రబాబు మూడున్నరేళ్ల పాలనలో సామాన్య ప్రజల జీవన ప్రమాణాలను దిగజార్చారని సీపీఎం జిల్లా కార్యదర్శి పూనాటి ఆంజనేయులు ధ్వజమెత్తారు. అదే సమయంలో కార్పొరేట్ శక్తుల ఆస్తులు వందరెట్లు పెరిగి అందనంత ఎత్తుకు ఎదిగారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై సోమవారం నుంచి ప్రచారోద్యమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రచారోద్యమానికి సంబంధించి కరపత్రాలను స్థానిక సుందరయ్య భవన్‌లో ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం పూనాటి మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకూ పెరిగిపోతుందన్నారు. ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తామని నరేంద్రమోదీ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చారని, ఇప్పటివరకు కేవలం 10వేల 250పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్లు ఇచ్చారన్నారు. రాష్ట్రంలో ఇంటికో ఉద్యోగం, అప్పటివరకు నిరుద్యోగ భృతి చెల్లిస్తానని ప్రకటించిన చంద్రబాబు ఇంతవరకు ఆ దిశగా చర్యలు తీసుకోలేదని విమర్శించారు. రాష్ట్రంలో లక్షా 42వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. దేశంలో ఏటా 14వేలమంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గిట్టుబాటు ధరలు లేక వందకు తొంభై మంది అప్పులపాలవుతున్నారన్నారు. 2013 భూసేకరణ చట్టానికి పాలకులు తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారన్నారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ చట్టాన్ని తీసుకురావడంలో పాలకులు విఫలమైనారన్నారు. సీపీఎం కేంద్ర కమిటీ పిలుపుమేరకు ప్రభుత్వాల చర్యలను ఎండగడుతూ ప్రచారోద్యమం నిర్వహిస్తున్నట్లు పూనాటి వెల్లడించారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకుడు జాలా అంజయ్య, నగర కార్యదర్శి జీవీ కొండారెడ్డి పాల్గొన్నారు.

జిల్లాలో 17ప్రాంతాల్లో వర్షాలు

ఒంగోలు టౌన్ : జిల్లాలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. 17 ప్రాంతాల్లో ఆదివారం నమోదైన వర్షపాత వివరాలు. కొత్తపట్నం 4.8, పొదిలి 4.8, సింగరాయకొండ 4.6, దొర్నాల 4.4, టంగుటూరు 4.2, పర్చూరు 3.2, కందుకూరు 3.2, ముండ్లమూరు 2.6, త్రిపురాంతకం 2.2, మద్దిపాడు 2.0, మార్కాపురం 1.4, చీమకుర్తి 1.2, చీరాల 1.2, జరుగుమల్లి 1.2, దర్శి 1.2, పెద్దారవీడులో 1.0మిల్లీమీటర్ల వర్షం కురిసింది. ఆగస్టులో 107మిల్లీమీటర్ల సగటు వర్షానికిగాను ఇప్పటివరకు 101.9మిల్లీమీటర్లు నమోదైంది.

ఒంగోలుకు రెండవ ఈఎస్ఐ ప్యానెల్ క్లినిక్

ఒంగోలు సెంట్రల్ : ఒంగోలుకు రెండవ ఈఎస్ఐ ప్యానెల్ క్లినిక్‌ను మంజూరు చేస్తున్నట్లు ఈఎస్ఐ డైరక్టర్ డాక్టర్ రమేష్ హామీ ఇచ్చినట్లు ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ సభ్యుల సంక్షేమ సంఘ అధ్యక్షుడు నాగరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంఘం ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా జరిగిన నిరశన దీక్షకు రాష్ట్ర ఈఎస్ఐ అధికారులు స్పందించినట్లు తెలిపారు. రెండు రోజుల్లో రెండవ ప్యానెల్ క్లినిక్‌ను మంజూరు చేస్తామన్నారు. 2013 నుంచి పెండింగ్‌లో ఉన్న రీయింబర్స్‌మెంట్ బిల్లులను డిసెంబర్ లోగా పరిష్కరిస్తామన్నారు. ఈఎస్ఐ వైద్యంపై సభ్యులకు సోమవారం ఒంగోలులో అవగాహనా సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ఆర్టీసీ బస్సుపై రాయితో దాడి

- పగిలిన అద్దం..భీతిల్లిన ప్రయాణికులు
- విచారించిన తాలూకా పోలీసులు
- గంటకు పైగా ఆగిన విశాఖపట్నం వెళ్లాల్సిన ఆర్టీసీ బస్సు

ఒంగోలు క్రైం: నగరంలోని పాత గుంటూరు రోడ్డులో పోతురాజు కాలువ సమీపంలో ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో ఆర్టీసీ బస్సుపై రాయితో దాడి చేశారు. తిరుపతి నుంచి విశాఖపట్నం వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఒంగోలు బస్టాండ్‌కు వచ్చి పాత గుంటూరు రోడ్డు లోగుండా ఉత్తర బైపాస్ రోడ్డులోకి వెళ్తోంది. ఈ సమయంలో పోతురాజు కాలువ సమీపంలో పొదిలి పోలీస్‌స్టేషన్‌లో అరెస్ట్ వారంట్లు పెండింగ్ ఉన్న నాగరాజు అనే వ్యక్తి ఒక్కసారిగా రాయితో ఆర్టీసీ బస్సుపై దాడి చేశాడు. దీంతో ఆర్టీసీ బస్సు సైడ్ అద్దం పగిలింది. ఆ శబ్దానికి బస్సులోని ప్రయాణికులు భీతిల్లిపోయారు. వెంటనే ఆర్టీసీ డ్రైవర్ బస్సును ఆపేశాడు. ప్రయాణికులంతా బస్సులో నుంచి కిందకు దిగారు. ప్రయాణికులతో పాటు ఆర్టీసీ సిబ్బంది రాయి విసిరిన వ్యక్తిని గుర్తించి పట్టుకున్నారు. అయినా అతను ఏ మాత్రం చలించకుండా ఆర్టీసీ డ్రైవర్‌తో పాటు ప్రయాణికులను సైతం బెదిరింపు ధోరణికి దిగాడు. ఈలోగా స్థానికులు ఒంగోలు తాలూకా పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రయాణికులు, స్థానికులను అడిగి సమాచారం తెలుసుకున్నారు. అయితే ఈ లోగా బస్సుపై దాడికి పాల్పడిన వ్యక్తి అక్కడనుంచి పారిపోయాడు. దీంతో విశాఖపట్నం వెళ్లాల్సిన బస్సు గంటకు పైగా ఆగిపోయింది. ప్రయాణికులు తొందర చేయడంతో డ్రైవర్ బస్సును తీసుకుని సంఘటనా స్థలం నుంచి వెళ్లిపోయాడు. డ్రైవర్ నుంచి సమాచారం తీసుకున్న పోలీసులు నాగరాజు కోసం గాలిస్తున్నారు. పోతురాజు కాలువ పక్కన వాహనాల నంబర్లు ఆట ఆడుతుండటంతో అనుకున్నట్లుగా అతనికి అనుకూలమైన నంబర్ వాహనం రాకపోవడంతో అసనహానానికి గురై రాయితో దాడి చేసినట్లు సమాచారం. ఆ కోణంలో తాలూకా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

పట్టించుకోకుంటే ప్రమాదమే..!

- సమ్మర్ స్టోరేజీ ట్యాంకు పక్కనే సెప్టిక్ ట్యాంకుల వ్యర్థాల డంపింగ్
- చోద్యం చూస్తున్న నగరపాలక సంస్థ అధికారులు
- అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు





చెరువుకట్టకు పశ్చిమాన సెప్టిక్ ట్యాంకు వ్యర్థాలు..

ఒంగోలు:

'స్వచ్ఛ ఒంగోలు' అంటూ నగరపాలక సంస్థ అధికారులు ప్రకటనలు ఇవ్వడం తప్ప ఆ దిశగా తీసుకున్న చర్యలు శూన్యమనే చెప్పాలి. నగరంలో వీధుల సంగతి పక్కనపెడితే నగరానికి నీటి సరఫరా సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల పక్కన పెద్ద ఎత్తున వ్యర్థాలను డంపింగ్ చేస్తున్నా నగరపాలక సంస్థ అధికారులు మాత్రం ఏం పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. స్థానిక సమ్మర్‌స్టోరేజీ ట్యాంకు వన్ వద్ద నిత్యం వాకింగ్‌కు వెళ్లే వారు దీనిపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల పక్కనే ఇంత ఎత్తున వ్యర్థాలు డంపింగ్ చేస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై అధికారుల తీరును తప్పు పడుతున్నారు. వెంటనే దీనిపై చర్యలు తీసుకోకుంటే ట్యాంకుల్లోకి సీపేజ్ వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఎవ్వరూ పట్టించుకోవడంతోనే..

సెప్టిక్ ట్యాంకు వ్యర్థాలను తొలుత హైవేకు దగ్గరలోను, ట్యాంకుకు కాస్త దూరంలోనూ డంప్ చేసేవారు. అయితే దీనిపై ఎవరూ ప్రశ్నించకపోవడంతో వారు యథేచ్ఛగా ట్యాంకుల పక్కనే డంపింగ్ చేస్తున్నారు. ఇలాగైతే స్వచ్ఛ ఒంగోలు ఎలా సాధ్యమని ప్రశ్నిస్తున్నారు. వెంటనే వ్యర్థాలు డంపింగ్ చేయకుండా చర్యలు తీసుకుని చెరువును చుట్టూ అభివృద్ధిచేపట్టాలని వాకర్స్ ఆంధ్రాబ్యాంకు రిటైర్డ్ మేనేజర్ ఎస్.జాన్‌బాబు, రిటైర్డ్ హెడ్మాస్టర్ వెంకయ్య, వాకర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు ఎం.ఆంజనేయులు, బ్రహ్మారెడ్డి తదితరులు విజ్ఞప్తి చేస్తున్నారు.

చెరువు పక్కన మలిన వ్యర్థాలు బాధాకరం..



సమ్మర్‌స్టోరేజీ ట్యాంకుకు పక్కనే వ్యర్థాలు పెద్ద ఎత్తున పేరుకున్నాయి. సెప్టిక్ ట్యాంకులు వ్యర్థాలను నిత్యం డంప్ చేస్తున్నారు. దీంతో వ్యర్థాల మురుగు పారి ట్యాంకు కట్టవద్దకు చేరుకుంది. మున్సిపల్ సిబ్బంది సైతం చచ్చిన కళేబరాలను కూడా ఈ ప్రాంతంలోనే వేస్తున్నారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకోకుంటే చెరువులోకి సీపేజ్ వచ్చే ప్రమాదం కూడా లేకపోలేదు. **బి.వెంకటేశ్వరరెడ్డి**

చెరువు వద్ద అభివృద్ధిపై దృష్టి సారించాలి..



సమ్మర్ స్టోరేజీ ట్యాంకు –1 వాకర్స్ కమిటీ సొంతంగా అమ్మవారి మెట్లు పేరిట ఖర్చుచేసి నిర్మించింది. ఒంగోలు ఎంపీ వైవీ సుబ్బారెడ్డి వాకర్స్‌కు షెల్టర్ల ఏర్పాటుకు రూ.5 లక్షలు మంజూరు చేశారు. కానీ వాటిని ఇంతవరకు వినియోగించలేదు. అధికారులు పట్టించుకోవాలి. **పి.రామసుబ్బారెడ్డి, రిటైర్డ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి**

మెట్లను తక్షణమే ఏర్పాటు చేయాలి..



ఎస్ఎస్‌ట్యాంకు–1కు ఉత్తర భాగంలో చెరువుకట్టపైకి వచ్చేందుకు మెట్లు ఉండేవి. కానీ రెండు నెలల క్రితం మరమ్మతుల పేరుతో వాటిని కూల్చివేశారు. కానీ వాటి నిర్మాణంలో జాప్యం జరుగుతోంది. దీనివల్ల రాజీవ్‌నగర్, లాయరుపేట ఎక్స్‌టెన్షన్, మామిడిపాలెం, వాకింగ్‌కు వచ్చే వారికి ఇబ్బందిగా ఉంది. తక్షణమే మెట్లను ఏర్పాటుచేయడంతో పాటు మురుగునీరు చెరువు దరిదాపుల్లో నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలి. **భద్రారెడ్డి, రిటైర్డ్ ఎక్సైజ్ సీఐ**

విద్యతో పాటు ఆటలకు ప్రాధాన్యమివ్వాలి

ఒంగోలు సెంట్రల్: రోటరీ క్లబ్ ఆఫ్ ఒంగోలు సెంట్రల్ ఆధ్వర్యంలో స్థానిక రాంనగర్ మున్సిపల్ హైస్కూల్‌లో ఆదివారం వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని అమృత హార్ట్ హాస్పిటల్ నిర్వాహకుడు, గుండె వ్యాధి వైద్య నిపుణుడు డాక్టర్ వి.కేశవ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు విద్యతో పాటూ ఆటపాటలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. చేతులను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులను నివారించవచ్చన్నారు. మున్సిపల్ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ మాట్లాడుతూ మనిషికి ఆరోగ్యమే నిజమైన సంపదన్నారు. క్లబ్ అధ్యక్షుడు జి.రాజేంద్రరావు మాట్లాడుతూ తమ క్లబ్ తరపున అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలకు ఈ లెర్నింగ్ తరగతి గది, అన్ని తరగతి గదులకు బెంచీలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. డాక్టర్ ఎం కమల, డాక్టర్ ఎం సుభాష్, డాక్టర్లు నరేష్, సీవీబీ సుబ్రహ్మణ్యం, రవికిరణ్, డాక్టర్ వెంకటేశ్వర్లు, ఎం మాధవరావు, బి. శ్రీధర్, కె. శ్రీనివాసరావు, ఎ కళ్యాణరాం పాల్గొన్నారు.



శిబిరాన్ని ప్రారంభిస్తున్న వైద్యులు

సరస్వతీ శిశుమందిర్‌లో రక్తదాన శిబిరం

ఒంగోలు టూటౌన్ : సినీ హీరో చిరంజీవి 62వ జన్మదినోత్సవం సందర్భంగా స్థానిక సరస్వతీ శిశుమందిరంలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని మంత్రి శ్రీనివాసరావు ప్రారంభించారు. కిమ్స్ హాస్పిటల్ వైద్యులు కమల్‌హాసన్, ప్రశాంతి, డాక్టర్ పావని పాల్గొన్నారు. అనంతరం రోగులకు సుగర్, బీపీ, ఈసీజీ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరంలో 50 మంది రక్తదానం చేశారు. చిరంజీవి అభిమాన సంఘ అధ్యక్షుడు చినపతి రాంబాబు రక్తదానం చేసిన అభిమానులకు సన్మాన పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పిల్లి రాజేష్, పైడి యుగంధర్, వాసు, ఫణి, క్రాంతి, సాయి తదితరులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న చిరంజీవి అభిమానులు

పిరమిడ్ సేవాదళ్ ఆధ్వర్యంలో శాకాహార ర్యాలీ



ఒంగోలు కల్చరల్: పిరమిడ్ సేవాదళ్ ఆధ్వర్యంలో శ్రీగిరి, సీతారాంపురం, గద్దలగుంట ప్రాంతాల్లో ఆదివారం శాకాహార ర్యాలీ నిర్వహించారు. సేవాదళ్ జిల్లా కన్వీనర్ ఎన్ శ్రీనివాసరావు, ఎన్ సునీల్, బదరీ, పద్మ, వాసంతి, కాశీవిశ్వనాథ్ తదితరులు పర్యవేక్షించారు. పలువురు పిరమిడ్ మాస్టర్లు, కార్యకర్తలు ర్యాలీలో పాల్గొని శాకాహార ప్రాశస్త్యంపై ప్రచారం నిర్వహించారు.

ఎన్ఐఓఎస్ పరీక్షకు 495 హాజరు

–కేంద్రాలను తనిఖీ చేసిన ఏడీ మాలకొండయ్య

కొత్తపట్నం: మండలంలో ఆదివారం జరిగిన ఎన్ఐఓఎస్ అక్షరాస్యతా పరీక్షకు 499 మంది అభ్యాసకులకు గాను 495 మంది హాజరయ్యారు. మండలంలోని పరీక్ష కేంద్రాలను సాక్షరభారత్ ఏడీ మాలకొండయ్య తనిఖీ చేశారు. అభ్యాసకులు పరీక్ష రాసే విధానాన్ని పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యాసకులు శ్రద్ధగా చదువుకుని పదవ తరగతి వరకు పూర్తి చేయవచ్చన్నారు. పదో తరగతిలో ఉత్తీర్ణులైతే ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత ఉంటుందన్నారు. అభ్యాసకులను కేంద్రాలకు వచ్చేలా గ్రామ కో ఆర్డినేటర్లు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం రాజుపాలెం, గమ్మళ్లపాలెం, ఈతముక్కల పరీక్షా కేంద్రాలను పరిశీలించారు.సాక్షరభారత్ మండల కో ఆర్డినేటర్ కసుకుర్తి శ్రీను, గ్రామ కో ఆర్డినేటర్లు, ఈతముక్కల ఉపసర్పంచ్ బి.రామారావు, ఎం అర్జునరావు పాల్గొన్నారు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
టోల్ ఫ్రీ నెం. (7AM to 8PM) 1800 270 1083
97054 88188
90304 40373

గంగానదిలో నీటిని శుభ్రపరుస్తున్న బ్యాక్టీరియా ఏది?



డాక్టర్ డి. సమ్మయ్య
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్
బయాలజీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. అధిక సంఖ్యలో ఉన్న సకశేరుకాలు ఏవి?
1) చేపలు 2) ఉభయచరాలు
3) సరీసృపాలు 4) క్షీరదాలు

2. కింది వాటిలో ఉష్ణరక్త జీవులు ఏవి?
1) ఎగిరే బల్లి, పక్షి 2) పక్షి, గోదురుకప్ప
3) గోదురుకప్ప, కుందేలు
4) కుందేలు, పావురం

3. భూమిపై నివసించిన తొలి జీవులుగా వేటిని పరిగణిస్తారు?
1) తొండలు 2) సర్పాలు
3) కప్పలు 4) డిప్నాయ్

4. కాలేయం.. ఆహారాన్ని ఏ రూపంలో నిల్వ చేస్తుంది?
1) గ్లూకోజ్ 2) గ్లైకోజన్
3) ఆల్బుమిన్ 4) ఎ.టి.పి.

5. మానవుడిలో ఆహారం శ్వాసనాళంలోకి ప్రవేశించకుండా నిరోధించేది ఏది?
1) స్వరపేటిక 2) గ్రసని
3) కంఠబిలం 4) ఉపజిహ్వ

6. జీర్ణక్రియ, శోషణం జరిపే ఆహారనాళ భాగం ఏది?
1) జీర్ణాశయం 2) పేగు
3) పురీషనాళం 4) ఆస్య కుహరం

7. చిన్న పిల్లల్లో జీరాప్తాల్మియా, పెద్దవారిలో నిక్టోలోపియా(రేచీకటి) ఏ విటమిన్ లోపం వల్ల కలుగుతాయి?
1) డి 2) ఎ 3) ఇ 4) కె

8. వివిధ కర్బన పదార్థాల్లో అత్యంత ఎక్కువ శక్తినిచ్చేవి ఏవి?
1) ప్రొటీన్లు 2) పిండి పదార్థాలు
3) విటమిన్లు 4) లిపిడ్లు

9. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) ప్లీహంను రక్తం నిల్వ చేసే రిజర్వాయర్‌గా పేర్కొంటారు
బి) ఇది ఆర్.బి.సి., డబ్ల్యు.బి.సి.లను ఉత్పత్తి చేస్తుంది
సి) వృద్ధ, మృత ఆర్.బి.సి.లను నాశనం చేయడం వల్ల ప్లీహంను 'ఎర్రరక్త కణాల గ్రేవ్‌యార్డ్' అని పిలుస్తారు
1) ఎ, బి సరైనవి 2) ఎ, సి సరైనవి
3) సి మాత్రమే సరైంది
4) ఎ, బి, సిలు సరైనవే

10. గుండె పోషణకు, గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమని ఏది?
1) పుపుస ధమని 2) కరోనరీ ధమని
3) వృక్క ధమని 4) మహా ధమని

11. కంట్లోకి కాంతి ప్రవేశించకుండా నియంత్రించేది?
1) ప్యూపిల్ 2) బ్లైండ్‌స్పాట్
3) ఐరిస్ 4) దృఢస్తరం

12. అడ్రినలిన్ హార్మోన్ దేన్ని పెంచుతుంది?
1) హృదయ స్పందన 2) రక్తపీడనం
3) 1, 2 4) ఏదీ కాదు

13. స్త్రీ బీజ కోశ హార్మోన్లు ఏ రకానికి చెందినవి?
1) ప్రొటీన్లు 2) స్టిరాయిడ్‌లు
3) పాలీశాఖరైడ్లు 4) లిపిడ్లు

14. కింది వాటిలో పరస్పర వ్యతిరేక ధర్మాన్ని కలిగి ఉన్న హార్మోన్లు ఏవి?
1) ఇంటర్ మిడిన్, ఇన్సులిన్
2) ఇన్సులిన్, గ్లూకగాన్
3) గ్లూకగాన్, ఎడ్రినలిన్
4) ఎడ్రినలిన్, ఇంటర్‌మిడిన్

15. మూత్రంలో యూరియాను విసర్జించే జంతువు ఏది?
1) స్పిర్నా 2) అంబ్లిస్టోమా
3) కంగారు 4) డ్రాకో

16. నాగుపామును దేని ఆధారంగా గుర్తిస్తారు?
1) నలుపు రంగు 2) పడగ
3) రాళ్లల్లో నివసించడం వల్ల
4) పడగ, మూడో అదిఉష్ణ పొలుసు

17. బాతు ముక్కు(డక్ బిల్డ్) ప్లాటిపస్ అనేది..?
1) విలుప్త సరీసృపం 2) పక్షి
3) మంచినీటి చేప 4) క్షీరదం

18. స్వేద గ్రంథులు లేని క్షీరదం ఏది?
1) కోతి 2) ఆవు
3) తిమింగలం 4) పంది

19. ముంజేతిని కదిపే కండరాలు ఏవి?
1) నునుపు కండరాలు
2) రేఖిత కండరాలు
3) హృదయ కండరాలు 4) ఏదీకాదు

20. జతపరచండి.
a) కుంతకాలు i) 4
b) రదనికలు ii) 8
c) అగ్ర చర్వణకాలు iii) 8
d) చర్వణకాలు iv) 10
v) 12

	a	b	c	d
1)	ii	i	iii	v
2)	i	ii	iii	iv
3)	i	iii	v	iv
4)	iv	v	iii	ii

21. జతపరచండి.
a) పుర్రె ఎముకలు i) 18
b) కపాల ఎముకలు ii) 22
c) పక్కటెముకలు iii) 24
d) రెండు కాళ్ల ఎముకలు iv) 30
v) 60

	a	b	c	d
1)	ii	i	iii	v
2)	ii	i	v	i
3)	i	ii	iii	iv
4)	iii	ii	iv	v

22. రెండు ఎముకలను, ఎముకను కండరాలతో కలిపి ఉంచే నిర్మాణాలు వరుసగా..?
1) లిగమెంట్, టెండాన్స్
2) టెండాన్స్, లిగమెంట్
3) కీలు, సహనోవియల్ ద్రవం
4) శోషరసం, నరాలు

23. కింది వాటిలో సరికాని జత ఏది?
ఎ) కార్నివోర్స్ – మాంసాహారులు
బి) శాంగ్వివోర్స్ – రక్తాన్ని పీల్చేవి
సి) సూడో రూమినేట్ – కుల్లుతున్న సేంద్రియ పదార్థాలను గ్రహించేది
1) ఎ, బి
2) ఎ, సి 3) సి మాత్రమే
4) ఎ, బి, సి

24. డెంగీ వ్యాధికి గురైన వారి రక్తంలో ఏ రక్తకణాల సంఖ్య తగ్గుతుంది?
1) ఆర్.బి.సి. 2) డబ్ల్యు.బి.సి
3) ప్లేట్‌లెట్స్ 4) పైవన్నీ

25. జతపరచండి.
తెల్ల రక్తకణాలు ఇతర పేర్లు
a) ఇసినోఫిల్స్ i) వ్యాధినిరోధక శక్తి
b) బేసోఫిల్స్ ii) యాంటీ అలర్జీ సెల్స్
c) న్యూట్రోఫిల్స్ iii) మైక్రో పోలీస్‌మెన్
d) లింపోసైట్స్ iv) గాయాలను మాన్పడం
v) బ్లడ్ కేన్సర్‌కు కారణం
1) a-ii, b-iv, c-iii, d-i
2) a-i, b-ii, c-iii, d-v
3) a-iii, b-ii, c-i, d-iv
4) a-v, b-iv, c-iii, d-ii

26. విసర్జించిన మూత్రం వెంటనే ఎలాంటి వాసన రాదు. కానీ కొంత సమయం తర్వాత వాసన రావడానికి కారణం?
1) మూత్రంలోని యూరియా.. యూరికామ్లంగా మారడం
2) మూత్రంలోని యూరియా.. బాక్టీరియా వల్ల అమ్మోనియా మారడం
3) బాక్టీరియా వల్ల యూరియా.. యూరికామ్లంగా మారడం
4) యూరికామ్లం.. యూరియాగా మారడం

27. జతపరచండి.
శరీర భాగాలు అధ్యయనం
A) హృదయం i) ప్రినాలజీ
B) మెదడు ii) నెఫ్రాలజీ
C) కాలేయం iii) హెపటాలజీ
D) ఊపిరితిత్తులు iv) పల్మనాలజీ
v) కార్డియాలజీ

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	v	i	iii	iv
3)	ii	iii	iv	v
4)	iii	iv	v	ii

28. బొద్దింక ఆర్థోపోడా వర్గానికి చెందుతుందని తెలియజేసేవి?
1) స్పర్శశృంగాలు 2) రెక్కలు
3) వివృత రక్తప్రసరణ వ్యవస్థ
4) అతుకుల కాళ్లు

29. కింది వాటిలో రక్తాన్ని పీల్చే రెక్కలు లేని బాహ్య పరాన్న జీవి అయిన కీటకం ఏది?
1) పెడిక్యులస్ 2) దోమ
3) టిక్ 4) మైట్స్

30. కింది వాటిలో మానవుడికి మేలు చేసే కీటకాలు ఏవి?
1) తేనెటీగ, మిడత, లక్క కీటకం
2) పట్టు పురుగు, తేనెటీగ, తూనీగ, మిడత
3) లక్క కీటకం, పట్టుమాత్, తేనెటీగ
4) రైస్ వీవిల్, పట్టుమాత్, తేనెటీగ

31. ముత్యపు చిప్ప శాస్త్రీయ నామం ఏది?
1) సింక్టాడ 2) నియోఫిలైన
3) నాటిలస్ 4) జాంకస్

32. కింది వాటిలో పరాన్న జీవులు లేని వర్గం?
1) పొరిఫెరా 2) మలస్కా
3) అనిలెడా 4) ఇకైనోడర్మెటా

33. ముఖబాహ్య జీర్ణక్రియ కలిగిన జీవి ఏది?
1) సముద్ర నక్షత్రం 2) బొద్దింక
3) జలగ 4) పైలా

34. కింది వాటిలో సరికాని జత ఏది?
ఎ) ఏనుగు గర్భావధి కాలం – 600 రోజులు
బి) మానవుడి గర్భావధి కాలం – 280 రోజులు
సి) అపోజం గర్భావధి కాలం – 21 రోజులు
1) ఎ, బి 2) ఎ, సి
3) సి మాత్రమే 4) ఎ, బి, సి

35. ఆహార గొలుసులోని వివిధ పోషక స్థాయిలకు సంబంధించి కింది వాటిలో సరైన వరసక్రమం ఏది?
1) ఉత్పత్తి దారులు– ద్వితీయ వినియోగదారులు – విచ్ఛిన్నకారులు – ప్రాథమిక వినియోగదారులు
2) ఉత్పత్తి దారులు–ప్రాథమిక వినియోగదారులు – ద్వితీయ వినియోగదారులు – తృతీయ వినియోగదారులు
3) ప్రాథమిక వినియోగదారులు – ఉత్పత్తి దారులు – విచ్ఛిన్నకారులు
4) విచ్ఛిన్నకారులు – ద్వితీయ వినియోగదారులు – ప్రాథమిక వినియోగదారులు

36. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) ఆల్బుమిన్, గ్లోబ్యులిన్‌లు ప్లాస్మాలో ఉండే ప్రొటీన్లు
బి) ఆప్టిన్యూరిన్ కంటిలో ఉండే ప్రొటీన్
సి) కెసిన్ పాలలో ఉండే ప్రొటీన్
1) ఎ, బి 2) ఎ, సి
3) ఎ, బి, సి 4) బి మాత్రమే

37. క్షీర గ్రంథులు ఏ గ్రంథులకు రూపాంతరాలు?
1) స్వేద గ్రంథులు
2) సెబేషియస్ గ్రంథులు
3) వాసన గ్రంథులు 4) ఏదీకాదు

38. మైటాసిస్ దేనిలో జరుగుతుంది?
1) పరాగ రేణువులు 2) శాఖీయ కణాలు
3) పిండం 4) అండం

39. కణజాల వర్ధనంలో అర్ధఘన యానకాన్ని తయారు చేయడానికి కావలసిన పదార్థం?
1) అగార్ – అగార్ 2) జిగురు
3) రెసిన్ 4) పిండి పదార్థం

40. మొక్కల్లో కేంద్రక రహిత సజీవ కణం ఏది?
1) దారునాళం
2) చాలనీ నాళ మూలకాలు
3) దృఢ కణాలు 4) దవ్వరేఖ

41. వర్గీకరణకు మూల ప్రమాణం ఏది?
1) ప్రజాతి 2) జాతి
3) కుటుంబం 4) రాజ్యం

42. ఆహారంగా తీసుకునే 'క్యాబేజీ' ఒక:
1) ఫలం 2) పుష్ప విన్యాసం
3) మొగ్గ 4) పుష్పం

43. కింది వాటిలో సరికానిది?
1) జనుము, కంది, వేరుశెనగ, చిక్కుడు.. పాబేసి కుటుంబానికి చెందినవి
2) క్యాబేజీ, కాలీఫ్లవర్, ముల్లంగి, ఆవాలు.. బ్రాసికేసి కుటుంబానికి చెందినవి
3) వంగ, టమాట, బంగాళదుంప, మిరప.. కుకుర్బిటేసి కుటుంబానికి చెందినవి
4) ఉల్లి, వెల్లుల్లి, కలబంద.. లిల్లియేసి కుటుంబానికి చెందినవి

44. మామిడి పండులో తినగలిగే భాగం ఏది?
1) మధ్య ఫలకవచం
2) అంతర ఫలకవచం
3) బాహ్య ఫలకవచం 4) విత్తనం

45. జీవానికి భౌతిక ఆధారం ఏది?
1) సైటోప్లాజమ్ 2) జీవ పదార్థం
3) కేంద్రక రసం 4) కణరసం

46. పక్వ స్థితిలో ఉన్న టమాట ఫలాన్ని సూదితో గుచ్చితే నీరు లాంటి ద్రవం వస్తుంది. ఈ ద్రవం నిల్వ ఉండే భాగాన్ని ఏమంటారు?
1) కణ ద్రవ్యం 2) ప్లాస్టిడ్
3) రిక్తిక 4) కేంద్రకం

47. క్షయకరణ విభజనలోని ఏ దశ కొత్త జాతుల ఆవిర్భవానికి, పరిణామ మార్పులకు తోడ్పడుతుంది?
1) డిప్లోటీన్ 2) డయాకైనసిస్
3) జైగోటీన్ 4) పాకిటీన్

48. జతపరచండి.
జాబితా – I.
i) వృక్ష రాజ్య ఉభయచరాలు
ii) బొటానికల్ స్నేక్స్
iii) ఫానిరోగామ్స్
iv) కవచ రహిత విత్తనాలు (నగ్న విత్తనాలు) ఉండే మొక్కలు
జాబితా – II
a) వివృత బీజాలు
b) బ్రయోఫైటా మొక్కలు
c) టెరిడోఫైటా మొక్కలు
d) పుష్పించని మొక్కలు
e) పుష్పించే మొక్కలు

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	ii	iii	v	i
3)	ii	iii	iv	v
4)	iii	iv	v	ii

49. గంగానదిలో నీటిని శుభ్రపరుస్తున్న బ్యాక్టీరియా ఏది?
1) డెలొవిబ్రియో బ్యాక్టీరియోవోరస్
2) బాసిల్లస్ డీనైట్రోఫికెన్స్
3) సూడోమోనాస్ పుటిడా
4) క్లాస్ట్రీడియం బోట్యులినమ్

50. కింది వాటిలో ఏక కణ ప్రొటీన్‌గా ఉపయోగపడని జీవి ఏది?
1) ఈస్ట్ 2) బ్యాక్టీరియా
3) వైరస్ 4) శైవలం

సమాధానాలు

1) 1	2) 4	3) 3	4) 2	5) 4
6) 2	7) 2	8) 4	9) 4	10) 2
11) 1	12) 3	13) 2	14) 2	15) 3
16) 4	17) 4	18) 3	19) 2	20) 1
21) 1	22) 1	23) 3	24) 3	25) 1
26) 2	27) 2	28) 4	29) 1	30) 3
31) 1	32) 4	33) 1	34) 3	35) 2
36) 3	37) 2	38) 2	39) 1	40) 2
41) 2	42) 3	43) 3	44) 1	45) 2
46) 3	47) 4	48) 2	49) 1	50) 3

How many persons are there..



K.M. Jaya Rao

Subject Expert, Hyderabad.

Model Questions

Directions (Q.No. 1 - 5): Read the information carefully and answer the following questions:

Seven friends A, B, C, D, E, F and G play different games - Cricket, Volleyball, Football, Basketball, Badminton, Snooker and Tennis not necessarily in the same order. Each one of them has a liking for a different character- Thor, Ironman, Hulk, Spiderman, Captain America, Deadpool and Hawk Eye not necessarily in the same order. Three of them are boys. A likes Spiderman but does not play Cricket. The one who plays Volleyball likes Hawk Eye and is a boy. C plays Tennis and does not like Hulk. D plays Football and he does not like Thor. F likes Hawk Eye and E likes Deadpool. The one who likes Ironman plays Badminton. B does not like Badminton.The boy who plays Basketball likes Captain America.

1. Who plays Volleyball?
   1) A 2) G 3) F
   4) Cannot be determined
   5) None of these
2. Which of the following is the group of boys?
   1) F, C, D 2) F, B, D
   3) B, D, A
   4) Cannot be determined
   5) None of these
3. Which game is played by E?
   1) Volleyball 2) Badminton
   3) Snooker 4) Cricket
   5) None of these
4. Who plays Snooker?
   1) A 2) B 3) E
   4) Cannot be determined
   5) None of these
5. Which of the following combinations of Character - Person - Game is correct?
   1) Ironman - G - Basketball
   2) Captain America - D - Football
   3) Dead pool - E - Volleyball
   4) Ironman - G - Badminton
   5) None of these
6. Which character is liked by 'B'?
   1) Captain America
   2) Thor 3) Hulk
   4) Ironman 5) None of these

Directions (Q.No. 7 - 12): Study the following information carefully and answer the given questions.

A word and number arrangement machine when given an input line of words and numbers rearranges them following a particular rule in each step. The following is an illustration of input and rearrangement. (All the numbers are two-digit numbers.)

Input: 35 24 maintain 87 safe distance 60 12 other cats
Step-1: cats 35 24 maintain 87 safe distance 60 other 12
Step-2: 24 cats 35 maintain 87 safe 60 other 12 distance
Step-3: maintain 24 cats 87 safe 60 other 12 distance 35
Step-4: 60 maintain 24 cats 87 safe 12 distance 35 other
Step-5: safe 60 maintain 24 cats 12 distance 35 other 87

And Step 5 is the last step of the above arrangement, as the desired arrangement is obtained.

As per the rule followed in the above steps, find out in each of the following questions the appropriate steps for the given input.

IBPS RRB Special Reasoning

Input: 35 and 15 days concept time 50 75 be 60

7. Which element is third the right of the element which is seventh element from the right end in the last step of the given arrangement?
   1) 75 2) time 3) be
   4) 60 5) days
8. What is the position of 'concept' from the right end in the second - last step of the given arrangement?
   1) Eighth 2) Sixth 3) Ninth
   4) Seventh 5) Tenth
9. Which element/s is/ are exactly between 'concept' and 'time' in the fourth step of the given arrangement?
   1) Both 'and' and '35'
   2) days
   3) There is no element
   4) Both 'days' and 'concept'
   5) 35
10. What is the position of 'concept' from the left of '60' in the third step of the given arrangement?
    1) Fourth 2) Sixth
    3) Ninth 4) Seventh
    5) Fifth
11. In which step of the given arrangement are the elements 'time 50 75 60' found in the same order?
    1) Fourth 2) Second
    3) Third 4) Fifth
    5) The given order of elements is not found in any step
12. Which of the following is the last step of the given arrangement?
    1) time 60 concept 35 and 15 be 50 days 75
    2) time days concept be and 15 35 50 60 75
    3) 15 35 50 60 75 time days concept be and
    4) time days concept be and 15 35 50 60 75
    5) time 75 concept 50 15 and be 35 days 60

Directions (Q. No. 13 - 18): Study the following information carefully and answer the given questions.

There are six sports persons A, D, O, P, Q and R whose earnings are different based on their performance. Each one has a different pet name - Viru, Tillu, Bannu, Fani, Chinna and Pari but not necessarily in the same order. Each one has a car of different colour- blue, white, green, violet, yellow and black, again not necessarily in the same order. Bannu earns less than Chinna. Tillu owns black car. There is only one in between the person who has green colour car and Tillu in the order of earnings. Chinna has blue colour car. The person who has white colour car is the highest earner. There are two persons between D and P in the order of earnings. Neither D nor P owns white car. Q, who is Bannu, earns more than Viru and the one who owns black car. There are two persons between Bannu and A in the order of earnings. A is not the least earner. O earns less than only P and Pari. The person who owns violet car is earning least.

13. How many persons are there between A and R in the order of earning?
    1) One 2) Two 3) Three
    4) Four 5) None
14. Who earns more than only the least earner?
    1) A 2) O 3) Q
    4) Tillu 5) None of these
15. Who among the following earns maximum?
    1) A 2) O 3) Q
    4) The person whose pet name is Chinna
    5) None of these
16. Which of the following is not correct?

1)	A	Pari	White
2)	P	Chinna	Blue
3)	R	Viru	Violet
4)	O	Fani	Yellow
5)	D	Tillu	Black

17. Who is Fani?
    1) A 2) O 3) R
    4) D 5) None of these
18. Who is ranking third in the descending order of earning?
    1) A 2) O 3) Q
    4) P 5) None of these

Directions (Q.No. 19 - 22): Study the following arrangement of letters, digits and symbols carefully to answer the questions given below.

A $ 1 9 © G H 5 6 N β T Y 3 7 = Z 2 £ 8 L P @ ?

19. If all the numbers are deleted from the above arrangement, and the remaining set of elements is reversed, then which of the following will be fourth to the left of the 10^{th} element from the left end?
    1) £ 2) E 3) Z
    4) = 5) None of these
20. If every third element is dropped from the first in the above series till the end, then how many symbols, letters and numbers respectively which remain in the series?
    1) 6,6,4 2) 5,5,6
    3) 6,4,6 4) 4,6,6
    5) None of these
21. How many such symbols are there in the arrangement each of which is not immediately followed by a number?
    1) Five 2) Four 3) One
    4) Two 5) None of these
22. If 1©5 is related to P8Z in a certain way, then in the same way G9A is related to:
    1) 8=P 2) £L?
    3) 87L 4) 8=@
    5) None of these

Key with Explanations

(1-6):

Person	Gender	Character	Game
A	–	Spiderman	Snooker
B	+	Captain America	Basketball
C	–	Thor	Tennis
D	+	Hulk	Football
E	–	Deadpool	Cricket
F	+	Hawk Eye	Volleyball
G	–	Ironman	Badminton

1) 3 **2) 2** **3) 4** **4) 1**
5) 4 **6) 1**

(7-12):
Words have been picked up alphabetically and numbers have been picked up in ascending order.

In the first step, Word and number have been arranged in the first position and last position respectively.

In the second step word and number have been arranged in the last and the first position respectively, and the process is repeated.

Input: 35 and 15 days concept time 50 75 be 60
Step-1: and 35 days concept time 50 75 be 60 15
Step-2: 35 and days concept time 50 75 60 15 be
Step-3: concept 35 and days time 75 60 15 be 50
Step-4: 60 concept 35 and time 75 15 be 50 days
Step-5: time 60 concept 35 and 15 be 50 days 75
and Step 5 is the last step.

7) 3; be **8) 3;** ninth
9) 1; both 'and' and '35'
10) 2; sixth
11) 2; second
12) 1; time 60 concept 35 and 15 be 50 days 75

(13 -18):


Order of Earnings	Persons	Pet name	Colour of car
Highest earner	A	Pari	White
	P	Chinna	Blue
	O	Fani	Green
	Q	Bannu	Yellow
	D	Tillu	Black
Least earner	R	Viru	Violet

13) 4; Four
14) 4; Tillu **15) 1;** A
16) 4; O Fani Yellow
17) 2; O **18) 2;** O

(19 - 22):
19) 3; Z (? @ P L £ Z)
20) 1; 6,6,4
Symbols: $, ©, β, =, £, @
Letters: A, H, N, Y, Z, P
Numbers: 9,5,3, 8,
21) 2; Four
Symbol immediately followed by letter: © G, β, T, =, Z
Symbol immediately followed by Symbol: @ ?
22) 2; £L?
A $ 1 9 © G H 5 6 N β T Y 3 7 = Z 2 £ 8 L P @ ?
The relation between 1©5 and P8Z is as follows:
(3^{rd} from left) 1 © 5 :
+2 +3
(3^{rd} from right) P 8 Z
–2 –3
'+' indicates counting in the forward direction
'–' indicates counting in the backward direction
(6^{th} from left) G 9 A :
–2 –3
(6^{th} from right) £ L ?
+2 +3


లెక్కించండి.. రంగులు వేయండి

ఇక్కడ ఉన్న బొమ్మలో ఏఏ పండ్లు ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.




పూరించండి

పిల్లలూ... కింద గుమ్మడికాయలకు వరుసలో అంకెలు వేసి ఉన్నాయి. ఖాళీ గుమ్మడి కాయలకు ఏ అంకె ఉండాలో గుర్తించి పూరించండి.



దారి కనుక్కోండి




నాన్నా చెప్పవా?

ఒక గుంపులోని జంతువులు ఎప్పటికీ ఆ గుంపులో ఉండవా?

భూమి మీద అనేక జంతువులు, పక్షులు ఎక్కడికక్కడ సమూహాలుగా జీవిస్తూ ఉండటం సర్వ సాధారణమైన విషయం. ఇలా గుంపులో ఒక భాగంగా జీవించడం వల్ల ఆయా జంతువులకు కొన్ని లాభాలతో పాటు నష్టాలూ ఉంటాయి. ముఖ్యంగా కరువు కాటకాలు, ఆహారం తగినంతగా దొరకకపోవడం వంటి ప్రతికూల పరిస్థితుల్లో గుంపులోని కొన్ని జంతువులు బాగా నష్టపోతాయి. ముఖ్యంగా మిగతా వాటి కన్నా బలహీనంగా ఉండే జంతువులు ఎక్కువ నష్టపోతాయి. ఏదేమైనా ఒక సమూహంలో పుట్టిన జంతువులు ఎప్పటికీ ఆ సమూహంలోనే ఉండటం అనేది జరగదు. కొన్ని జంతువులు తమకు తాముగా ఆ సముహాం నుంచి విడిపోయి వేరుగా జీవించడమో, లేదా మిగతా జంతువులువాటిని వెళ్లగొట్టడమో జరుగుతుంది. ఉదాహరణకు ఒక సింహం గుంపులో పుట్టిన పిల్లలు పెరిగి పెద్దయ్యాక వాటిని మిగతా సింహాలు ఆ గుంపు నుంచి తరిమేస్తాయి. అలా తరిమేయబడ్డ సింహాలు కొంత కాలంపాటు ఒంటరిగానే జీవిస్తాయి. ఆ తరువాత ఏదైనా ఒక సింహాల గుంపులో భాగంగా మారేందుకు ప్రయత్నిస్తాయి. అయితే అదేమంత సులభమైన పని కాదు సుమా. అందుకై ఆ గుంపులోని మిక్కిలి బలమైన సింహంతో (సాధారణంగా నాయకుడితో)అవి పోట్లాడవలసి ఉంటుంది. అలా పోట్లాడిన ఆ సింహాన్ని ఓడించడం గాని, చంపడంగాని జరిగితే అప్పుడు దానికి ఆ గుంపులో స్థానం దక్కుతుంది. ఒకసారి స్థానమంటూ దక్కాక ఇక అది ఆ గుంపులో ఒక భాగమైపోతుంది.



కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



మీకు తెలుసా?

ఒక్కో మేఘం బరువు దాదాపు వంద ఏనుగుల బరువుకు సమానం



అమెరికాలో మనుషులకన్నా తుపాకులే ఎక్కువగా ఉన్నాయి



సముద్రతీరాల్లో ఏటా కాలుష్యం కారణంగా పదిలక్షల పక్షులు, పదికోట్ల క్షీరదాలు మరణిస్తున్నాయి



చనిపోయాక నరకలోకం ఉంటుందని ప్రపంచంలో దాదాపు 71 శాతం నమ్ముతున్నారు



రోజూ రెండు నుంచి మూడు కప్పుల కాఫీ తాగేవారికి ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు తక్కువగా వస్తాయట!




హనోకో చేప దాదాపు 250 సంవత్సరాలు బతుకుతుంది




చదవడం రాయడం రానివారు ప్రపంచంలో దాదాపు 78 కోట్ల మంది ఉన్నారు



మోనాలిసాకు కను బొమ్మలు ఉండవు



కింద ఇచ్చిన కోతి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



• స్వర్గధామం



నల్లమల.. ప్రకృతి అందాలకు పుట్టినిల్లు
అడవి తల్లి ఒడిలో పచ్చదనాన్ని చిగురించి
ఆహ్లాదకర వాతావరణంతో ఎంతో రమణీయంగా..
చెట్లను కప్పేసే మబ్బుతో మనసును దోచేస్తూ
ప్రకృతి ప్రేమికులకు కనువిందు చేస్తోంది..

- గిద్దలూరు



నా తండ్రి చదువే దైవమన్నాడు



మాట్లాడుతున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత మోహన్‌రెడ్డి



అవార్డు గ్రహీతకు సన్మానం చేస్తున్న ప్రజా ప్రతినిధులు

- విద్యా బుద్ధులు, నైతిక విలువల తోనే విజయం
- నేడు నా సంవత్సర ఆదాయం రూ. నాలుగు వేల కోట్లు
- దత్తత గ్రామం మోక్షగుండం అభివృద్ధికి కృషి చేస్తా
- పద్మశ్రీ అవార్డు గ్రహీత, సెయంట్ సాఫ్ట్‌వేర్ కంపెనీ అధినేత బి.వి.ఆర్. మోహన్‌రెడ్డి

బేస్తవారిపేట:

'ప్రపంచంలో అన్నింటికన్నా ముఖ్యమైనది చదువేనని నా తండ్రి ఎప్పుడు చెబుతుండేవాడు. ఎంత ఎత్తుకు ఎదిగినా నైతిక విలువలను వదులుకోవద్దని చెప్పాడు. నేడు నా సంవత్సర ఆదాయం రూ. నాలుగు వేల కోట్లు. ప్రపంచంలోని 37 దేశాల్లో మా సంస్థలు ఏర్పాటు చేశాం. నా తండ్రి మాట ప్రకారం.. నా నైతిక విలువలను ఇప్పటి వరకూ ఎప్పుడూ మార్చుకోలేదు' అని పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రముఖ సెయంట్ సాఫ్ట్‌వేర్ కంపెనీ అధినేత బి.వి.ఆర్. మోహన్ రెడ్డి అన్నారు. గిద్దలూరు నియోజకవర్గం బేస్తవారిపేట మండలంలోని మోక్షగుండం గ్రామంలో ఆదివారం ఆయనకు సన్మాన సభ ఏర్పాటు చేశారు. మోక్షగుండం గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తున్నందుకు, ఇటీవల పద్మశ్రీ అవార్డు లభించినందుకు గ్రామస్తులకు ఆయనకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు మంచి విద్యా బుద్ధులు, నైతిక విలువలు నేర్పించాలన్నారు. ఆర్థికంగా అభివృద్ధి చెందిన వారు సమాజాభివృద్ధికి కొంత ఖర్చు చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో వంద ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దామన్నారు. వచ్చే ఏడాదికి మోక్షగుండం ప్రాథమికోన్నత పాఠశాలను హైస్కూల్‌గా మార్పు చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామస్తులు హైస్కూల్‌కు అవసరమైన స్థలాన్ని ఎంపిక చేస్తే సొంత నిధులతో కొనుగోలు చేసి, అభివృద్ధి చేస్తామన్నారు. ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి మాట్లాడుతూ మోక్షగుండానికి చెందిన ప్రపంచ ప్రఖ్యాత ఇంజినీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు భారతరత్న, ప్రసిద్ధ సాఫ్ట్‌వేర్ కంపెనీ అధినేత బి.వి.ఆర్. మోహన్‌రెడ్డికి పద్మశ్రీ అవార్డు రావడం ఈ ప్రాంతానికి గర్వకారణమన్నారు. దత్తత గ్రామమైన మోక్షగుండంలో అభివృద్ధి పనులు చేపట్టడం సంతోషదాయకమన్నారు. వెనుకబడిన నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహకారం అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు, బంధువులు, చేయూత మిత్రమండలి సభ్యులు బి.వి.ఆర్.మోహన్‌రెడ్డికి ఘన సన్మానం చేశారు. శాలువ, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో సెయంట్ ఫౌండేషన్ అధినేత బోధనపు అశోక్‌రెడ్డి, ఎంపీపీలు వేగినాటి ఓసూరారెడ్డి, కడప వంశీధరరెడ్డి, జెడ్పీటీసీ తాతపూడి ఐజయ్య, సర్పంచ్ కొండసాని గోవిందమ్మ, ఎంఈఓలు జింకా వెంకటేశ్వర్లు, సి.హెచ్. మాధవకృష్ణారావు, స్మార్ట్ ఏపీ పౌండేషన్ ప్రతినిధి విజయలక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.


26న రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు



క్రీడల వివరాలు తెలియజేస్తున్న నిర్వాహకులు

నాగులుప్పలపాడు: ఈ నెల 26, 27 తేదీల్లో ఉప్పుగుండూరు గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో రాష్ట్ర స్థాయి టెన్నీస్ వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ ప్రతినిధి ఏ.వై.కుమార్ ఆదివారం తెలిపారు. ఈ మేరకు పాఠశాలలో విలేకర్ల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ టెన్నీస్ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లీలావతి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో అండర్ – 14, అండర్–21 బాలికల, బాలుర పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, పీడీ అంకమ్మరావు, నల్లూరి శ్రీనివాసరావు, సుభాస్కరరావు, రత్నాకర్, చంద్ర, డేవిడ్ ఉన్నారు.

SAKSHI MEDIA GROUP
www.sakshi.com



'సాక్షి' ఆధ్వర్యంలో భీమవరంలో
క్షత్రియ వధూవరుల వివాహ పరిచయ వేదిక

భీమవరం: క్షత్రియ వధూవరుల వివాహ పరిచయ వేదిక సెప్టెంబర్ 3వ తేదీన భీమవరంలోని శ్రీ అల్లూరి సీతారామరాజు సేవా సమితి, A.S.R. నగర్, భీమవరంలో నిర్వహించనున్నారు. క్షత్రియ సామాజిక వర్గంలో వివాహ సంబంధాలు చూసుకోవడం సులభతరం చేయడానికి ఈ పరిచయ వేదిక మీకు ఎంతో ఉపయోగకరం. తమ పిల్లల వివాహ సంబంధాల కోసం ఈ వేదికలో పాల్గొనాలనుకునే తల్లిదండ్రులు ఆగస్టు 29వ తేదీలోపు సాక్షి కార్యాలయంలో వధూవరుల వివరాలు, ఫొటోతోపాటు రూ. 1300/–లు చెల్లించి నమోదు చేసుకోవలెను. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారికి వధూవరుల ఫొటో, వివరాలతో ఉన్న **CD** అందజేయబడుతుంది. మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన **ఫోన్ నంబరు: 9010203717.**

ఆధిక్యంలో గుంటూరు



బ్యాటింగ్ చేస్తున్న గుంటూరు జట్టు

ఒంగోలు: గుంటూరు–విజయనగరం జట్ల మధ్య స్థానిక శర్మా కాలేజీలో జరుగుతున్న క్రికెట్ మ్యాచ్‌లో విజయనగరం జట్టు కష్టాలను అధిగమించేందుకు శ్రమిస్తోంది. తొలి రోజు 2 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో బ్యాటింగ్ ప్రారంభించిన గుంటూరు జట్టు ఆచితూచి ఆడుతూ జట్టు పటిష్ట స్థితికి చేరేందుకు కృషిచేసింది. అందులో భాగంగానే జట్టు కెప్టెన్ ఎస్‌కె రషీద్ 184 బంతులను ఎదుర్కొని 59 పరుగులు చేశాడు. 79.2 ఓవర్లకు 161 పరుగులు చేసి గుంటూరు ఆలౌటైంది. విజయనగరం జట్టు బౌలర్ వి.వాసు 27.2 ఓవర్లపాటు బౌలింగ్ చేసి 32 పరుగులు ఇచ్చి ఆరు వికెట్లు కూల్చాడు. టి.దీపు భార్గవ్ 20 ఓవర్లలో 3 వికెట్లు పడగొట్టారు. విజయనగరం జట్టు తన తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 50 పరుగులు చేయడంతో గుంటూరు జట్టుకు 111 పరుగుల ఆధిక్యం లభించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన విజయనగరం జట్టు 30 ఓవర్లకు రెండు వికెట్ల నష్టానికి 53 పరుగులు చేసింది. ఎస్.హరీష్, ఎం.రవికిరణ్‌లు చెరో 12 పరుగులతో అజేయంగా క్రీజులో కొనసాగుతున్నారు. గుంటూరు జట్టులో బి.అక్షయ్‌కుమార్ , పి.హరీష్‌లు చెరో వికెట్ పడగొట్టారు. రెండో రోజు ఆట ముగిసే సమయానికి విజయనగరం జట్టు ఇంకా 58 పరుగులు వెనుకబడి ఉంది.

ప్రకాశం | సోమవారం | ఆగస్టు | 21 | 2017 సాక్షి

ఏటా ఉచితంగా ఐదు వేల ప్రతిమలు



దర్శి రూరల్ : పర్యావరణ రక్షణలో భాగంగా దర్శిలోని రోటరీ క్లబ్, లయన్స్ క్లబ్‌లు మట్టి వినాయక ప్రతిమల పంపిణీకి శ్రీకారం చుట్టాయి. ఈ రెండు క్లబ్‌ల ఆధ్వర్యంలో ఏటా ఉచితంగా 5 వేలకు పైగా మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ చేస్తున్నారు. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడం కోసం నాలుగేళ్లుగా రోటరీ, లయన్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్నామని రోటరీ క్లబ్ అధ్యక్షుడు ఎస్.తిరుపతిరెడ్డి పేర్కొన్నారు.

విగ్రహాలు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు(ఫైల్)



రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ(ఫైల్)

క్లబ్ ఉన్నంత కాలం పంపిణీ



వాతావరణ పరిస్థితులు విపరీతంగా మారిపోతున్నాయి. పర్యావరణాన్ని కొంత వరకైనా రక్షించాలనే ఉద్దేశంతో ఏటా 3 వేల మట్టి గణపతి ప్రతిమలు ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. క్లబ్ ఉన్నంతకాలం మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేస్తాం.

– ఎస్.తిరుపతి రెడ్డి, రోటరీ క్లబ్ అధ్యక్షుడు, దర్శి

పర్యావరణ రక్షణకే..



ప్రస్తుతం పర్యావరణం పూర్తిగా దెబ్బతిని, వర్షాలు సరిగా కురవక, పంటలు పండక కరువు ఏర్పడుతోంది. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను వాడడం వల్లే ఇటువంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయి. పర్యావరణాన్ని రక్షించేందుకు మట్టి విగ్రహాలను(2500) ఉచిత పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

– కె.విద్యాసాగర్‌రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు, దర్శి

అనర్థమే..

కళ్లు జిగేల్‌మనే రంగులతో అందంగా కనిపించే వినాయక విగ్రహాల వెనుక పెను ప్రమాదం పొంచి ఉంది. వినాయక విగ్రహాల తయారీలో ఉపయోగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనాలతో కూడిన రంగుల వల్ల నీరు కలుషితమవుతుంది. ఈ రసాయనాలతో తక్షణమే కాకుండా దీర్ఘకాలికంగా దుష్పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం గణేశ్ విగ్రహాల తయారీకి వాడుతున్న రంగులు పరిశ్రమల్లో రసాయనాల ద్వారా తయారు చేసినవి. ఈ రంగుల్లో భార లోహాలైన లెడ్, క్యాడ్మియం, మెర్క్యురీతో పాటు



కాల్షియం అధిక మోతాదులో ఉంటోంది. ఇవి నీటిని కలుషితం చేయడం వల్ల జలచరాలతో పాటు మానవుల ఆరోగ్యం దెబ్బతింటుంది. కాబట్టి రసాయనాలతో రూపొందించిన గణేశ్ విగ్రహాలను భక్తులు ప్రోత్సహించవద్దని పర్యావరణ ప్రేమికులు, వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు విజ్ఞప్తి చేస్తున్నారు. మట్టి గణపతి ప్రతిమలను వినియోగించేలా ప్రచారాన్ని ముమ్మరం చేశారు.



సేవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెళ్లూరు వద్ద తయారు చేసిన మట్టి గణపతి విగ్రహాలు

గం గం గణపతి



ప్రజల్లో పర్యావరణ పరిరక్షణ స్పృహ రోజురోజుకూ పెరుగుతుండటం శుభపరిణామం. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో, కృత్రిమ రంగుల రసాయనాలతో తయారయ్యే వినాయక విగ్రహాలు చూడటానికి ఆకర్షణీయంగానే ఉన్నా వాటిలో వాడే పదార్థాలు.. జలచరాలు, జలవనరులకు, పర్యావరణానికి, అంతిమంగా మనుషులకు హానికరంగా పరిణమిస్తుండడంతో బంకమట్టి వినాయక విగ్రహాలకు డిమాండ్ ఊపందుకుంది. – ఒంగోలు కల్చరల్

పెరుగుతున్న పర్యావరణ పరిరక్షణ స్పృహ
బంకమట్టి వినాయక విగ్రహాలకు డిమాండ్
తక్కువ ధరలో అందిస్తున్న సేవ్ ఫౌండేషన్
వినాయక ప్రతిమల ఉచిత పంపిణీకి ఫ్రెండ్స్ క్లబ్ సన్నాహాలు

మట్టి గణపతులే ముద్దు



పాఠశాలలో ఉచితంగా పంపిణీ చేస్తున్న మట్టి విగ్రహాలు (ఫైల్)

గిద్దలూరు : మట్టి గణపతి విగ్రహాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ.. పర్యావరణ పరిరక్షణలో వారిని భాగస్వాములను చేస్తున్నారు గిద్దలూరు సూర్య స్కూల్ కరస్పాండెంట్ డీజే బ్రహ్మానంద రెడ్డి. 'గత రెండు సంవత్సరాలుగా విద్యార్థులతో మట్టి విగ్రహాలు తయారు చేయించి ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. పర్యావరణాన్ని కాపాడాలన్న ఉద్దేశంతో చిరు ప్రయత్నం చేస్తున్నాం. విద్యార్థులకు మట్టి వినాయక విగ్రహాల తయారీపై అవగాహన కల్పించి, మట్టి ప్రతిమలనే పూజించేలా చేస్తున్నాం.



మట్టి గణపయ్యను తయారు చేస్తున్న విద్యార్థులు

ఖర్చు సొంతం.. ప్రతిమలు ఉచితం



మట్టి గణపతి ప్రతిమలు తయారు చేస్తున్న సుబ్బారావు

అద్దంకి రూరల్ : పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంచడం తన బాధ్యతగా భావించాడు అద్దంకి పట్టణానికి చెందిన యువకుడు గొనుగుండ్ల సుబ్బారావు. సొంత ఖర్చులతో మట్టిని సేకరించి ఏటా 3 వేల వినాయక ప్రతిమలు తయారు చేస్తున్నాడు. ప్రతిమల తయారీని ఆదివారం ప్రాంభించాడు. కొన్నేళ్లుగా పలు స్వచ్ఛంద సంస్థలకు విగ్రహాలు తయారు చేసి ఇచ్చేవాడు. ఈ ఏడాది నుంచి తానే ఉచితంగా పంచాలని సంకల్పించాడు. ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని సుబ్బారావు ఆకాంక్షిస్తున్నాడు.

అవగాహనతోనే ముందడుగు



ఎం. వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యాయుడు



మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలు చూపుతున్న విద్యార్థులు(ఫైల్)

చీమకుర్తి రూరల్ : సహజసిద్ధమైన ప్రకృతిని, పర్యవరణాన్ని కాపాడితే.. అవి మనకు రక్షణగా ఉంటాయంటున్నారు నాయుడుపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు మంచికంటి వెంకటేశ్వరరెడ్డి. వినాయక చవితి సందర్భంగా రసాయనాలతో రూపొందించిన విగ్రహాలతో పర్యావరణం దెబ్బతింటూ.. ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపడం మనం చూస్తున్నాం. ఈ పరిస్థితిలో మార్పు రావాలంటే ప్రతి ఒక్కరూ సహజంగా దొరికే బంక మట్టితో వినాయక విగ్రహాలు తయారు చేసుకునేలా ప్రోత్సహించాలని వెంకటేశ్వరరెడ్డి చెబుతున్నారు. తన వంతు ప్రయత్నంగా గత నాలుగేళ్లుగా నాయుడుపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మట్టితో విగ్రహాలు తయారు చేయడంపై శిక్షణ ఇస్తున్నారు. విద్యార్థి దశ నుంచే పర్యావరణంపై అవగాహన కల్పిస్తే పర్యావరణానికి మేలు చేసినవారమవుతామని వెంకటేశ్వరరెడ్డి పేర్కొన్నారు.

ప్రకృతి నేస్తం మట్టి వినాయకులే..



మట్టితో తయారు చేసిన వినాయకుని విగ్రహాలు

మార్కాపురం : మైత్రి రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో గత 8 ఏళ్లుగా మట్టి విగ్రహాలు తయారు చేయించి ప్రజలకు అందిస్తున్నారు. మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తే ప్రకృతికి, ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని సొసైటీ సభ్యులు ఆలోచించి ఆచరణలో పెట్టారు. ఏటా వినాయక చవితికి 500కు పైగా మట్టి ప్రతిమలు తయారు చేయించి ప్రజలకు ఉచితంగా అందిస్తున్నారు.

ప్రకృతికి వరం.. మట్టి వినాయకులు



ప్రకృతికి హాని కలిగించే రసాయనాలను పక్కన పెట్టి మట్టితో వినాయక విగ్రహాలను అందంగా తయారు చేయించి పంపిణీ చేస్తున్నాం. ప్రస్తుతం చాలా మంది వివిధ రంగులతో, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నారు. ఇవి చూసేందుకు బాగానే ఉన్నా, భూమిలో కలిసిపోయేందుకు చాలా ఏళ్లు పడుతుంది. మట్టి విగ్రహాలైతే వెంటనే భూమిలో కలిసిపోయి కాలుష్యం ఏర్పడకుండా ఉంటుంది. – తడికమళ్ల శివకేశవ, మైత్రి రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ కార్యదర్శి

సెల్ఫీ విత్ గణేశ

వినాయక చవితి వచ్చేస్తోంది. బొజ్జ గణపయ్య పండుగంటే ఎలా ఉండాలి. ఇక ఊరు వాడా వేడుకలతో అదిరిపోవాలి. ఇప్పుడు సెల్ఫీల ట్రెండ్ నడుస్తోంది కదా.. అలాంటి వారి కోసమే 'సెల్ఫీ విత్ గణేశ'. మీకు నచ్చిన విధంగా మీ ఇంట్లో కానీ, మీ కాలనీ గణేశ్ మండపంలోనో కొలువైన గణేశుడితో



సెల్ఫీ దిగి వాట్స్ యాప్ ద్వారా 9010203645 నంబర్‌కు పంపండి. ప్రతి రోజూ మీరు పంపే వాటిలో బెస్ట్ సెల్ఫీలను 'సాక్షి' దినపత్రికలో చూసుకోండి. పర్యావరణ హిత, ప్రకృతి మిత్ర, రసాయన అవశేషాలు లేని విగ్రహాలై ఉండాలి సుమా.. వాటికే ప్రాధాన్యం. సహజ రంగులు, బంకమట్టితో తయారు చేసిన విగ్రహాలతో దిగిన సెల్ఫీలను మాత్రమే పంపండి.

ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలపై జీఎస్‌టీ పిడుగు



ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వినాయక విగ్రహాలకు డిమాండ్ తగ్గుతోంది. కేంద్రం నూతనంగా అమల్లోకి తెచ్చిన జీఎస్‌టీ వల్ల ఒక్కో వినాయక విగ్రహంపై వెయ్యి రూపాయల అదనపు భారాన్ని కొనుగోలుదారులు భరించవలసి వస్తున్నది. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల సైజును బట్టి రూ.5 వేల నుంచి రూ.30 వేల దాకా విక్రయిస్తున్నారు. గత ఏడాది ఇదే సమయానికి 100 విగ్రహాలు విక్రయించిన నెల్లూరు కళాకారులు ప్రస్తుతం 75 మాత్రమే విక్రయించగలిగారు.

మట్టి గణపతిపై మనసు

పర్యావరణ సంస్థల చేయూత

ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలకు ప్రత్యామ్నాయంగా బంకమట్టి వినాయక విగ్రహాలు వాడాలని సేవ్ ఫౌండేషన్ లాంటి సంస్థలు ప్రచారం చేస్తున్నాయి. అయితే వాటిని ఎవరు తయారు చేసి అందిస్తారనే ప్రశ్న ఉదయించడంతో సదరు ఫౌండేషన్ నిర్వాహకులే పూనుకుని గత రెండేళ్లుగా 5 అడుగుల బంకమట్టి వినాయక విగ్రహాలను విజయవాడలో తయారు చేసి తెప్పించి కాస్త తక్కువ ధరకే అందజేస్తున్నారు. ఒక్కో విగ్రహాన్ని 6 వేల రూపాయల చొప్పున విక్రయిస్తున్నారు. విగ్రహంతోపాటు ఆరు గజాల ఖాదీ పంచె, కండువా ఉచితంగా ఇస్తున్నారు. జిల్లాలో గత ఏడాది 35 విగ్రహాలను ఈ విధంగా ఏర్పాటు చేశారు. ఈ ఏడాది మాత్రం జిల్లాలోనే బంకమట్టి వినాయక విగ్రహాలను తయారు చేయించే పనికి సేవ్ ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ ఎం.రచన పూనుకుని పెళ్లూరు వద్ద 100 బంకమట్టి విగ్రహాలను కోల్‌కతాకు చెందిన కళాకారులతో తయారు చేయించారు. వీటిని వివిధ కల్యాణ మండపాలు, అపార్ట్‌మెంట్లు, కూడళ్లలో ఏర్పాటు చేయనున్నారు. లయన్స్ క్లబ్, ఒంగోలు ఫ్రెండ్స్ క్లబ్ లాంటి స్వచ్ఛంద సంస్థలు ఈ కృషిలో తమ తోడ్పాటును అందజేస్తున్నాయి. పాఠశాలల విద్యార్థులు కూడా బంకమట్టి వినాయక విగ్రహాలను తయారు చేయాలని ఉత్సాహం చూపుతున్నారు.

ఉచితంగా వినాయక ప్రతిమల పంపిణీ



ఒంగోలు ఫ్రెండ్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా బంకమట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేస్తున్న తాతా బదరీ

లయన్స్ క్లబ్, ఒంగోలు ఫ్రెండ్స్ క్లబ్, శాంతివనం తదితర సేవా సంస్థలు ఏటా చిన్న సైజు బంకమట్టి వినాయక ప్రతిమలను తయారు చేసి ఒంగోలు నగరంలోని ప్రధాన కూడళ్లలో ప్రజలకు ఉచితంగా అందజేస్తున్నాయి. ఈ ఏడాది కూడా ఆ విధంగా అందించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

ఒంగోలులో సైకత గణపతి ఏర్పాటుకు ఏర్పాట్లు

వాలంటరీ ఆర్గనైజేషన్ నిర్వాహకులు జి.వీరభద్రాచారి స్థానిక అంజయ్య రోడ్డులో 15 అడుగుల ఎత్తు, 4 అడుగుల వెడల్పుతో సైకత గణపతి విగ్రహం ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా సైకత గణపతి ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు వీరభద్రాచారి చెప్పారు.

బంకమట్టి విగ్రహాలకు డిమాండ్



ప్రజల్లో పర్యావరణ పరిరక్షణ స్పృహను పెంపొందించేందుకు కొన్నేళ్లుగా కృషి చేస్తున్నాం. గత ఏడాది 35 విగ్రహాలను తయారు చేయించాం. ఈ ఏడాది ఆ సంఖ్య 100కు పెరిగింది. జిల్లాలోని పలు ప్రాంతాల్లో 5 అడుగుల ఎత్తైన బంకమట్టి వినాయక విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నాం.

– ఎం రచన, సేవ్ ఫౌండేషన్ జిల్లా కన్వీనర్

వినాయక ప్రతిమల ఉచిత పంపిణీకి శ్రీకారం



నగరంలో బంకమట్టి వినాయక ప్రతిమలను ఈ ఏడాది కూడా ఉచితంగా అందించేందుకు శ్రీకారం చుట్టాం. ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది. ప్రజల్లో పర్యావరణ పరిరక్షణ స్పృహ పెంచేందుకు ఫ్రెండ్స్ క్లబ్ తరపున చర్యం చేపడుతున్నాం.

– తాతా బదరీ, ఒంగోలు ఫ్రెండ్స్‌క్లబ్ అధ్యక్షుడు

ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ బొమ్మలకు ఆదరణ తగ్గింది



రెండుమూడేళ్లుగా వినాయక విగ్రహాలకు డిమాండ్ తగ్గుముఖం పట్టింది. ఆర్డర్లు తగ్గాయి. జీఎస్‌టీ వల్ల విగ్రహంపై వెయ్యి రూపాయలదాకా భారం పడుతోంది. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు పర్యావరణానికి హాని అనే ప్రచారం కూడా డిమాండ్ తగ్గడానికి ఒక కారణం కావచ్చు. పెద్ద సైజు బంకమట్టి విగ్రహాలను తయారు చేయడం చాలా కష్టం.

– మన్నేపల్లి రామయ్య, విగ్రహాల తయారీదారు